As regards the other girl, viz Kamakshi, it is repored that on hearing the sudden and shocking news of her co-inmate's death she and another girl Roshan Bi and three more girls became shaky with fear and shock and were admitted to the hospital where they are progressing It is not a fact that Kamakshi died She had palpitation due to shock and progressed well but as she was nervous she was retained in the hospital for rest It is also not correct that any body else in the Service Home suffered from any symptoms of food poisoning When the Joint Secretary to Government visited the Service Home on 1-8-1965, he found all the girls present in a perfectly healthy condition.

I also rushed to Anantapur immediately on receipt of the news on 4th August 1965 along with the Director of Women Welfare and made spot enquiries which broadly confirmed the facts as stated above.

## POINTS OF INFORMATION

*re*. PERMISSION TO POLITICAL PARTIES TO HOLD MEETINGS IN THE LEGISLATIVE PARTY OFFICES.

శ్రీ టి. కె. ఆర్ శర్మ ·— Assembly premises లో అధ్యక్షులవారు లెజిస్లేచర్ పార్టీలకు ఆఫీసులను ఏర్పాటు చేశారు. లెజిస్లేచర్ పార్టీలు తమ ఆఫీసులను వాటి మీటింగులకు వాటి వ్యవహారాలను ఆలోచించడానికి కార్యక్రమాలు సాగించుకోవడానికి ఉపయోగించుకోవాలి. అయితే కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఆఫీసులో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు సర్క్యులర్ వచ్చింది. అటువంటి సమావేశాలు పెట్టకో

డానికి తాము అనుమతి ఇవ్వగలుగుతున్నారా ? అట్లా అయితే లెజిస్లేచర్ పార్టీ తమతమ పార్టీ మీటింగులను లెజిస్లేచర్ పార్టీ ఆఫీసులో పెట్టుకోవచ్చునా ? On a point of information తెలియజేయాలని కోరుతున్నాను

*Mr. Speaker* :— So far no political party has sought my permission and I have not given any permission The Congress Legislature Party, the Communist Legislature Party and perhaps the Swathantra Legislature Party—they are all given accommodation in their own offices What actually transpires in their offices, I do not know They might be holding their own party meetings there Whatever matter they discuss d I am not aware of They do not usually take my permission I leave it to their discretion Usually I expect only the Legislature Parties to meet in their party rooms and then discuss matters relating to the Legislative Proceedings but not their party affairs and all that. I do not think we can prevent it all these things.

*Sri Tenneti Viswanatham* — May I say Sir, that these rooms are intended for the meetings of the Legislature Parties but not the party meetings to which they belong I think, that can be normally said so. It is necessary to say so Hon. Member Mr Sarma has said that he has seen a copy of the notice which is different from this

*Mr Speaker*.— I will enquire about it and see what can be done about it.

(శ్రీ) టి. కె. ఆర్. శర్మ — ఇంతకుముందు తమరు చెబుతూ—అక్కడ ఏమైనా మీటింగ్ పెట్టుకుంటే మనం ఏమీ చేసే పరిస్థితిలో లేను అన్నారు. అది తమరు పునరాలోచించవలసిన అవసరం ఏర్పడుతోంది

*Mr Speaker* :— I leave it to the good sense of the Members. That is all So far as to what they discuss about

*Sri Tenneti Viswanatham* — They might discuss several things and nobody can control them But when a meeting of a body which is not connected with the Congress Legislature Party is going to take place, then that is objectionable That is what he says. Not that what they discussed but they have convened a meeting of a different body That is objectionable

*Mr Speaker* —What I feel is it is not proper to do such things That is why I said I will enquire about it and see what can be done, in this matter.

*Sri K Brahmananda Reddy*:—I have just now received that information by a letter from Mr. Sarma After going into the Chambers I will come and discuss with you, Sir If you feel it should not be done, it will not be done If you feel it can be done, it is allright

*Sri Tenneti Viswanatham* —If it is admitted, there is no question of feeling Please do not do it.

*Mr Speaker* ,—We will discuss about it later on.

re Non-availability of Nationalised Text Books

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ప్రభుత్వం ప్రచురించే class text books దొరకడంలేదు.

Mr Speaker —I think, I have admitted one notice under Rule 74.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .— Text books దొరకడంలేదు కాని వాటికి guide పుస్తకాలు శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌస్ గుడివాడ, వారు detailed గా అచ్చువేసి అమ్ముతున్నారు.

Mr. Speaker — So far as Warangal district is concerned, some Member has given notice under rule 74 that text-books so far have not been supplied to the students, I think, I have admitted it. I do not know. Anyway I will verify it and let the House know.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .— అది తమరు allow చేసి వుండ వచ్చును అసలు పుస్తకాలు బైటకు రాలేదు, అది వ్రాసినవారు తెలియదు, తమకు book పంపిస్తాను.

Mr Speaker,—Please give notice. I will consider it. Along with the notice, send the book also

re: Thirteenth report of the Law Commission.

శ్రీ పి. సుబ్బయ్య —మార్కెటింగు బిల్లుతోపాటు లా కమిషన్ 14 వ రిపోర్టు మాకు యిచ్చారు. 13 వ రిపోర్టు మాకు ఇవ్వలేదు. దానిని ఇప్పిస్తారా?

Mr Speaker —I will see it is supplied.

re Proposed strike by the Electricity Workers

శ్రీ పి. శ్యామసుందరరావు (ఆచంట) —రాష్ట్రంలో పనిచేసే విద్యుచ్ఛక్తి శాఖ పనివారు సమ్మె చేయబోతున్నట్లు నోటీసు యిచ్చారు.

Mr. Speaker —I have admitted notice under rule 74, given notice of by Sri. Sarveswara Rao and V Visveswara Rao

శ్రీ పి శ్యామసుందరరావు — నేను ఒక short notice question ఇచ్చాను దానిని తమరు admit చేసినట్లు నాకు వచ్చింది. రేపటినుంచి వారు సమ్మె ప్రారంభించేటప్పుడు ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటో చెబితే బాగుంటుంది.

Mr Speaker —I have admitted a notice under rule 74 and fixed a date. It will be heard. On that date the Minister will make a Statement In the meanwhile, all of a sudden I cannot call upon the Minister to make a statement. It is not proper మీ short notice question admit చేసివుంటే ఏ రోజున వస్తుందో నాకు జ్ఞాపకంలేదు. ఏ రోజున వస్తుంది ?

శ్రీ పి. శ్యామసుందరరావు —Date అందులో లేదు.

Mr. Speaker:—But we have to find out from the Minister as to when he can answer that question and include it We will inform the Member the date on which it is called.

*re* Satyagraha by Sri G. Nireekshana Rao

శ్రీ టి. కె. ఆర్. శర్మ — నాలుగైదు దినాలుగా మన గేటు ముందు చూస్తున్నాము So called Satyagraha is still going on there The Chief Minister so described ముఖ్యమంత్రిగారు నిన్న ఢిల్లీ నుంచి వచ్చారు, Press వారు అడిగితే expansion గురించి 'మీ ఆలోచించడంలేదు అన్నారు మంత్రివర్గం పునర్నిర్మించేటప్పుడు కాబినేట్‌లో హరిజన మంత్రిని తీసుకుంటారా లేదా? ఆ విషయం విచారించి చెప్పడానికి ముఖ్యమంత్రిగారిచే చెప్పిస్తే బాగుంటుంది, పోయే వారికి, వచ్చే వారికి అందరికి......

Mr Speaker — I do not think the hon. Member has attracted the attention of the Chief Minister

శ్రీ టి. కె ఆర్. శర్మ — అదే ఆలోచిస్తున్నారేమో మిగతా మంత్రులతో మాట్లాడుతున్నారు మంత్రివర్గం పునర్నిర్మిస్తున్నాము, అపుడు ఆలోచిస్తామని హామీ ఇస్తే బాగుంటుంది.

Mr Speaker — He is offering satyagraha at the gate I do not know, if my information is correct, he wants proper representation for Harijans in the Cabinet For that reason, I think, he seems to be offering satyagraha there. Now? Mr Sarma was mentioning I saw him this morning

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — ఆయన పేరే నిరీక్షణరావు!

శ్రీ టి కె ఆర్ శర్మ — ఆయన చాలా కాలం నుంచి నిరీక్షిస్తూనే ఉన్నారు. దానివల్ల లాభం లేకుండా ఉన్నది.

Mr Speaker — I saw him this morning He was shouting and his condition is fairly good The question is only when a serious situation develops As it is of course, under rule 74 or something like that the hon Member can give a notice At this rate if every body offers satyagraha, the House cannot take notice. Unless a very serious situation develops, then it becomes a matter of public importance Then only we will be seized of the matter

శ్రీ జి లచ్చన్న (సోంపేట) — సీరియస్ అని డాక్టర్ సర్టిఫికేటు ఉంటే సరిపోతుందా?

Mr Speaker — We have to accept the report of the Doctors.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — హరిజనుల రిప్రజెంటేటివును కాబినేట్‌లో వేస్తే బాగుంటుంది. ఆ విషయం చెబితే విరమిస్తాడు కదా.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఆయన సత్యాగ్రహం చేయలేదు. ఎవరయినా వచ్చేటప్పుడు కావాలని అడుగుతున్నారు తప్పేముంది.

Mr Speaker :—"Proper representation for the Harijans" అనుకుంటున్నారు

శ్రీ ఎ సర్వేశ్వరరావు :—చాలా శాంతియుతంగా చేస్తున్నారని appreciate చేయాలి. Serious attentions తేవాలంటే యితరత్రా పనులు చేయవలసివస్తుంది. అది వాంఛనీయం కాదు శాంతియుతంగా చేసినప్పుడు ముఖ్యమంత్రిగారి దృష్టి ఆకర్షించబడి ఉండాలి

మిస్టర్ స్పీకర్ :—బహుశా ముఖ్యమంత్రిగారు కూడా ఆలోచిస్తూ ఉండవచ్చు

## PAPERS LAID ON THE TABLE.

Annual Report of the Hyderabad Chemicals & Fertilizers Ltd. for the year ended 1963-64 together with the Audit Report and comments of the Comptroller and Auditor General of India .

*Sri K Brahmananda Reddy* :—Sir, I beg to lay on the Table under Section 619 (*A*) of the Companies Act 1956, a copy of the Annual Report of the Hyderabad Chemicals and Fertilizers Limited for the year ended 1963–64 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India

### *Amendments to the Andhra Pradesh Housing Board Rules,* 1959

### (*G O Ms* No. 16, *Housing, dated* 30-1-1965)

*Sri K Brahmananda Reddy* :—Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Housing Board Rules, 1959 issued with G O Ms No 16, Housing dated the 30th January, 1965 as required under sub-section (3) of section 70 of the Andhra Pradesh Housing Board Act, 1956

### *Rules regulating the levy and collection of taxes on vehicles, animals and boats*

*Sri K Brahmananda Reddy* :—Sir, I beg to lay on the Table a copy of the Rules regulating the levy and collection of taxes on vehicles, animals and boats framed under sub-section (1) of section 585 read with sub-section (3) of section 197 of the Hyderabad Municipal Corporation Act, 1955 (Act II of 1956) as required under sub-section (3) of Section 585 of the said Act

### *Amendments to the Municipal Corporation of Hyderabad (Payment of Conveyanace Allowances to Councillors) Rules,* 1964

*Sri K Brahmananda Reddy* :—Sir, I beg to lay on the Table a copy of the amendments to the Municipal Corporation of Hyderabad (Payment of Conveyance Allowances to Councillors) Rules, 1964 made under sub-section (2) of section 585 read with clause (*h*) of section 174 of

the Hyderabad Municipal Corporation Act, 1955 as requird under sub-section (3) of section 585 of the said Act

*Mr. Speaker* —Papers laid on the Table

## FIFTH REPORT OF THE COMMITTEE ON PETITIONS

*Sri Vasudev Krishnaji Naik*— (*Chairman, Committee on Petitions*) Sir, I beg to present the Fifth Report of the Committee on Petitions (Third Meeting of the Fourth Session)

*Mr Speaker* — Report presented

Sri G Latchanna —In this Report it is stated that the Committee feels that the petition in extenso may be circulated to the members of the Legislative Assembly, ఇది కమిటీవారి రికమండేషన్. ఈ petition circulate అయిన తరువాత House discussion కి అవకాశం ఉంటుందా అన్న విషయం clarify చేస్తారా?

మిస్టర్ స్పీకర్ —అది రూల్సు ప్రకారం చూడవలసి ఉంది

శ్రీ జి లచ్చన్న.—Circulate చేయడంయొక్క purpose ఏమిటి ?

Mr. Speaker .—That is for the information of the House.

Sri Tenneti Viswanatham —I think, Sir, we can move a resolution and a part of the official time may be set up.

Mr Speaker —In view of that report, any Member can give notice of a resolution. Thus it will come up for discussion.

## POINTS OF INFORMATION

*re* Satyagraha by some Congress workers depricating the prohibition policy of the Government

శ్రీ వి. విశ్వేశ్వరరావు —తమ దృష్టికి ఒక విషయం తీసుకు రావాలి. అసెంబ్లీ గేటు ముందు కొంతమంది కాంగ్రెసువారు, అనుభవం ఉన్నవారు, మధ్యపాన నిషేధంలో పని చేసిన శ్రీ సుబ్రహ్మణ్యం మొదలయినవారు "కల్లుకుండల కాంగ్రెసు ప్రభుత్వం పోవాలి" అని నినాదాలు చేయడం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ? అసెంబ్లీ ముందు నినాదాలు చేస్తూ కల్లుకుండల కాంగ్రెసు ప్రభుత్వ విధానం నశించాలి" అని చెప్పడం జరిగింది మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి ఈ విషయం తీసుకవస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ — కాంగ్రెసువారు కల్లుకుండల కాంగ్రెసు ప్రభుత్వం పోవాలని నినాదం చేశారట !

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— "కల్లుకుండల కాంగ్రెసు" కాదు. "కాంగ్రెసు విధానం" There is a difference

*re* · Scarcity of Rice in Hyderabad.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .—అధ్యక్షా, తమ దృష్టికి ఒక విషయం తేవాలనుకుంటున్నాను. ఇప్పుడు సిటీలో వారం రోజులనుంచి బియ్యం లేక అవస్థపడుతున్నారు.

Mr Speaker — Please give notice. I am not prepared to take note like that Please give notice.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అది వచ్చేసరికి చాలా ఆలస్యం అయిపోతుంది.

Mr Speaker — Unless the hon Member give notice, I won't call upon the Minister to make any statement. Please give a notice

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అది రూలు 74 క్రింద నోటీసు యివ్వమంటారా !

మిస్టర్ స్పీకర్ .— ఇవ్వండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— సరే. అది వచ్చేసరికి యిబ్బంది పడుతున్నాం.

Mr Speaker .— If it is a very urgent matter he can give a notice I will call it to-morrow

## GOVERNMENT BILLS

The Andhra University (Amendment) Bill, 1965.
The Sri Venkateswara University (Amendment) Bill, 1965
The Osmania University (Amendment) Bill. 1965

(న్యాయశాఖామంత్రి) శ్రీ పి వి. నరసింహారావు·— అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులకు తెలుసును అయిదు సంవత్సరాల క్రిందట 1959 లో ఉస్మానియా, శ్రీ వేంకటేశ్వర, ఆంధ్ర, ఈ మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించి చట్టాలు చేయడం జరిగింది. ఇదివరలో ఈ మూడు విశ్వవిద్యాలయ చట్టాలు భిన్నాభిన్నంగా ఉండినవి

(Mr Deputy Speaker in the Chair)

వాటినన్నింటిని క్రోడీకరించి వీలయినంతవరకు అన్నింటిలో ఒక రకమైన పద్ధతి ఉండాలనే విధముగా 1959 లో ఈ మూడు చట్టాలను మనం యీ సభ ద్వారా పాసుచేసుకున్నాము. ఆ తరువాత, అధ్యక్షా ఈ అయిదు సంవత్సరాలవరకు ఈ చట్టం ఎట్లా పనిచేస్తున్నాయో వాటినిగురించి విద్యావేత్తలు తదితరులు ఏమని అభిప్రాయపడుతున్నారో యివన్నీ మనం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వచ్చినాము. ఇటీవలనే 1964 అక్టోబరు నెలలో ఒక సమావేశం జరపడం జరిగింది అందులో మన రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రముఖ విద్యావేత్తలు ఈ మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన అధికార్లు, వైస్‌ఛాన్సలర్లు, చాలమంది విద్యావిషయాలలో సంబంధం కలిగి, చాల అభిరుచిని కనపరిచిన శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు వీరందరు ఆ సమావేశానికి

ఆహూతులైనారు. ఆ సమావేశం రెండు మూడు రోజులవరకు నడిచింది. ఆ సమావేశంలో ఈ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన చట్టాలలో ఏ ఏ సవరణలు రావలసిన అవసరముంది ఆ సవరణలను ఎట్లా రూపొందించవలసిన అవసరముంది, అనే విషయాన్ని విచారించడానికి ఒక ప్రత్యేకమైన ఉపసమితి నిర్మాణం చేయడం జరిగింది. ఆ ఉపసమితిలో ఈ విషయాలన్నిటిని క్షుణ్ణంగా ఆలోచించడం జరిగింది. ఆ ఉపసమితిలో ఇప్పుడున్నటువంటి విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్సు, దానికి సంబంధించిన యితర అధికార్లు, విద్యా శాఖాధికారులందరూ కూడా ఉండడం వారందరి అభిప్రాయాలను స్వీకరించడం ఆ అభిప్రాయాలన్నింటినీ మళ్లీ పూర్తి సమావేశంలో చర్చించడం కూడా జరిగింది అయితే అధ్యక్షా ఆ సమావేశంలో జరిగినటువంటి చర్చలను వచ్చినటువంటి నిష్కర్షలనన్నింటినీ ప్రభుత్వం తు. చ. తప్పకుండా అంగీకరించిదని చెప్పటానికి వీలులేదు ఎందుకంటే అ సమావేశంలో అనేక అభిప్రాయాలు వచ్చినవి వచ్చినప్పుడు ఏదయినా ఒక అభిప్రాయం మాత్రం తీసుకొనడానికి అవకాశం వుటుంది కాని అన్నింటిని తీసుకొనడానికి అవకాశం ఉండదని వేరే చెప్పవలసిన పని లేదు అయినా ఒక Consensus ఆ నాటి సమావేశంలో హాజరై తమ అభిప్రాయాలను వెలిబుచ్చిన సభ్యులందరి అభిప్రాయాలను స్వీకరించి వీలయినంతవరకు అందులో Consensus అధికాధిక సంఖ్య వారు ఏ అభిప్రాయాలు వెలిబుచ్చారో కనుక్కొని ఆ ప్రకారం తదనుగుణంగా ఈ సవరణలు రూపొందించబడినదని చెబితే అందులో అతిశయోక్తి ఉండదనుకుంటాను ఈ సమావేశంలో వారి అభిప్రాయాలు తీసుకొని, ప్రభుత్వంకూడ వాటిపైన సుదీర్ఘముగా చర్చించి ఇదివరకున్న అనుభవాలను పునశ్చరణచేసుకొని ఒక నిర్ణయానికివచ్చింది అయితే ఈ మాట ఎందుకు మనవి చేస్తున్నాను అంటే ఈ సవరణల బాధ్యతఏదో ఆ సమావేశములో పాల్గొన్న వారిమీద పెట్టడముఉద్దేశ్యముకాదు ఈ బాధ్యత సంపూర్ణముగా ప్రభుద్వానిదే అయినా వారిని మేము విచారించి వారి అభిప్రాయాలు తీసుకొనడం జరిగింది అని ఒక back ground informationగా మాత్రమే మనవి చేస్తున్నాను. ఈ సవరణలలో 2,3 మాత్రమే ముఖ్యమైన సవరణలు. తక్కినవన్నీ అనుషంగికముగా వచ్చిన సవరణలేకాని ప్రత్యేకమైనవి 3,4 మాత్రమే వైస్‌చాన్సలర్ నియామకమునకు సంబందించి 5,6 సంవత్సరాలనుంచి చర్చజరుగుతుంది 1959 లో సవరణ తెచ్చినప్పుడే, ఆ చట్టాలను రూపొందించుకొన్నపుడే వైస్-చాన్సలర్ నియామకము ఎట్లా జరగాలన్న దాన్నిగురించి అనేకమంది సభ్యులు, అనేకమంది విద్యావేత్తలు, అనేక అభిప్రాయాలు ఇవ్వడము తటస్థించినది నాటికి నేటికి ఈ 5 సంవత్సరాలు కాదు ఎంతో కాలమునుంచి ఏ దేశములో చూసినప్పటికి ఇద మిద్ధమని ఒకే ఒక నిర్ణీతమైన పద్ధతి రూపొందించడం జరగలేదు. ఇప్పటికీ జరిగే అవకాశలు లేవు ఏదో ఒక పద్ధతిని కొంత కాలము వరకు పరీక్షించడము, అవలంభించి చూడడము, దాని ఫలితాలు ఎట్లా వుంటాయో వాటిని పరిశీలించడము, ఆ తరువాత

ఏమైనా అవసరము ఉన్నట్లయితే వాటిని మార్చుకొనే సమయంలో మార్చుకొనడము ఇది మాత్రమే ఏ దేశములో అయినా, ఏ సంఘములో అయినా జరుగుతూ వచ్చింది. కాని ఇదమిద్ధమని సంపూర్ణమైన ఒక పద్ధతి, నిర్దిష్టమైనఒక పద్ధతి, ఇది ఎల్లకాలము వర్తించే పద్ధతి అంటూ ఇంతవరకు ఎక్కడా రూపొందించబడలేదు. 1959 లో panel system పద్ధతిన రూపొందించుకొన్నపుడు అప్పటి వాతావరణములో అప్పటి పరిస్థితులలో వున్న మంచి పద్ధతి అని మనకు అనిపించిన పద్ధతి ఆనాడు తీసుకొనడం జరిగింది. తమకు జ్ఞాపకము వుందనుకొంటాను. అప్పుడే రాధాకృష్ణన్ కమీషన్ రిపోర్టు ఇవ్వడము, దానిలో ఈ విషయము బాగా, క్షుణ్ణముగా చర్చించబడ్డము, ఢిల్లీ విశ్వవిద్యాలయములో ఈ పద్ధతిని ప్రవేశ పెట్టడమువల్ల ఒకవైపు ఎన్నిక, ఇంకొకవైపు నియామకము రెండు పద్ధతులలో వున్న కొన్ని మంచిగుణాలు దీనిలో వున్నవి, మంచి లక్షణాలు ఇందులో వున్నవి; చెడు లక్షణాలను పరిహరించడం జరిగింది అనే ఉద్దేశ్యముతో ఈ మధ్యేమార్గాన్ని అవలంబించడము జరిగింది. దానిని వారు సిఫార్సు చేయడము మనము అంగీకరించడం జరిగింది, కాని ఈ 5, 6 సంవత్సరాలనుంచి మనకు కొన్ని ఫలితాలు కన్పించినవి. కొన్ని అనుభవాలు వచ్చినవి ఈ పద్ధతిలో బహుశా ఎవరూకూడ బాధ్యత తీసుకొనే పరిస్థితి లేదేమో అని మాకు అనిపించినది. అటు ఛాన్సలర్‌గాని, ఇటు విశ్వవిద్యాలయంగాని ఈ రెండింటిలో ఎవరిపైనకూడ బాధ్యత మోపడమనేది అందులో జరగలేదు. ఎవరైన బాధ్యత తీసుకొనడం జరగలేదు తమ తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించే అవకాశముకూడ అటు విశ్వవిద్యాలయానికిగాని, ఇటు ఛాన్సలర్‌కిగాని ఇవ్వడం జరగలేదు. దానివల్ల దుష్పరిణామాలు వచ్చినవి. దానివల్ల కొంత వాతావరణము అనుకొన్నంత సరిగా లేకుండా, కొంత కలుషితమైన పరిస్థితులు కన్పించడము, దీన్ని ఎట్లా అయినా మార్చాలని చాల గట్టిగా ఈ సమావేశములో విద్యావేత్తలు కోరడము జరిగింది. అక్కడ కొందరు చెప్పారు ఇప్పటికి 3, 4 సంవత్సరాలు మాత్రమే అయినదికదా ఇంత కొద్ది కాలములోనే ఎందుకు మార్చడము, మరికొంత కాలమువరకు పరీక్షించరాదా అని కొందరు చర్చించడము వాదించడము జరిగింది. ముఖ్యముగా విశ్వవిద్యాలయాలకు సంబంధించిన అధికారులు అందరూ ఏకగ్రీవముగా, ముక్తకంఠముతో చెప్పినది ఏమంటే ఏమైనా చేయండి కాని ఈ బాధ్యత మోపడానికి అవకాశము లేని మధ్యేమార్గము పద్ధతిని మాత్రము వుంచడానికి వీలులేదు. దీనిని తప్పకుండా తీసివేయాలి. లేకపోతే అనేక దుష్పరిణామాలు వస్తాయని ఇదివరకు వచ్చినవి అని ఖచ్చితముగా చెప్పడము జరిగింది. అందుచేత ఈమధ్యేమార్గాన్ని తీసివేయక తప్పలేదు. ఆ అభిప్రాయానికి ప్రభుత్వము రావలసివచ్చినది మిగిలిన రెండు పద్ధతులలో ఈనాటి పరిస్థితులలో ఎన్నికలనేవి అంత వాంఛనీయము కాదు. దానివల్ల వాతావరణము మరికొంత కలుషితమయ్యే అవకాశము వుంది. కాబట్టి నేరుగా ఛాన్సలర్‌పైన ఈబాధ్యతను వుంచి

ఆయన ఎవరిని నియమిస్తారో చూసి, దీనినికూడ కొంత కాలమువరకు పరిశీలించి చూడవలసిన అవసరము వుంది ప్రభుత్వము ఆ నిర్ణయానికి రావడం జరిగింది మన దేశములో వున్న విశ్వవిద్యాలయాలలో అధిక సంఖ్యలో నియామకము మాత్రమే జరుగుతూ వుండడము చూస్తున్నాము నియమించబడినదాని గురించి మనము వేరేవిధంగా చెప్పడానికి వీలులేదు పేరు మోసిన విద్యావేత్తలను నియమించడము జరుగుతోంది కాబట్టి ఈ నియామకమనే పద్ధతి కొంత కాలము పరిశీలించడము అవసరము ఈ పద్ధతి బాగుండదని, ఎన్నికల పద్ధతి కావాలని వాదించడానికి అవకాశము వుంది ఈ పద్ధతి బాగుంటుందని వాదించడానికి అవకాశము వుంది మధ్యేమార్గము పద్ధతి మరికొన్ని విశ్వవిద్యాలయాలలో బాగానే నడుస్తోందికదా. ఇప్పుడే దానిని ఎందుకు మార్చాలి అని వాదించడానికి అవకాశం వుంది. ఏ వాదాన్ని తీసుకొన్నప్పటికి ఆ వాదానికి కావలసిన బలము, కావలసిన arguments లేకపోలేదు. ఇన్ని వాదాలనుంచి ఒక నిష్కర్ష తీయవలసిన అవసరము వుంది. కాబట్టి ఒక పద్ధతి అవలంభించడము జరిగింది. కొంత వరకు విద్యావేత్తల అభిప్రాయము తీసుకొని ఇదే పరిస్థితి బాగా వుండే పద్ధతి అని అనుకొనడము జరిగింది.

సెనేటు కాంపోజిషన్‌ను గురించి అనేక అభ్యంతరాలు అనేకులు చెబుతూ వచ్చారు అందులో పంచాయతీలకు సంబంధించిన సభ్యులు, మునిసిపాలిటీలకు సంబంధించిన సభ్యులు అంటే అసలు విద్యాగంధము లేనివారు అందులోకి వచ్చే అవకాశము విద్యారంగముతో సంబంధము లేనివారు వచ్చి అందులో పాల్గొనే అవకాశం అనవసరము అనుకొన్నాము కాబట్టి సెనేటులోని సభ్యుల సంఖ్యను గురించి, దాని కాంపోజిషను గురించి ఇదమిద్ధమని ఒక స్వరూపము ఇవ్వవలసిన అవసరము వుంది అని అనుకొనడము జరిగింది కాబట్టి సెనేటు సంఖ్య 120 కి మించకూడదు అని అనుకొనడము జరిగింది మన విశ్వవిద్యాలయాలకు 120 అనేది చాల అనుకూలమైన సంఖ్య, చాల ఎక్కువ కాదు, చాల తక్కువ కాదు. కాబట్టి 120 వరకు వుండవచ్చును అనుకొన్నాము. 120 అంటే ఖచ్చితముగా 120 మాత్రమే కాదు 115 నుంచి 120 వరకు 5,6, లేక 10 లోపల హెచ్చుగా తక్కువగా వుండడానికి అవకాశము వుంది. 120 కి మించకుండా వుంటే బాగుంటుందని అనుకొనడం జరిగింది విద్యారంగానికి సంబంధించినవారి సంఖ్య అధికముగా వుంటే బాగుంటుందని అనుకొన్నాము. Academic element సగానికి అయినా తగ్గకుండా వుంటే బాగుంటుందని అనుకొన్నాము. పంచాయతీ సభ్యులను తీసివేసి, graduates కి, శాసనమండలి సభ్యులకు ఎక్కువ ప్రాతినిధ్యము ఇస్తే బాగుంటుందని అనుకొన్నాము ఎందుకంటే ఈ చట్టాలు pass చేస్తున్నది శాసనమండలి కాబట్టి శాసనమండలి సభ్యులు అందులో వుండడము చాల అవసరము. వీరు అక్కడ వుండడమువల్ల ఇక్కడచేసిన చట్టాల ఉద్దేశాన్ని

అక్కడ చెప్పడము గాని, అక్కడవారికి వున్న ఇబ్బందులను ఇక్కడ శాసన సభలో అవసరమున్నపుడు చెప్పడం గాని సాధ్యమవుతుంది. శాసనమండలికి విశ్వవిద్యాలయాలకు అవినాభావ సంబంధము చట్టరీత్యా ఏర్పరచడము అవసర మని అనుకొన్నాము. ఇదివరకు 9 మంది వుంటే ఇప్పుడు దానిని 15 కి పెంచి, అందులో పార్లమెంటు సభ్యులు ముగ్గురు వుండేటట్లు ఏర్పాటు చేయడము జరిగింది. ఎందుకంటే అక్కడ యూనివర్శిటీ గ్రాంట్సు కమీషన్ వుంది. దానితోకూడ విశ్వవిద్యాలయాలన్నింటికి సంబంధాలుంటాయి. వీలయితే పార్లమెంటు సభ్యులు మనకు అనుకూలమైన సూచనలు అక్కడ చేయడంగాని, విశ్వవిద్యాలయాలగురించి అక్కడ చెప్పడముగాని ఏమైన కొంత సహాయము చేసే అవకాశం వుంటుంది. వారికికూడ యూనివర్శిటీలో ప్రాతినిధ్యము ఇవ్వడము అవసరమని అనుకొన్నాము కాబట్టి 15 వరకు పెంచడము జరిగింది. Graduates సంఖ్య 15 నుంచి 25 కి పెంచడం జరిగింది. భిన్న భిన్నమైన interests ఏవయితే వున్నవో వాటన్నింటినీ సంఖ్యారూపేణా, గుణరూపేణా rationalise చేసి కొంతవరకు సహేతుకముగా తయారుచేసి 120 వరకు పెంచడం జరిగింది అయితే ఒక రొటేషన్ సిస్టమ్ కూడ ప్రవేశపెట్టక తప్పలేదు. మనము రొటేషన్ సిస్టమ్ ప్రవేశపెట్టకుండా ప్రొఫెసర్సు అందరికీ సభ్యత్వము యిచ్చి నట్లయితే ప్రొఫెసర్సు సంఖ్య దినదినము హెచ్చుతూ వుంటుంది. కొత్త facilities వస్తున్నకొద్దీ కొత్త ప్రొఫెసర్సు సంఖ్య హెచ్చుతూ వుంటుంది అది హెచ్చినకొద్దీ సెనేటు సంఖ్య హెచ్చడము అనేది ఇష్టములేక, 120 కి limit చేయవలసిన అవసరం వుందనీ అనుకొనడమువల్ల ప్రొఫెసర్సును కాని, ప్రిన్సిపాల్సని గాని కొంత మందిని రొటేషన్ సిస్టమ్ మీద సీనియారిటీ ప్రకారమో, ఎట్లాగో మొత్తానికి అందరికి ఒక్కొక్క అవకాశము దొరికేటట్లు అందరు దానిలో వుండవలసిన అవసరంలేదు కాబట్టి, కొందరిని మాత్రమే, ఒక considerable సంఖ్యను అందులో పెట్టడం జరిగింది అందువల్ల సెనేటు 120 కి మించని సంఖ్యతో వుంటుంది. సెనేటు నుంచి సిండికేటుకు ఎన్నుకోబడే వారిలో 6 గురు ఎన్నుకోబడితే ఒకరు శాసన మండలికిగాని, లేక పార్లమెంటుకు చెందిన సభ్యుల నుంచి వుండాలని పెట్టడం జరిగింది. ఏకారణముచేత వీరికి ప్రాతినిధ్యము సెనేటులో ఇవ్వడము జరిగినదో సిండికేట్‌లో అదేకారాణముచేత పాతినిధ్యము ఇవ్వడము మంచిది అనుకొన్నాను. ఇదివరకు 5 గురు మాత్రమే ఎన్నుకోబడే వారు, దానిలో ఏమీ slice చేయలేదు ఇంకొకరిని పెంచి ఆరు చేసి, ఆ 6 లో ఒకరు శాసన మండలికి సంబంధించిన వారు వుండితీరాలని పెట్టడం జరిగింది. దీనివల్లకూడా ఈ కార్యక్రమం కొంత సుకరం అవుతుంది. సిండికేట్ ఎగ్జిక్యూటివ్ బాడీ కాబట్టి అక్కడ ఏ ఏ నిర్ణయాలు తీసికోబడతాయి, అక్కడ కార్యక్రమం ఎలా జరుగుతుంది అనే విషయాలుకూడా శాసన మండలి సభ్యుడు ఆయిన, సెనేట్ సభ్యుడు తెలుసుకోటం చాలా వాంఛనీయమనుకోవటం జరిగింది,

అందువల్ల ఒక శాసన మండలి సభ్యుడు కాని పార్లమెంటు సభ్యుడు కాని ఈ 15 మందిలో ఒకరు వుండాలని దానిలో నిర్ణయించటం జరిగింది. పదవి రూపేణా, పదవిరీత్యా దానిలో సభ్యులుగా వున్నవారు, సెనెట్‌లో కాని, సిండికేట్‌లో కాని విద్యాశాఖ డైరెక్టరుగారు అన్ని విశ్వవిద్యాలయాలకు అన్ని సమావేశాలకు తానే పాల్గొనాలంటే సాధ్యంకాదని విద్యావేత్తలు ఖచ్చితంగా చెప్పటం జరిగింది ఒక్క మనిషి ఇన్ని విశ్వవిద్యాలయాలలో, ఇన్ని కమిటీలలో సిండికేట్స్‌లో ఇతరత్రా ఆయనకున్న కర్తవ్యాలను నిర్వర్తిస్తూ వాటిలో పాల్గొనటానికి అవకాశం వుండదు కాబట్టి ఆయనచే పేర్కొనబడే ఇతర అధికారిని పంపించటానికి అవకాశం కల్పించటం జరిగింది. అయితే దానిపై ఎగువ సభలో కొన్ని అభ్యంతరాలు వచ్చాయి ఆయన ఒక గుమాస్తానుకూడా పంపటానికి వీలువున్నది, L D C. ని కానీ, U D C ని కానీ పంపవచ్చు అని చెప్పారు నామినీ అంటే ఏ గుమస్తానో పంపించటం అన్న ఉద్దేశంలో తెచ్చింది కాదు కాకపోతే మరింత స్పష్టం చేయాలంటే సెలక్టు కమిటి స్టేజిలో చేయవచ్చు ఒక మినిమమ్ హోదాగల అధికారి అని పెట్టటానికి అవకాశం వుంటుంది. అది మనం ఆలోచించవచ్చు అనుషంగికమైన చిన్న సవరణలు చాలా వున్నాయి లెక్కల గురించి సవరణ వుంది. ఓనర్స్ కాలేజీలకు సంబంధించిన పరిభాషను మార్చటం వున్నాయి. ఇవన్నీ క్రోడీకరించి ఈ మూడు సవరణలు ఒక విధంగా తీసుకు రావాలనే ఉద్దేశంలో సవరణ బిల్లు ప్రతిపాదించబడింది. ప్రస్తుతం చిన్నచిన్న సవరణల జోలికి పోదలచుకోలేదు ముఖ్యమైన మూడు సవరణల గురించి క్లుప్తంగా మనవిచేశాను గౌరవ సభ్యులు తమతమ అభిప్రాయాలు తెల్పిన తరువాత అవసరమైతే వాటి గురించి మనవిచేస్తాను. దానిని పాస్ చేయవలసిందిగా సభ వారిని కోరుతున్నాను.

శ్రీ వి శ్రీకృష్ణ — అధ్యక్షా, మన రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించి మూడు అమెండ్‌మెంట్ బిల్స్ మనముందు పెట్టారు. విశ్వవిద్యాలయ విద్య ఎడ్మినిస్ట్రేటివ్ సెటప్‌లో కానీ, పాలసీ విషయాలు రిఫార్మ్స్, బాక్‌వర్డ్ ఎకానమీలోవున్న దేశాన్ని ఆధునికమైన పారిశ్రామిక దేశంగా తయారుచేసే లక్ష్యంతో చేసుకోవలసివుంది ఈ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు సాధ్యమయినంత ఎక్కువ మేరకు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల హైమ్‌లోని బ్యూరోక్రటిక్ మెషనరీ నుండి దేశానికి అవసరమైన పద్ధతిలో గేర్ చేయవలసిన అవసరం వుంది ఆ రోజుల్లో సంస్థానాధిపతులు ఛాన్సలర్స్‌గా వుండేవారు. అప్పుడు బ్రిటిష్ గవర్నరు వుండే వారు కాని ఇప్పుడు మన ఇన్‌స్టిట్యూషన్స్‌ను డెమోక్రటిక్ లక్ష్యంగా పెట్టుకోవలసిన సమయం. ప్రభుత్వం విద్యా విధానాన్ని ఆలోచించే బాధ్యత తీసుకోవాలి వాటిని అనుకూలపర్చటానికి శ్రద్ధతీసికోవాలి. విశ్వవిద్యాలయాలు వాటి ఎటానమీ వాటిమీద ప్రతి సందర్భంలో

party a power చీటికిమాటికి జోక్యం పెట్టుకోవటం అనేది తగ్గించటం చాలా అవసరం. మూడు విశ్వవిద్యాలయాలు వాటిలక్ష్యాలు, వాటి ఎడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ కూలిపోయే పరిస్థితికాకుండా వుండేపద్ధతిలో ప్రోత్సహించే విధంగా మన చట్టాలు, సవరణలు వుండాలి ముందు మన విద్యా విధానంలో వున్న లోపాలు తెల్పి తరువాత అవి ఎలాపోగొట్టుకోవాలో చెబుతాను. ఇవాళ పరీక్షలు జరిపేపద్ధతులుకాని, డిసెన్షన్స్‌కు సంబంధించిన సమస్యలుచూస్తే అసలు స్టూడెంట్స్ యొక్క శక్తి సామర్థ్యాలు సక్రమంగా తెలుసుకొనే పద్ధతిలో జరుగుతున్నాయా? ఆఖరి రెండు నెలలు model questions బట్టీ పట్టీ పరీక్షకు తయారవుతున్నారు. అసలు పిల్లల టాలెంట్స్ తెలుసుకొనేటట్లుగా పరీక్షలు జరుగుతున్నాయాలేదా అనేది ప్రభుత్వం పరిశీలించి, కావలసిన పద్ధతులు రూపొందించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మన విశ్వవిద్యాలయ యాక్ట్స్ ఫ్రేమ్ చేసి; కోడ్ తయారుచేసేటప్పుడు వాటిని దృష్టిలో పెట్టుకోవాలి. మన రాష్ట్రంలో చాలా మంది రిసెర్చికి వెళ్ళాలంటే అవకాశాలులేక బైటవున్న విశ్వవిద్యాలయాలకు వెడుతున్నారుకనుక అటువంటి వారికి కావలసిన రిసెర్చి ఫెసిలిటీస్ కలుగచేయాలి. పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు విస్తృతం చేయాలి. ఆవిధంగా మనం ఆలోచించాలి. ఈ రోజు మనం తీసుకొనే ప్రాజెక్టులు, ఆర్థిక విధానాలు యింకావేగంగా ముందుకు పోవాలంటే దానికి కావలసిన టెక్నికల్ పర్సన్స్ తయారు కావాలంటే ప్రొఫెషనల్ కాలేజీలు పెంచటం, వాటిలో seats పెంచటం advance country ని reach అయ్యేవిధంగా మనం ఆలోచించాలి. ఈనాడు P. U. C pass అయిన తరువాత కానీ, గ్రాడ్యుయేట్ అయిన తరువాత కానీ ప్రొఫెషనల్ కాలేజీలకు వచ్చే అప్లికేషనులు, వారికి ఇచ్చే seats ప్రొపోర్షన్ చూస్తే ఎంతమందికి మనం seats ఇవ్వగలుగుతున్నామో అర్థమవుతుంది అందువల్ల ఇంజనీరింగ్ కాలేజీలలో, మెడికల్ కాలేజీలలో ప్రవేశాలకు వున్న ప్రతిబంధకాల గురించి ఆలోచించి వారి భవిష్యత్తుకు ఉపయోగించుకొనేటట్లుగా- విధానాలు ప్రభుత్వం ఆలోచించాలని చెబుతున్నాను. ఈ బిల్లులో వుండే సవరణలన్నీ und-mocratic direction లో వున్నాయి-కొత్త పద్ధతులు democratise చేయడానికి ప్రయత్నిస్తారేమోనని అనుకున్నాను-At every stage, and at every level గవర్నమెంటు interfere కావలసినటువంటి పద్ధతులలో యీ సవరణలున్నవి. మొట్టమొదట నేను చెప్పినట్లుగా రెండు మాత్రము తగ్గాలి - At every level and at every stage గవర్నమెంటు interference తగ్గాలి. ప్రభుత్వము విద్యా విధానములో general policies లో నిర్ణయించి యూనివర్సిటీలు వాటిని అమలు పరిచేప్పుడు ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడపడితే అక్కడ, గవర్నమెంటు interfere అయ్యేధోరణి తగ్గాలి. Democratise పద్ధతులలో యూనివర్సిటీ Act వుండాలనుకున్నప్పుడు యిది ఆ direction లో లేదు - Vice Chancellor కు ఎలక్షను వుండాలని చాలా సార్లు

చెప్పాము ఎందుకు అమలులోకి రాలేదో తెలియదు Vice-Chancellor appointment కు యిదివరకు ఒక panel యిస్తే దానిలోనుండి Chancellor select చేసేవాడు-ఇప్పుడు ఆ panel తీసివేసి Chancellor యిష్టమొచ్చినవాడిని nominate చేయవచ్చును appoint చేయవచ్చునని పెట్టారు-అక్కడ సెనేటు వుంది. ఇవ్వాళ్ల ఆ సెనెటు function నామమాత్రముగానే వున్నాయి. మాకు Bata లు యివ్వడానికి ఉపయోగ పడుతున్నాయి. ఇదివరకు అరగంట, ముప్పావు గంట, గంట, ఒక పూట మాత్రము, సమావేశాలు జరిగేవి-ఇప్పుడు రోజు, రోజున్నర జరుగుతున్నాయి ఒక యూనివర్సిటీ యొక్క one year administrationను అక్కడ జరిగినటువంటి విషయాలను పరిశీలించడానికి సెనేటు యీ పాత్రనిర్వహిస్తుందంటే దానికి కారణముంది కారణమేమంటే అక్కడున్నటువంటి executive మీద, syndicate మీద, Vice Chancellor మీద, సెనేటుకు control వుండడానికి గాని ఆయన దానికి response యివ్వడానికి గాని ఆ చట్టము ఏరకంగాను ఉపయోగము లేదు. అది nominal body గా తయారై-పూరికే రెండు రోజులు-ఇదివరకు అరగంట, ముప్పావుగంట-కూర్చోవడము - దాని పాత్ర తగ్గిపోవడానికి కారణమేమంటే Vice Chancellor ను గవర్నరుగారు appoint చేయడముచేత ఆయన period అయ్యేవరకు ఎవరూ మాట్లాడే అవకాశము లేదు. ఆ అవకాశము లేనప్పుడు ఈ Senate కు control over the activities of the Syndicate or the Vice Chancellor నామమాత్రంగా వుంటుంది. కాబట్టి అది ఆలోచించవలసిన అవసరము ఏర్పడుతుంది సెనేటు executive body మీద authority exercises చేయడానికి లేదు. అది నామమాత్రము-సెనేటులో proffessors వున్నారు - ఇతర University వారు వున్నారు-వారి అభిప్రాయమేమైనా కానివ్వండి - Acadamic aspects చాలా contribute చేస్తారు-వారు సెనేటులో వుండవలసిన అవసరముంది. వారికి ఏ అభిప్రాయాలు వున్నప్పటికీ మొత్తము యూనివర్సిటీ చరిత్ర చూసినట్లయితే వారి అభిప్రాయాలు సెనెటులో indep ndent గా వ్యక్తము చేయడానికి అవకాశము లేనట్లు తెలుస్తుంది. కారణమేమంటే అక్కడ మూడేండ్లు ఐదేండ్లుగా executive head గా ఉన్నటువంటి Vice-Chancellor దయాదాక్షిణ్యాలపైన ఆధారపడవలసివుంటుంది. Vice-Chancellor కు భిన్నముగా ఆ members వారి vote ను exercise చేయడానికి అవకాశము లేదు. Vice-Chancellor appoint చేయబడడమువల్ల వారి అభిప్రాయాలను independent గా సెనేటులో తెలియజేయడానికి ఆటంకము ఏర్పడుతుంది అది elected post అయితే వారికి కాస్త freedom వుండడానికి అవకాశముంటుంది. కాబట్టి ప్రభుత్వము గుర్తించి ఆ direction లో మార్చడానికి ప్రయత్నిస్తే యూనివర్సిటీ affairs బాగుపడతాయి. అది autonomous body గా develop కావాలంటే ఇది అవసరము. Vice-Chancellor మీద గవర్నమెంటుకు control వుంటుంది. సెనేటుకు ఆ control లేదు.

సెనేటులో Legislature నుంచి వెళ్ళినవారు, గవర్నమెంటు ప్రతినిధులు అందరు participate చేయవచ్చు వారి అభిప్రాయాలు వ్యక్తము చేయవచ్చు అది autonomous గా function చేయకుండా తమ చెప్పుచేతలలో వుండే యీ Vice Chancellor appointment వల్ల Government day to day interference కలుగుతుందనే విషయము దృష్టిలో పెట్టుకుంటే పై చెప్పినటువంటి ఉద్దేశ్యాలు. లక్ష్యాలు నెరవేరడానికి యిప్పుడు ప్రభుత్వము తీసుకున్న వైఖరి సక్రమంగాలేదు. కాబట్టి ఆ direction లో మార్చడానికి తప్పక ప్రయత్నము చేయాలి Vice Chancellor సెనేటునుండి elect కాబడాలి-అది elected post అయితేనే పై చెప్పిన లక్ష్యాలు నెరవేరుతవని ముఖ్యంగా చెప్పాలి nomination పెట్టారు-D P I. గాని Secretary, Education Department గాని Heads of departments of University colleges గాని, లేక వారి nominees కూడ రావచ్చు,అంటే ఎవరినైన వప పించవచ్చు. Head of the Departmentను ఆయననిర్వహించినపాత్ర వేరుగా Nominate చేస్తే ఎవరైనా రావచ్చు ఆయనకు యిష్టము లేకపోయిన గవర్నమెంటు interfere అయి పంపడానికి యిది పెట్టారో నాకు తెలియదు ఇష్టమొచ్చిన వారిని ఎవరినో select చేయడానికి పెట్టుకున్నారు. Government is directing him to do so. Heads of Departments యిలాంటి వాటికి వెళ్లడము పెద్ద సమస్య కాదు. జ్ఞానము కలిగిన వ్యక్తి అందులో వుండడము అవసరము అనేక సమస్యలు చర్చకు వస్తాయి. కాబట్టి వారు ఉండడము మంచిదని నా అభిప్రాయము. Representation from the Legislature ఎక్కువ చేశామన్నారు, వాస్తవంగా అవసరము. Graduates' representation, Legislature representation ఎక్కువ చేయడము బాగానే వుంది. Legislature representation యింకా పెంచినా నాకు అభ్యంతరము లేదు. ఇక్కడ చేస్తున్నటువంటి General policies on Education అక్కడ implement కావడానికి Legislature కి సంఖ్య తగినంత ఉండడములో అభ్యంతరములేదు Policy making body యిక్కడ వుంటుంది. కాబట్టి ఆ policies ను effective గా implement చేయడానికి వీరి representation ను పెంచడము అవసరమని నా అభిప్రాయము కాలేజీలసంఖ్య పెరుగుతున్నది, అన్ని కాలేజీల Professors వుండాలన్నారు. కాబట్టి వారి సంఖ్య పెంచాలని అభిప్రాయము తెలిపుచ్చారు వారి సంఖ్య కూడా నిర్ణయము చేయాలి. అలా చేయాలంటే 20 Principals from the affiliated colleges అని పెట్టారు. అలాగే teachers లో నుండిగాని యితరుల నుండిగాని representation విషయము ఏమి చెప్పారంటే rotation మీద వారినితీసుకవచ్చి పెట్టామన్నారు నాఉద్దేశములో యించుమించుగా ఒక్కొక్క యూనివర్శిటీ authority క్రింద వున్న affiliated colleges లో దాదాపు 1000 మంది teachers, lecturers వుంటారు. ఆ 1000

మందినుండి ప్రభుత్వము నామినేటు చేసే అవకాశము తాను తీసుకోకుండా తప్పనిసరిగా ఎలక్షను పద్ధతి ఎందుకు పెట్టకూడదు?

శ్రీ పి వి. నరసింహారావు — నామినేషన్ కాదు Seniority ప్రకారము ఒక లిస్టు తయారు చేస్తే automatic గా అవుతుంది There is no question of nomination from the Government. అదేమీ లేదు. అక్కడ Professors వున్నారనుకోండి In order of seniority 20 మందిని తీసుకుంటారు

శ్రీ వి. శ్రీకృష్ణ — నా ఉద్దేశంలో అంతకంటే best method

శ్రీ పి వి నరసింహారావు — సరే Best method అనేది వుండనే వుంది. Just I want to clarify that there is no intention of nominating all these people by the Government.

శ్రీ వి. శ్రీకృష్ణ — Rules frame చేసేప్పుడు ఏ పద్ధతిలో చేస్తారో చూడాలి. Teachers, Lecturers 1000 మంది వుంటారు, 20 మందిని తీసుకోబోతున్నాము. కాబట్టి proportional representation మీద elective posts గా పెట్టి వారు elect అయి వచ్చే పద్ధతిలో పెడితే మంచిదని నా అభిప్రాయము. ఇదివరకు యీ Vice Chancellor ను elect చేసుకోడానికి clause ఉంది దానితోపాటు appointment తీసుకువచ్చి పెట్టారు. Elect కావడానికి తగినటువంటి possibilities వున్నచోట appointment పద్ధతి ఎందుకు introduce చేస్తున్నారు దానిని ఎందుకు కుదిస్తున్నారో ముఖ్యంగా చెప్పాలి, అది సరైన పద్ధతి కాదు. ఇదివరకు వున్నపద్ధతే సక్రమమైనదని నా అభిప్రాయం. Senate ని elect చేసే పద్ధతిలో వచ్చినట్టి మార్పు మాత్రం, democratic గా లేదు, గవర్నమెంటుకు హెచ్చు ప్రాతినిధ్యం ఉండేటట్లున్నది తప్పనిసరిగా ఈ సవరణ Senate కు సంబంధించినంతవరకు ఆ రకంగా ఉండకూడదని నా అభిప్రాయం Syndicate లో యీ సవరణ తీసుకువచ్చాం అన్నారు. అది మన Legislators గాని, పార్లమెంటు సభ్యులుగాని ఈ Syndicate లోకి రావడానికి, elect కావడానికి ఒక అవకాశం వుంది. అదే విధంగా వుండాలని clause పెట్టడం మంచిదే, కాని nominated members ని ఎక్కువ చేశారు. ప్రభుత్వంగాని Chancellor గాని nominate చేసే posts 9 ఇక్కడమూడు పెంచారు. In sub-clause (3) of clause 14, it is said like this. "Two persons nominated by the Chancellor from among the members of the university and two persons nominated by the State Government." Syndicate లో nominated persons ఎక్కువ చేయడంవల్ల, Vice Chancellor గారు appointed by the Chancellor కావడం వల్ల మొత్తం Syndicate ఏరకంగా తయారయినదంటే—

ఒక clique తయారైతే administration అంతా చేజిక్కించుకున్నట్లయితే తరువాత ఆ clique కదిలించడానికి Senate కు గాని, మరెవరికిగాని అసాధ్యమయ్యే పరిస్థితివుంది. ప్రభుత్వానికి భిన్నమైనదిగా వుంది. ప్రభుత్వమే జోక్యం చేసుకుంటేతప్ప ఆ clique ను కదిలించడానికి అవకాశం లేకుండా University matters లో మాత్రం చాలా undemocratic bureaucratic machine తయారౌతున్నది. ఇది ఏ విధంగాను హర్షించరానిది ఇది తప్పనిసరిగా రేపు Select Committeeలో మార్చి యీ రకంగా syndicate కూడా In sub-clause (4) of Clause 14, it is said "Three persons nominated by the Chancellor from among the Principals of the University Colleges and the affiliated Colleges." On the other hand. they must be elected from the Senate, the Vice-Chancellor must be elected from the Senate; all must be elective posts except the representatives of Government departments. University administration democratic పద్ధతిలో జరక్కుండా వున్నంత కాలం, University లోనే senate పాత్ర లేకుండాపోతుంది. Syndicate లో కూడా మార్పులు తీసుకురావాలని నా అభిప్రాయం. Selection Committee appointments విషయంలో, ప్రభుత్వంలోనూ, Public Service Commission లోన్నూ తమకు యిష్టమైన వారిని appoint చేసి temporary గా permanent vacancy వచ్చినప్పుడు కొంతకాలం సర్వీసులో వున్నాడు కనుక, అతన్నే తీసుకుంటున్నారు. ఇదివరకు చర్చల్లో కూడా చెప్పారు. Bureau of Economics and Statistics లో అదేజరుగుతోంది. Advertisement చేయరు. Reader కానీయండి, professor కానీయండి advertisement చేయాలి. మూడు సంవత్సరాలు సర్వీసులో వున్నాడు కాబట్టి ఆయనకే యీ ఉద్యోగం యివ్వాలనే యీ పద్ధతిని సవరించాలి. All posts including temporary posts must be advertised. Selection Committee recommendations ను ఆధారం చేసుకుని appoint చేయాలి Selection Committee Constitution లో కూడా two persons can be included in it అని వున్నది కాని, they must be from outside University తప్పనిసరిగా outside University నుంచి appointments impartial గా తీసుకోవాలి. Andhra University experience చెపుతున్నాను. Whole time Professors ని, యితర allowances వచ్చేటటువంటి కొన్ని ప్రత్యేక పదవులు యిస్తున్నారు. విద్యా విషయకమై శ్రద్ధ వహించే whole time professors ని, Heads of the departments ని, Director of press గాను, Hostel Warden గాను Deputy Registrars గాను 200—250 రూ. లు additional గా income వస్తుందని వేస్తున్నారు. Research scholars ని యిలా post చేస్తే మన యూనివర్సిటీలకు చాల నష్టం కలుగుతుంది. Whole time professors and the Heads of the departments should not be given any other duty except that of the teaching job University లో as legislator మా అనుభవమేమంటే, hot bed of politics, arena for factions జరుగు

తుంది. ఎందుకంటే senate కు దానిమీద కంట్రోలు యేమీవుండదు. Syndicate కూర్చుంటుంది clique ను చేతిలో వుంచుకుంటే ఏ రకమైన దాడి చేస్తున్నప్పటికీ వీలులేని పరిస్థితి వుంటుంది ఇలాంటి వాతావరణం యూనివర్సిటీలలో వున్నట్లయితే వాళ్లయొక్క initiative గానీ శ్రద్ధ, బాధ్యత, talents అన్నింటినీ సక్రమంగా వినియోగించడానికి ఆటంకంగా వుంటుంది. Registrar and the Syndicate should be elected from the Senate, except one or two posts which are to be represented by departments of the Government ఆ clique ను తొలగించి, wider body senate యొక్క కంట్రోలు తేవడానికి అవకాశం వుంది కాబట్టి దీనిని సక్రమ పద్ధతిలో సవరించాలని చెప్పి సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— అధ్యక్షా ! విశ్వవిద్యాలయాల సవరణబిల్లులో కొన్ని అంశాలుమాత్రం ప్రశంసనీయంగా వున్నాయి. కొన్ని అంశాలనుమాత్రం ప్రశంసించడానికి అవకాశం కన్పించడంలేదు. సరే పెద్దలయొక్క సమితిగాని లేకపోతే వారు యేర్పరచుకొన్న ఒక Sub-committee గాని Vice-Chancellor విషయం ఎంతవరకు ఆలోచించారో తెలియదు. కాని Chancellor యొక్క ఆవశ్యకత ఏమీ కన్పించడంలేదు అనేక సంవత్సరాలుగా Chancellor యొక్క పదవి వున్నది కాబట్టి continue చేస్తూన్నాం. అది అవసరమా, లేక ఏదైనా purpose నెరవేరుతుందా అన్నట్లయితే Chancellor గారు ప్రత్యక్షంగా ఆయన యొక్క ప్రభావాలను విద్యావిషయాలలో ఎంతవరకు చూపించడానికి అవకాశం వున్నది లేకపోతే ఏదైనా కొన్ని సమావేశాలకు హాజరై వారియొక్క ప్రతిభను రూపొందించడానికి అవకాశం వున్నదా అంటే లేదు. పైగా ఒక University కాదు 3 Universities వున్నాయి. ఆ మూడు విశ్వవిద్యాలయాలకు ఆయన Chancellor గా వుంటారుగనుక Chancellor యొక్క పదవి యేవిధంగా మునిగేది కాదు. అయితే వారికి గౌరవం యివ్వకూడదని కాదు ఆయన గవర్నరు గనుక Head of the State గనుక వారికి యిచ్చేటటువంటి సన్మానాలుగాని లేక యేదైనా convocation వచ్చినప్పుడు యేదైనా ఒక పెద్ద పీఠము వేస్తే వేయవచ్చు. కాని చట్టరీత్యా Chancellor యొక్క ఆవశ్యకత ఏమి ఉన్నది అంటే ఒకసారి పరిశీలన చేయవలసివస్తుంది. ఏ విధంగా ఆయన University పరిపాలనకు విద్యను అభివృద్ధి చేయడానికి ఉపయోగపడుతున్నారు అన్నట్లయితే objects మాత్రం అందులో నెరవేరడం ఎక్కడా కన్పించడంలేదు. ఇదే అభిప్రాయాన్ని సత్పురుషులు మహామహులు శ్రీ కోనయ్యగారు కూడా చెపుతూ వచ్చారు. అందుచేత Chancellor విషయంకూడా మరోసారి ఆలోచించి వారికి యివ్వవలసిన గౌరవం, ప్రతిపత్తి యిస్తూ చట్టరీత్యా యిందులో లేకుండావుండే వారి పదవికి హుందాతనం ఏర్పడుతుంది అనేది నా అభిప్రాయం ఇక ఈ Vice-Chancellor ను రకరకాలుగా ఎన్నుకోవడంగాని, nominate చేయడంగాని నియమించడంగాని

జరుగుతోంది ఇన్ని పద్ధతులుకూడా దేశంలో అవలంభిస్తూ వచ్చారు! ఈ Vice-Chancellor ను Senate చేత ఎన్నిక చేయించడమే అన్నింటికంటే మంచి పద్ధతిగా కన్పిస్తోంది ఇంతవరకు అవలంభిస్తూన్న పద్ధతి Syndicate నుంచి ఎవరో యిద్దరు మనుష్యులను బయటవారిని తీసికొని Chancellor యొక్క nominee తో కలిపి panel లోంచి Chancellor గారు Vice-Chancellor ను ఎన్నుకోవడం జరుగుతోందన్నమాట ఇలా గాకుండా Vice-Chancellor పదవి చాలా ప్రముఖ పాత్ర వహించేది. ప్రముఖ కార్య నిర్వాహకుడు responsible గా వుండడానికిగాని ఒకరకంగా అక్కడ ఉన్నటువంటి విషయాలు fulfil అవడానికిగాని Senate నుంచి వారిని ఎన్నిక చేసినట్లయితే చాలా బాగుండేది. ఒకవేళ అలా చేయడానికి అవకాశం లేదు. ఆ గౌరవం మేము తీయలేము. అది ఒక పెద్ద revolutionary అనుకొన్నట్లయితే Senate యిచ్చిన panel లోంచి అయినా యే Public Service Commission మరొకదానిలో ఎన్నిక చేసిన అది అదనంగా పనికివస్తుందని అభిప్రాయపడుతున్నాను అయితే మధ్యలో మరొకరు వున్నారు. ఆయన Pro-Chancellor. నిజంగా వీరిపాత్ర ఏమిటి అన్నట్లయితే, వారు ఏమిచేస్తున్నదీ కూడా తెలియదన్నమాట. Pro-Chancellor యొక్క పదవిగాని లేకపోతే వ్యక్తియొక్క కర్తవ్యంగాని వారు చేసేపని ఏమిటి అనీ చాలామంది ప్రశ్నించారు. ఆ పదవి అనేది బట్టి దండుగమారిది. ఈ మధ్యనే రాధాకృష్ణన్ Education Commission ముందు సాక్ష్యం యిస్తూ Lucknow University నుంచి వచ్చినటువంటి ప్రతినిధివర్గంకూడా Pro-Chancellor పదవి తీసివేయాలన్నారు. అలాగే పండిత్ గోవింద మాలవియాకూడా యిదే అభిప్రాయాన్ని express చేసి చెప్పారు మనకు తెలిసిన విషయం Sir Alladi ఎవరో ఆయనయొక్క ప్రతిభ ఏమిటో వారుకూడా యిదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మొత్తంమీద చూసినట్లయితే Pro-Chancellor యొక్క పదవి వారి భూమిక వారు చేస్తున్న పని వ్యవహారరీత్యా ఆ పదవి అంటే అంత ఉత్తమము కాదని అనిపిస్తోంది. అందుచేత యీ రెండు పదవులనుకూడా తీసివేయవలసి వస్తున్నది. Chancellor విషయంలో మరొక కారణంకూడా చెప్పవచ్చు. Chancellor గారు Governor అవడంచేత ప్రభుత్వానికి Chancellor కు ఒక రకమైన సంబంధం వుంటుంది ప్రభుత్వం అనేక విషయాల్లో గవర్నరుగారికి సలహాలు యివ్వడం వుంటుంది అయితే ఒక ప్రక్కన గవర్నరు పదవి, ఒక ప్రక్కన Chancellor పదవి అది వేరు యిది వేరు అని రెండు aspects లో చూడడం అంటే కష్టం అవుతోంది అన్నమాట ప్రభుత్వం సాధారణంగా అనేక విషయాల్లో గవర్నరుగారికి సలహా యివ్వడం విధిగా వున్నది. గనుక indirect గా గవర్నమెంటు యొక్క ప్రభావం పడడానికి అవకాశం కన్పిస్తోంది, గనుక Chancellor అనే పదవి వుండకూడదు. అలాగే Vice-Chancellor యొక్క పదవి వుండడానికి అవకాశంలేదు. తరువాత Vice-Chancellor కు qualifications ఏమిటి?

అని ప్రశ్న వస్తున్నది. నిజంగా కష్టం అయిన విషయమే. ఈ విషయంలో కొంచెం యించుమించుగా ప్రభుత్వమే తన అధికారాల్లోకి తీసికొన్నట్లుగా కన్పిస్తోంది Chancellor nominationకు వదలి వేస్తున్నారు. Vice-Chancellorను, ప్రస్తుతం వున్న సవరణ బిల్లురీత్యా, విద్యావేత్తగానే వుండడం చాలా సుఖప్రధం మంచిది. అయితే విద్యావేత్త కాకూడదా అంటే మాత్రం అంగీకరించడానికి వీలులేదు. నియమించినప్పుడుగాని, సూచించినప్పుడుగాని విద్యావేత్తలనే నియమిస్తున్నారా అనే ప్రశ్నకూడా వస్తోంది. అయితే ప్రతివారియొక్క పరిపాలనాదక్షతను మనం అభినందించవచ్చు. ఇప్పుడు మనకు agricultural university వున్నది. అందులో మన పుల్లారెడ్డిగారు వున్నారు. వారు అద్భుతమైనవారు, చాలా దక్షతగలవారు. శక్తివంతులు పరిపాలనా విషయం వారు చూడవచ్చును. విద్యావేత్తలే వుండాలనేది మాత్రం మనం ఎక్కువగా అంగీకరించి, అటువంటి వారినే ఎక్కువగా Vice-Chancellor పదవి తీసుకొన్నట్లయితే బాగుంటుంది. Syndicateలో D. P. I గారిని nomineesగా గాని లేకపోయినట్లయితే Secretary,Financeని గాని, Secretary, Educationను గాని అందులో తీసికొచ్చి పెడుతున్నారు. వారు ఉండడానికి objective ఏమీలేదు. వారు వుండవలసిన అవసరంకూడా వున్నది. కాని వారు nominees అనడంతో అది అంత అభ్యుదయంగా వుండడానికి వీలులేదు కనుక యిటువంటి nominees వ్యవహారం తీసివేయవలసి వస్తుంది. Senate కు సంబంధించినంతవరకు ఈ సంఖ్య సాధ్యమైనంత చిన్నదిగా వుంటే మంచిది. అందుచేత 120 ఆ ప్రాంతంలో వుంటుంది అన్నారు. ఆ సంఖ్య బాగానే వున్నది, యింకా చిన్నది అయితే బాగుండేది ఏమోకూడా ఒకసారి పరిశీలన చేయవలసి వస్తుంది. యిదే అభిప్రాయాన్ని మన Professor మామిడిపూడి రంగయ్యగారు కూడా చెప్పారు. మరి పెద్దది అయినట్లయితే ఈ businees చేయడం కష్టం అవుతుంది దీనితో పాటు Senate లో donars కు కూడా స్థానం యిస్తున్నాం. నిజంగా donars డబ్బు యివ్వడం మంచిదే. వాళ్ళకు యివ్వవలసిన గౌరవం యివ్వవచ్చు, లేకపోతే వారి పేరుతో కొన్ని హాల్సు కట్టించవచ్చు, కాని డబ్బు యిచ్చారు. విద్యకు తోడ్పడాలనే పేరుతో Senateలో సభ్యత్వం యివ్వడం మంచిదికాదు. Life membersగా కూడా వుంటున్నారు. అది అంతకంటే మంచిదికాదు. అందుచేత డబ్బుకు ప్రాధాన్యత అంటూ యివ్వడానికి వీలులేదు. ఈ Senate మీటింగులు సంవత్సరానికి రెండు జరుగుతాయి. అందులో ఒకటి annual meeting, రెండు మీటింగులు జరిగినప్పుడు యింత పెద్ద వ్యవహారం university పరిపాలనా విషయాల్లో యివన్నీ దృష్టిలో పెట్టుకొన్నప్పుడు వారు ఏమి చేయగలుగుతారు అనే ప్రశ్న వస్తోంది అన్నమాట. ఇదివరకు Vice-Chancellor కు అవకాశం వున్నది, Vice-Chancellor ఎప్పుడు అయినా కావలసివచ్చినట్లయితే అవుసరమని భావించినట్లయితే senate ను పిలువవచ్చు, కాని ఈనాడు యిటువంటి అవకాశం వున్నట్లు

కన్పించడంలేదు. ఏదైనా అవుసరం వున్నప్పుడు విద్యా విషయాలకు యితర త్రావిషయాలకు యిబ్బంది యేర్పడినట్లయితే Senators తమంతతాముగా కొంత మంది సభ్యులు అనగా 18, 20 మంది సభ్యుల requisition వుంటే మీటింగుకు పిలువడానికికూడా అవకాశం వుండేది. ఈనాడు అది తీసివేశారన్నమాట. నిజంగా Senateసభ్యులు అవసరం వచ్చినప్పుడు ఒక సమావేశం యేర్పాటు చేయడానికి కావలసినటువంటి ఆ అవకాశాన్ని ఆహక్కును తీసివేయడం అంటే చాలా చెడ్డ విషయం. అది ఒకసారి ఆలోచించి పాత clause నే పెట్టవలసిన అవుసరం వున్నది. అంతే కాకుండా యిటీవల legislators కు సభ్యత్వం కొంచెం పెంచారు. Acadamic people కు కూడా కొంత సభ్యత్వం పెంచారు. అయితే legislators కు సంబంధించినంత వరకు ఆ సభ్యత్వం కొంతవరకు పెంచవలసి వస్తూంది. పార్లమెంటు సభ్యులకు కూడా దీంట్లో అవకాశం కలుగజేశారు. అయితే ఎప్పుడు అయినా University Grants Commissionయిచ్చే డబ్బు విషయం యితరత్రా విషయాలకు వారు తోడ్పడుతారు అన్నారు. University విధానాలకు లేక పోతే విద్యా విధానాలకు వాటిని రూపొందించినప్పుడు నిజంగా పార్లమెంటు సభ్యులు ఎంతవరకు తోడ్పడుతారన్నది పెద్ద problem అవుతుంది అన్న మాట చాలా ఎక్కువ బాధ్యతలు కలిగినటువంటి పార్లమెంటు సభ్యులు Senate meetings యితరత్రా మీటింగులను చూసుకోవడం కష్టం అవుతుంది. అందుచేతనే అప్పుడప్పుడు మన రాష్ట్ర అవసరాల రీత్యా మన Chief Minister గారు పార్లమెంటు సభ్యులను సమావేశపరచి అనేక విషయాలను చెపుతారు. అనేక సమావేశాలు చేయవచ్చు వారికి అనేక విషయాలు చెప్పవచ్చు వారు సహాయం చేయవచ్చు. కానీ వారికి Senate లో సభ్యత్వం వున్నంత మాత్రాన జరిగేది ఏమీ కన్పించటం లేదు వారు వుండడానికి అభ్యంతరం లేదు. కాని వారి ప్రయోజనం ఏమీలేదు. అందుచేత అదికూడా ఒకసారి మన సెలెక్ట్ కమిటీ వారు ఆలోచించవలసి వస్తుంది. అన్నిటికంటే మరొక ప్రమాదం కనిపిస్తున్నది ఈ రిజిష్టర్డు గ్రాడ్యుయేట్సు విషయం వచ్చినప్పుడు వారు సరాసరి బాలెట్ పేపర్లను కాన్డిడేట్లు యివ్వడానికి అవకాశం వుంది ఇదొక పెద్ద సంత ఐపోతుంది. దానికి మరొక మార్గం ఏదైనా కనిపించాలి. ఎప్పుడైనా వారు సెనేట్ సభ్యత్వానికి కావలసి వచ్చినప్పుడు ఆ రిజిష్టర్డు గ్రాడ్యుయేట్సు నుంచి ఎన్నుకోబడే వారు వారంతటవారుగా పోయి ఆ బాలెట్ పేపర్సు అన్నిటినీ వసూలు చేసుకొని పోష్టు చేయడం జరిగిపోతోంది. కొంతమంది ప్రత్యేకంగా కొందరు గ్రాడ్యుయేట్సును తమకోసం తాము నిలబడిన తరువాత గెలవడం కోసం ఆఫీసు కూడా వారే కట్టుకుని ఒక అక్రమ పద్ధతిలో అవలంభిస్తూ వస్తున్నారు. అందుకోసం దీనికి ఏదైనా ఒక పోలింగు స్టేషను తాలూకా హెడ్ క్వార్టర్సులోనో, మరొక చోటో, లేకపోతే దానికన్నా ఉత్తమమైన మార్గం ఏదైనా వున్నట్లయితే మరొకటో చేయవలసి వస్తుంది తప్ప డైరక్టుగా బాలెట్ పేపర్సు ఆ కాన్డిడేట్సు యివ్వడం అంత మంచి పద్ధతికాదు.

ఇంతవరకూ జరుగుతున్న ఈ పద్ధతి ఒక రన్నింగు రేసులాగా కనిపిస్తున్నది. కనుక బాలెట్ పేపర్సు డైరెక్టు పోష్టులో యూనివర్శిటీకి పంపే మార్గానికంటే ఎక్కడైనా ఒక పోలింగు స్టేషను ఏర్పాటు చేసినట్లైతే ఈ అవినీతి కొంతవరకూ అరికట్టే అవకాశం ఉంటుంది.

మాకు ఇచ్చినటువంటి అమెండుమెంటులో-బహుశ ఇది పొరపాటు అయి వుండవచ్చు-వైస్-చాన్సలరుగారు మూడు సంవత్సరాలదాకా తమ పదవిలో వుండవచ్చును. అవసరమైతే మరొక టెరమ్‌కూడా వుండడానికి అవకాశం వున్నదని ఇక్కడ కొత్తగా సవరణ వచ్చింది ఇంతవరకూ వైస్-చాన్సలరుయొక్క పదవి అయిదు సంవత్సరాల వరకూ వుంటూ వచ్చింది. మూడు సంవత్సరాలా అయిదు సంవత్సరాలా అన్నది గత పదిహేను సంవత్సరాలనుండి తర్జన భర్జనలో వున్నది కాని ఎక్కువమంది రాధాకృష్ణ కమీషను చెప్పివుండవచ్చును-కాని ఎవిడెన్సులన్నీ మనంచూసినట్లయితే యూనివర్శిటీ వైస్‌చాన్సలరు 5 సంవత్సరాల వరకూవుంటేనే అక్కడి వ్యవహారాలు చేయగలుగుతాడు, తనయొక్క బాధ్యతలనుచక్కగా నెరవేర్చగలుగుతాడు అనేది స్పష్టం అవుతుంది. ఐతే అయిదు సంవత్సరాలు అయిన తరువాత మరొక టెరమ్ వుండడానికి వీలులేదు. ఎప్పటికైనా సరే ఐదు సంవత్సరాల టెరమ్ వుండాలి ఆ టెరమ్‌తోనే ఆయన ఉద్యోగానికి స్వస్తి చెప్పాల్సి వస్తుంది. మరొకసారి ఎక్స్టెన్షను అనేది ఏ పరిస్థితిలోను లేకుండా వైస్ ఛాన్సలరు టెరమ్ ఐదు సంవత్సరాలకు పెంచడం మంచిది ఒకవేళ ఆయన మంచివారు అయి చక్కగా వ్యవహారాలు చూసినట్లయితే మరొక యూనివర్సిటీవారు ఎవరైనా తీసుకుంటారు. అందుకోసం ఈ మూడు సంవత్సరాల టెరమ్‌కంటే ఐదు సంవత్సరాలే ఉత్తమంగా వుంటుంది. అది మరొకసారి ఆలోచించవలసి వస్తుంది ఇదే సందర్భంలో, మాకు ఇచ్చినటువంటి అమెండుమెంటులో 4 వ పేజీలో ఒక విషయం చెప్పారు. ఈ పొరపాటేగనుక క్యారీ-ఔటుచేస్తే కొన్ని చిక్కుల్లో పడతాము. "Vice-Chancellors so appointed shall hold office for a full term of five years." అని వుంది ప్రిన్సిపాలు ఆక్టులో. ఇప్పుడు సవరణప్రకారంచూస్తే మూడు సంవత్సరాలు అని వుంది కాని ఈ సవరణ ఏదో ప్రక్క పేజీలో యిచ్చారు. ఆంధ్రా యూనివర్సిటీ విషయంచూస్తే 4వ పేజీలో "And the Vice-Chancellors so appointed shall hold office for a full term of five years." అని వుంది. సవరణలోనూ ఐదు సంవత్సరాలు అని వున్నది, ఒరిజినల్‌లోనూ ఐదు సంవత్సరాలు అని వున్నది. కాని యిక్కడ ప్రభుత్వం వ్యక్తపరచినట్లు మాత్రం అది మూడు సంవత్సరాలు అని వ్యక్తపరుస్తున్నారు. బహుశా ఇది సైక్లోస్టయిలు చేయడంలో తప్పో ఏమిటో తెలియదు. కనుక ఈ సైక్లోస్టయిలు పేపర్లను సవరించవలసి వస్తుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — అది తప్పే వుండవచ్చు. మూడు సంవత్సరాలు అని వుంది ఇతర యూనివర్శిటీలో That will be rectified by him.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు — యూనివర్శిటీ విద్యావిధానాలు రూపొందించడానికి, వాటిని ఉన్నత స్థాయిలోకి తీసుకువెళ్లడానికి యూనివర్శిటీకి సంపూర్ణ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వుండవలసిందే. కాని ఈ స్వాతంత్ర్యం మాత్రం మొత్తం యూనివర్శిటీ విద్యకుగాని, ప్రజల క్షేమానికిగాని దెబ్బతగిలే విధంగా వుండకూడదు కనుక ప్రభుత్వం కొంతవరకూ, పోనీ లిమిటేషన్సులోనే జోక్యం కలిగించుకునే అవకాశం వుండాలి. కాని ఈ సవరణ బిల్లులో మాత్రం ప్రభుత్వం ఎక్కువగా జోక్యం కలిగించుకుని కొంచెం యిబ్బంది కలిగించే పరిస్థితులువున్నవి. దీన్నికూడా ఆలోచించి ప్రభుత్వం చేసే నామినేషను — అనేకచోట్ల నామినేషను చేస్తున్నారు. ఒకచోట వైస్ చాన్సలరు చేస్తున్నారు, ఒకచోట చాన్సలరు చేస్తున్నారు — అందుచేత ఈ నామినేషనుయొక్క మోతాదు చాలావరకూ తగ్గించినట్లయితే ఇవి సర్వోత్తమంగా, సౌష్టవంగా వుండే అవకాశం వుంటుంది కనుక ఈ సూచనను దృష్టిలో పెట్టుకుంటారని, వీటిని ఆలోచిస్తారని విశ్వశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి రాజగోపాలనాయుడు:— అధ్యక్షా, శ్రీ పట్టాభిరామారావుగారు వుండేటప్పుడు మొట్టమొదటిసారిగా ఈ యూనివర్శిటీ బిల్లుకు సవరణ తీసుకొచ్చినారు. ఆనాడు వైస్-ఛాన్సలర్లు ఎన్నికమీద వచ్చేవారు. కాని ఎన్నికమీదకనుక వచ్చినట్లయితే అందులో రాజకీయాలు వస్తాయని కారణం చెప్పి సెలక్షనుద్వారా తీసుకురావాలని చెప్పినారు. ఈ సెలక్షను ఎందుకు అని ఆనాడు చాలామంది సందేహపడ్డారు ఎలక్షనుద్వారా కాకుండా సెలక్షను ద్వారా అయితే ప్రభుత్వం తన అదృశ్య హస్తాన్ని అందులో చొలిపేదానికి వీలుంటుందేమో అనే సందేహాన్ని వెలిబుచ్చినారు. అది నిజంగా కూడా సత్యమేమో అనిపించింది. ఎలక్షను నుంచి సెలక్షనుకు వచ్చినారు. మరల సెలక్షనునుంచి ఇజెక్షనుకు వచ్చినారు. అంటే మనం ప్రజాస్వామిక పద్ధతినుండి సాధ్యమైనంతవరకూ నియంతృత్వ ధోరణికి వస్తున్నామన్నమాట. విశ్వవిద్యాలయాలు అటానమస్‌గా వుండాలని అభిప్రాయపడ్డాము. అటానమీ ఎలా వస్తుంది? అటానమీ రావాలంటే ఎలక్షనుద్వారా వచ్చినటువంటి వారి వల్లనే వస్తుంది. కాని ఎన్నడైతే గవర్నమెంటు వైస్ ఛాన్సలరును ఎపాయింటు చేస్తుందని అన్నారో, — అంటే గవర్నమెంటుగాని, ఛాన్సలరుగాని ఎవరుచేసినా — ఛాన్సలరే ఎపాయింటు చేసినా నా ఉద్దేశ్యంతో గవర్నమెంటే ఎపాయింటు చేసినట్లు అర్థం. ఎప్పుడైతే ఛాన్సలరుద్వారా ఎపాయింటు చేయబడుతూ వున్నదో, మరల ఆయన తీసేసేదానికి కూడా అధికారాలు తీసుకున్నారో, అప్పుడు యూనివర్శిటీని అటానమీ చేయనట్లే చెప్పాలి. మంత్రిగారు శలవిస్తూ ఏమన్నారంటే యిది

మనం ఎక్స్పరమెంటు చేస్తాము అని అన్నారు ఇంతవరకూ విద్యాశాఖా మంత్రిగారు, లేదా కాంగ్రెసు ప్రభుత్వం విద్య విషయంలో చాలా ఎక్స్పరమెంట్సు చేస్తూవున్నారు వారు చేసిన ఎక్స్పరమెంట్సువల్ల ఒకతరం వారే చాలా యిబ్బందులు పడిపోయినారు ప్రతిదినం ఒక ఎక్స్పరమెంటు, ప్రతిదినం ఒక విద్యావిధానం ఒక స్టెబిలిటీ అనేది ఈ విద్యావిధానంలో లేనేలేదు ప్రభుత్వానికి ఇలాంటి ఎక్స్పరమెంట్సువల్ల ఎప్పుడు ఏమీ చేస్తుందో ఏమీ తెలియదు. అందువల్ల దేశంలో వుండే ప్రజానీకం చాలా యిబ్బందులపాలై పోతున్నారు. ఇలాంటి ఎక్స్పరమెంట్సు ఎంత త్వరగా చాలిస్తే అంతమంచిది. ఒక స్థిరమైన విద్యావిధానం వుండాలి

*Sri A Dasavatharam (Boddam)* –On a point of order, Sir The hon. Member is expressing his opinion that the Government is trying to get changes in the present educational system as a result of which the public are suffering Does he mean thereby that there should not be any change in the educational system? Does he want that the old East India company education system should continue?

*Mr Deputy Speaker* —There is no point of order here The hon. Member can express his opinion when he gets his chance.

*Sri P Rajagopal Naidu* —I am sorry. He may stand for East India company or Moghul Darbar,

నేను అన్నది ఒకటేనండి Change రావలసిందేగాని, ప్రతిదినం ఒక change రాకూడదని అన్నేదానికి ఒక స్థిరత్వము ఉండాలి, మీరేదైనా experiment చేసేటట్లయితే. మొన్ననే పట్టాభి రామారావుగారు ఇది తీసుకవచ్చారు; Election వద్దు selection అని చెప్పి దీనికి స్థిరత్వము అనేది ఏమి ఉన్నది. ఈ దినము మళ్లీ ఇది చేస్తున్నారు. మేము appointment చేసుకొంటున్నాము అని అంటున్నారు. ఇది ఉంటుందని నమ్మకం ఏమి ఉన్నదని, నేను అడుగుతున్నాను. కాబట్టి ఇలాంటి పద్ధతులు విద్యావిధానంలో, ముఖ్యంగా University విద్యావిధానంలో కల్పించుకొనేటట్లయితే, అసలు దీనిని ఎక్కడికి తీసుకొని పోతున్నామనే ప్రశ్న వస్తున్నది. ఎందువల్లనంటే, ఇప్పుడు ఉన్నటువంటి administration మీదనే కాకుండా అన్ని రంగాలలోను సంపూర్ణమైన అధికారము కావాలని ప్రభుత్వము అనుకొంటున్నది సర్వాధికార సమన్వితం ఉండాలనే ఉద్దేశం బాగా కన్పిస్తున్నది. ఏ యే రంగాలలో అయితే, ఏ యే సంస్థలలో అయితే అధికారము లేదో అక్కడ ఎందుకుగాను అధికారము ఉండకూడదు అనేది ఒక policy క్రింద వస్తున్నదని అనిపిస్తుంది. అందువల్ల తమ అధికారాన్ని విస్తృతం చేసుకొనడానికి, ముఖ్యంగా ఈ విద్యారంగంలో, అందులోను ముఖ్యంగా ఈ University Education మీద తీసుకొనడం అనేటటువంటిది చాలా నష్టదాయకము అని చెప్పదలచుకొన్నాను అందువల్ల ఈ appointment అనేది

ఉండకూడదు Vice Chancellor ను appoint చేయడం అంటే తప్పనిసరిగా ప్రభుత్వము అనేది ఈ విశ్వవిద్యాలయాల విధానములో వారికి ఉన్నటువంటి సర్వ స్వాతంత్ర ప్రతిపత్తికి భంగము కలిగించే విధంగా ఉండబోతుందని నేనేకాదు చెప్పడం, Council లో విద్యారంగములో బాగా ఎక్కువగా పరిచయము ఉన్న వారు కూడా చెప్పినారు కాబట్టి రాష్ట్రం మొత్తంమీద ఇలాంటి opinion ఉన్నది అందువల్ల మంత్రిగారు ఈ విషయం ప్రత్యేకంగా ఆలోచించి Select Committee stage లో దీనిని మార్చుకొనేదానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను రెండవ విషయం, ఈ Senate ను form చేయడంలోగాని, Syndicate ను form చేయడంలోగాని మనం చూచినట్లయితే election పద్ధతి మరల కొంత కుంచించబడిందని చెప్పవలసియుంటుంది. అదికూడా nomination by Chancellor, nomination by State Government Chancellor అనయినా చెప్పితే బాగుండేది. అందులో మరల State Government అనే పదం కూడా వచ్చింది ఏందువల్లనో. Chancellor మీద కూడా నమ్మకం లేక పోయిందా State Government కు అని అనిపిస్తున్నది. తరువాత మునిసిపాలిటీల నుంచి, పంచాయితీల నుంచి Senate కు ఎన్నుకోవడం అనేది సరికాదు, వారికి విద్యతో సంబంధంలేదు, వారికి చదువులేదు, చదువుతో నిమిత్తంలేదు అని అన్నారు. సరే నేను ఏదైనా చెప్పినట్లయితే మన్నించాలి. ఆ విధంగా అన్నప్పుడు, M. L. As లో అందరు graduates గానే ఉన్నారా! మరి, అటువంటప్పుడు, M. L. As లో మాత్రం వారిలో వారు ఎన్నుకొనే దానికిమాత్రం వీలుకలిగించినాము కదా నేను ఆ principle ను ఒప్పుకొంటాము ఎందువల్ల ఇది తీసుకొనివస్తున్నామంటే ఈ విద్యావిధానము సక్రమంగా జరగాలి అంటే విద్యావేత్తలు senate లో గాని syndicate లోగాని ఉండాలనే principle తో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అయితే దీనిని మొత్తంమీద ఎందుకు పెట్టలేదు. మునిసిపాలిటీలో ఉన్నటువంటివారు, పంచాయితీలలో ఉన్నటువంటివారు చదువురానివాళ్లు కాబట్టి వారిని తీసివేస్తున్నాము కాబట్టి legislators నుంచి, పార్లమెంటునుంచి పెడుతున్నామని అన్నారు అలాగైతే, Senate లో గాని, Syndicate లో గాని ఉండబోయేవాళ్లు graduates తప్ప మిగతావాళ్లు ఉండకూడదని ఎందుకు పెట్టలేదు, ఎందువల్ల ఈ పక్షపాతము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — Legislators గురించి వారు చెప్పారుకదా, policies ఇక్కడ enunciate అవుతాయి గనుక ఈ policies ను implement చేయడానికి legislators కు మేము హక్కు ఇస్తున్నామని.

శ్రీ పి. రాజగోపాలనాయుడు.— సరే, ఇప్పుడు policies ను అక్కడ implement చేస్తారని చెప్పారండి అది implementing body. అక్కడ కొత్తగా policies ఏమీ initiate చేసేది ఏమీలేదు. Implement చేసేటట్లయితే

దానికి సంబంధించి ఈ మునిసిపాలిటీలలో నుంచి ఎన్నుకోబడేవాళ్ళు ఏమీ చదువు రాని వాళ్ళే ఎన్నుకోబడడంలేదు కదా senate కు అలాగే పంచాయితీబోర్డు ద్వారా ఎన్నుకోబడేవాళ్లు కూడా అలాగే కదా, అందువల్ల ఎన్నుకోబడేవాళ్ళు విద్యలేని వాళ్ళుగా ఉండరు implementing bodies అన్నప్పుడు, చదువులేనటువంటి వాళ్ళు వస్తారేమో అనే భయము ఎప్పుడైతే ఉన్నదో అలాగే legislators లో నుంచి చదువుకొన్నటువంటి వాళ్ళు ఉండాలని ఎందుకు తీసుకురాలేదు, అని అడుగుతున్నాను అందువల్ల దీంట్లో discrimination ఉన్నది అది implementing body కాబట్టి, implement చేసేదానికి graduates తప్ప మిగతా ఎవరూ ఉండ కూడదని ఏమైనా తీసుకువచ్చారా? ఎందువల్ల ఆవిధంగా తీసుకురాలేదని ప్రశ్నిస్తున్నాను ఈ syndicate ను constitute చేయడంలో మరల election అనే principle తగ్గిపోయి nomination అనేది హెచ్చుగా తీసుకువచ్చారు అది కూడ ఒక principle గా evolve చేసినట్లు ఉంది ప్రభుత్వము ఏమంటే, elections ఎంత వరకు తగ్గితే అంత మంచిది, nominate చేస్తే senate లో గాని, syndicate లో గాని, మనము చెప్పినట్లు అక్కడ ఆ implementation అంతా జరగాలి appointments గాని, లేని మిగతా ఏ విషయంలో గాని మన control అందులో ఉండాలని బాగా మనస్సులో ఉంచుకొని ఈ విధంగా చేసినట్లు ఉన్నది ఎందువల్ల నంటే దాంట్లో functions అన్నీ ఇచ్చారు, complete గా appointments అంతా కూడాను దీనికి సంబంధించి ఉన్నాయి syndicate కు గాని, senate కు గాని ఎప్పుడైతే appointed people ఎక్కువ మంది ప్రభుత్వం ద్వారా గాని, Chancellor ద్వారా గాని appoint చేయబడినటువంటి వారు లేక nominate చేయబడినటువంటి వారు అందులో ఉంటారో, appointments విషయంలో గాని, లేదా ఏది implement చేయవలసివచ్చినా, ప్రభుత్వము యొక్క అదృశ్య హస్తం తప్పనిసరిగా ఉంటుందని చెప్పవలసి వస్తుంది కాబట్టి గవర్నమెంటు control ను అన్ని విషయాలలో కూడా, అసలు యూనివర్శిటీలో జరిగే ప్రతి విషయంలో కూడా గవర్నమెంటు control ఉండేదానికి వీలుగా ఇది తీసుకువచ్చి వారు, అని చెప్పవలసి యుంటుంది కాకపోతే. మంత్రి గారు సులభంగా జవాబు చెప్పవచ్చు ఏ విధముగా వారి control అందులో లేదో చెప్పితే వినాలనిఉన్నది అధ్యక్షా, Academic Council అని చెప్పారు దీంట్లో one representative from each of the Andhra Pradesh Sahitya Nataka Academy, LalitakalaAcademy and science Academy అని చెప్పినారు అంటే ఇవి ప్రభుత్వము ఏర్పాటు చేసినటువంటి సంస్థలు. ఇందులో ప్రభుత్వము nominate చేసినటువంటి వాళ్ళే ఉన్నారు గాని ఇవి elected bodies కావు ఈ సంస్థలో ఎవరైతే ఈ నాటక కళ తెలిసిన వారు, scientists ఉన్నారో వారంతా జాతీయం చేయబడినారు. కనుక ఈ సంస్థలలో ఉన్నటువంటి వారిని ఎన్నడైతే మరల nominate చేస్తున్నారో ఆ సంస్థలలో లేనటువంటి వారిని ప్రభుత్వము గుర్తించనటువంటి వారికి

అవకాశం లేకుండా పోతున్నది. అటువంటి వాళ్ళలో గొప్పవాళ్లు ఉండవచ్చు. మరల వీళ్ళ నుంచి nominate చేసేదానికి వీలులేకుండా చేసినారు. ఈ Academic council లో ప్రభుత్వానికి సంబంధించినటువంటి వాళ్లు తప్ప మిగతా వాళ్లు రావడానికి వీలులేకుండా చేసినారు. మరల ఒకసారి చదువుతాను. "one representative from each of the Sahitya Academy ." ఎవరైతే ఈ Sahitya Academy లో ఉన్నారో, వారిలో నుంచే ప్రభుత్వము nominate చేస్తుంది. అంటే ఇదివరకే ప్రభుత్వముచేత ఆ sahitya academy లోకి nominate చేయబడిన వాళ్ళే, ఈ ప్రభుత్వానికి సంబంధించిన వాళ్లే ఇందులోకి వస్తున్నారన్న మాట. ఈ Sahitya Academy లో 58, 60 మంది ఉన్నారు వీరుగాక మిగతా వారు, సాహిత్య నాటక రంగములో ఉత్తీర్ణులైనటువంటి వారు ఏమైనట్లు ? వారిని తీసుకువచ్చేదానికి వీలులేకుండా ఉన్నది అలాగే ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక academy లో ప్రభుత్వము ఎవరినైతే nominate చేసిందో వాళ్లనుంచే మరల తీసుకుంటున్నారు. ఎవరైతే సంగీత నాటక అకాడమీలో nominate చేయబడలేదో వారు కూడా ఇందులో రావడానికి వీలులేదు అంటే ఎంత గొప్పవారైనాసరే ప్రభుత్వము యొక్క దయాదాక్షిణ్యాల మీద ఆధారపడినవారు తప్ప మిగతావారు రావడానికి వీలులేదు. అలాగే Science Academy కూడా ఉన్నది ఈ విధంగా ప్రభుత్వము తను చెప్పుచేతలలో ఉన్నటువంటి వాళ్ళనే ఈ Senate గాని, Syndicate కు గాని పెట్టితాము చెప్పింది తప్ప మరొకటి జరగనివ్వకుండా చేసేదానికి గాను ప్రభుత్వము ఈ ఎత్తు ఎత్తింది అని చెప్పవలసివస్తుంది ఈ కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ సెనేట్‌గాని సిండికేట్‌గాని దేశంలో ఉన్న ప్రజలందరూ ఏ అభిప్రాయాన్ని కలిగియున్నారో ఆ అభిప్రాయాన్ని ప్రతిఘటించేట్లుగా, సరైన విద్యా విధానాన్ని తీసుకురావడానికి వీలులేని పరిస్థితులలో ఉన్నది రూలింగ్ పార్టీకి ప్రాతినిధ్యం యిస్తున్న ప్రభుత్వం ఇది. అటువంటి యీ ప్రభుత్వం కనుసన్నలలో యూనివర్శిటీస్ నడుపబోతున్నవి. కనుక యీ యూనివర్శిటీస్ స్వతంత్రప్రతిపత్తి పోయింది. ఆ విధంగా చేస్తే దేశంలో ఉన్న ప్రజలయొక్క ఆలోచనలుగాని, విద్యావేత్తలయొక్క ఆలోచనలు గాని, తక్కిన ఇంటెలిజెన్షియా యొక్క ఆలోచనలు గాని పరిగణింపబడతాయనేది ఏమాత్రం లేకుండా పోతోంది ఇది చాల డేంజరస్ ట్రెండ్ ప్రభుత్వం తన అధికారాన్ని విస్తృతపరచుకునే తత్త్వం మితిమీరిపోతోంది. దానిని తగ్గించడానికి సెలెక్టుకమిటీలో ప్రయత్నించాలి.

వైస్-చాన్సెలర్‌ను అప్పాయింట్ చేస్తామన్నారు. అయితే యిప్పుడున్న పద్ధతిమార్చడానికి కారణాలు చెప్పలేదు ఎక్స్‌పరిమెంట్ చేయబోతున్నామన్నారు. ఇప్పుడున్న పద్ధతిలో ఏమి చిక్కులు వచ్చాయి ? దానివలన విశ్వవిద్యాలయాలు సరిగా నడవడం లేదనుకున్నారా? అనుకున్నట్లయితే ఎవరినైనా

కమిటీగా వేసి పరిశీలించారా? వారిసలహా ననుసరించే యీ సవరణ చేస్తున్నారా? లేక మీరే అది సక్రమంగా నడవడం లేదని అనుకొని యీమార్పు చేస్తున్నారా? అప్పుడప్పుడు మీకు ఆలోచనలు వస్తుంటాయి అక్కడున్నవారు మీకు ఎదురు తిరుగుతున్నారని, చెప్పడంలేదని, వినడంలేదని ఆలోచనలు వస్తుంటాయి లేక మీకు యిష్టమువచ్చిన వారిని పెట్టడానికి వీలులేకుండా ఉన్నదని మీ మనస్సుకు తోచినపుడల్లా మారుస్తుంటే దానికి హద్దూపద్దూ ఉంటుందా అనేది ఆలోచించాలని కోరుతున్నాను ఆ పద్ధతిలో యిది మోటివేటెడ్ బిల్లు అని చెబుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, అసలు ఇప్పుడు మేము యీ బిల్లుమీద ఎవరికి చెప్పాలో తెలియదు ఈ సబ్జెక్టుకు సంబంధించిన మంత్రిగారు లేరు, వారు యింకొకరికి వప్పజెప్పారు, మళ్లీ వారు మరియొకరికి వప్పజెప్పారు ఇన్-చార్జి మినిస్టరు, ఎడ్యుకేషన్, ఉన్నప్పుడు మాట్లాడితే ఉపయోగం ఉంటుంది కాబట్టి క్షమించి నాకు మరోసారి టైము యివ్వాలని కోరుతున్నాను.

*Mr. Deputy Speaker* — It is your own thinking ఆ విధంగా ప్రత్యేకం ఒక మినిస్టరు ఉన్నప్పుడే మాట్లాడుతాము అంటే అది ఒక కొత్త కన్వెన్షన్ ఏర్పాటు చేసినట్లు అవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — మేము అడిగినవాటికి ఎక్స్‌ప్లెయిన్ చేసే మినిస్టరు లేకుండా ఉంటే ఎవరికి చెబుతాము?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — ఇంకొక మంత్రిగారు నోట్సు తీసుకుంటున్నారు ఇప్పుడు మీరు అడిగినవిధంగా అనుమతి యిస్తే అది కొత్త కన్వెన్షన్ అవుతుంది. అది సరైన పద్ధతికాదు చిక్కులు ఉండవచ్చును. ఇప్పుడు లా-మినిస్టరుగారు ఎవరైతే దీనిని పైలట్ చేస్తున్నారో వారు ఇక్కడ ఉండటం మంచిది కాని వారు ఏదో కారణంవల్ల లేరు ఇక్కడ ఇంకొక మంత్రిగారు నోట్సు తీసుకొంటున్నారు అక్కడ డిపార్టుమెంటువారు కూడ నోట్సు తీసుకుంటున్నారు తరువాత మీకు రిప్లయిరాకపోతే అడుగుటకు అవకాశము లున్నవికదా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— దానికి సంబంధించిన మంత్రిగారు లేకపోతే ఇప్పుడు మేము ఏవైతే ముఖ్యమైన ఇష్యూస్ గురించి చెబుతామో అవి గాలికి పోతాయి తరువాత చెబుతారంటే లాభంలేదు. ఆ మంత్రిగారు ఇప్పుడుంటే he will be in the grip of the subject. I have no other go except to keep mum rather than speak before another Minister who has nothing to do with Education.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — ఏమైనప్పటికి కొత్త కన్వెన్షన్ పెట్టడానికి ఇష్టం లేదు.

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు — ఆ మంత్రిగారు లేకపోతే చిక్కు లున్నాయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — చిక్కులుంటాయి, లేవనికాదు కాని ఇది కొత్త కన్వెన్షన్ అవుతుంది. ప్రత్యేకం ఆ మినిస్టరుగారుంటేనే మాట్లాడుతాను లేకపోతే లేదు అంటే అది కఠినమైన విషయం. ఇప్పుడొక మంత్రిగారున్నారు.

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు — ఇంకొకరున్నారంటే సరిపోదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — అదిసరైనదనడం లేదు కాని లేనిదానికి ఒక కొత్త కన్వెన్షన్ పెట్టుటసరైనది కాదు. దానికి సంబంధించిన మంత్రిగారుండటమే మంచిదే ఏదో కారణంనుంచి ఎవరికైనా అవకాశం యిచ్చి బయటికి పోతారు. There is noth'ng wr ng

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. — దీనికి సంబంధించిన మినిస్టరు లేకుండ నేను మాట్లాడి లాభంలేదు. It is just like address ng the walls and nothing else. Please excuse me; I cannot speak. If you can give me time after he c mes, I shall speak.

(*The Minister for anchayat Raj*) Dr. *M. N. L iksh unarsiah* — If a l members ay like that, what would happen to the business today

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — వారు బిజినెస్ అడ్వైజరీ కమిటీలో ఉండవచ్చు.

శ్రీ బి శ్రీరామమూర్తి (విజయనగరం) — గోపాలకృష్ణయ్య గారు రైజ్ చేసిన పాయింట్ ఏమయినది?

*Mr. Deputy Speaker* — If he does not want to speak, he will lose his opportunity to speak.

*Sri Vavilala Gopalakrishnayya* — I am thankful to th sympathy shown by the Hon Speaker, but who n am I to address?

Mr. Deputy Speaker — But the hon Minister is addressing the Houses It is not as though he is addressing the Minister

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— క్రిందటితడవ లైబ్రరీ బిల్లు తెచ్చినప్పుడు ఒక విషయంమీద పిన్ పాయింట్ చేసి అడిగినప్పుడు, లేదు-దానిలో వస్తుంది అన్నారు. There is a definite promise by the Minister who is in charge of education on that day. He said 'they will be Government servants'. When the rule was to be framed, they said, they would have it provided there. But now they say, a different thing. So, unless

the Minister who is actually incharge of it is here, he will be responsible Please excuse me. If you connot give me time later, I should feel I am unfortunate

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— టైము యివ్వకం యివ్వకుండావుండటం కాదు. తరువాత యీ కన్వెన్షన్ కోట్ చేస్తారు. ఇబ్బంది వుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎక్సెప్షనల్ గా ఇస్తే సరే.

Mr Deputy Speaker :— If the hon Member waits, it as an exceptional case, I will reconsider that.

శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ సవరణ చట్టమును సమర్థిస్తూ కొన్ని విషయాలమీద మాట్లాడదలచుకున్నాను కొంతమంది సభ్యులు కొన్ని సందేహాలు వెలిబుచ్చారు. ప్రజాస్వామ్యం దెబ్బ తిన్నదని, నిరంకుశత్వ పోకడలు పెరిగే ప్రమాదం వున్నదని ఇది మొదటినుంచి మనం అనుకున్న ఆశయాలకు అనుగుణంగా లేదని - అనేటటువంటి మాటలు వింటున్నాము ప్రజాస్వామ్య విధానంలో కొత్తగా వచ్చే వైస్ ఛాన్సలర్ అధికారంలోకి రావడం జరగుతుందని నేను చెప్పడానికి ప్రయత్నం చేయుటలేదు కాని ఎన్నికద్వారా రానంతమాత్రాన అపాయింట్ మెంట్ద్వారా వచ్చిన వైస్ ఛాన్సలర్ తన చిత్తం వచ్చినట్లు తన ఇషంవచ్చిన విధానంలో ముందుకు పోతాడనుకుంటే అదికూడ సాధ్యంకాదు ఎందుకంటే సెనేట్ ఉన్నది, సిండికేట్ ఉన్నది సెనేట్ ఎలెక్టెడ్ బాడీ అటువటి ఎలెక్టెడ్ బాడీయొక్క నిర్ణయాలను ధిక్కరించి నామినేట్ చేయుబడిన వైస్ ఛాన్సలర్ తను యధేచ్ఛగా వ్యవహరిస్తాడనుకొనుట సాధ్యమయే పనికాదు ముందుగా శ్రీకృషగారు మాట్లాడుతూ "మీరు నామినేట్ చేస్తే అసలు యీ డెమాక్రటిక్ బాడీస్ ఏమవుతాయి, వీటి తాలూకు ప్రయోజనం లేదు, వీటిని ఖాతరు చేయడనున్నది జరగదు" అన్నారు. నామినేట్ అయినంతమాత్రమున సెనేట్ ఏ తీర్మానం చేసినప్పటికి, దానితో నిమిత్తం లేదని, నాచిత్తంవచ్చినట్లు చేయడానికి నాకు అధికారం హక్కు ఉన్నదని ఎవరైనా వైస్ ఛాన్సలర్ అనుకొంటే, అది సరైన విధానంకాదు. సిండికేట్ చేసిన నిర్ణయానికి, తీర్పుగ వ్యతిరేకంగా వైస్ఛాన్సలర్ పోవటానికి ఏ రకమైన అవకాశంలేదు ఇవన్నీ డెమాక్రటిక్ బాడీస్ వీటిలో ఉన్నటువంటి రిప్రజెంటేషన్ పూర్వం ఉన్నదానికంటే మరికొంచెం పెంచటం జరిగింది. అందులో శాసన సభ్యుల ప్రాతినిధ్యం ఇదివరకు తక్కువ వున్నదని, ఇప్పుడు దానిని పెంచుకొన్నాము పట్టభద్రులనుండి ఎన్నుకోబడినవారి సంఖ్య పెంచటం బాగుంటుందని ఆ రకంగా చేయటం జరిగింది గ్రాడ్యుయేట్స్ ప్రాతినిధ్యం, శాసన సభ్యుల ప్రాతినిధ్యం పెంచుతూ, ఇన్విక్ట్ కాకుండా కేవలం కొంత మొత్తాన్ని ఉదారంగా దానం చేయటంద్వారా పదవిలోకి వచ్చిన సెనేటు సభ్యులను పూర్తిగా తగ్గించి

డబ్బుద్వారా పదవిని కొనటానికి వీల్లేనటువంటి పరిస్థితి ఏర్పడిన తరువాత, యీ సంస్థలలో ప్రజాస్వామిక విధానాలు, సూత్రాలు పూర్తిగా పాటించబడ్డాయని అనుకోవటంలో సందేహం లేదు అటువంటి సంస్థల తాలూకు నిర్ణయాలకి కట్టుబడి, వాటి తాలూకు తీర్పుకు బద్ధుడై—ఎవరు నామినేట్ అయినప్పటికీ—వైస్ ఛాన్సలర్ గా ఎన్నికైన వ్యక్తి పని చేయవలసివుంటుంది తప్ప, స్వతంత్రంగా పని చేయటానికి వీలులేదు నామినేట్ అయినప్పటికీ, పదవిలో ప్రవేశించినప్పుడు ప్రజాస్వామిక విధానం అనుసరించి పదవిలోకి వచ్చారని నేను చెప్పటానికి ప్రయత్నం చేయటంలేదు ఆ పదవి నిర్వహిస్తున్నప్పుడు, ఆ కార్యకలాపాలు నడిపిస్తున్నప్పుడు, ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణ్యంగా ఆ లక్షణాలకు పరిపడి నటువంటి సంస్థలు చేస్తున్నటువంటి నిర్ణయాలను అమలు జరపాలి ఇంకోరకంగా అతడు వెళ్ళటానికి వీలులేదు అన్న విషయాన్ని యీ సందర్భంలో తమ దృష్టికి తెస్తున్నాను యూనివర్సిటీస్ కు సంబంధించినంతవరకు ఆటానమీ కావాలన్నాము. గవర్నర్ నామినేట్ చేసినంతమాత్రమున అటానమీ ఏమవుతుంది? దీనికి స్వతంత్ర ప్రతిపత్తి పోతుందేమో, అటువంటి పరిస్థితి వస్తుందేమో, ఆ పరిస్థితి రానివ్వోచు, అనేటటువంటి అనుమానం కొందరు సభ్యులు తెలియపర్చటం జరిగింది. ఆ అటానమీ అన్నది ఆ సంస్థయొక్క కార్యకలాపములు నిర్వహించేందుకు అనుసరిస్తున్నటువంటి ఒక విశాలమైన, ఒక విస్తృతమైన ప్రాతిపదికమీద నిర్వహిస్తున్నటువంటి ఒక విధానం అవుతుంది ఒక వైస్ ఛాన్సలర్ నామినేట్ అయిన తమాత్రమున యూనివర్సిటీ మొత్తం సంస్థ అంతటికీ ఏ అటానమీ అయితే ఉన్నదో అది లేకుండా అతడు చేయలేడు నిజంగా అటువంటి అటానమీ ఉన్నట్టయితే అది పోగొట్టటం కష్టం. లేకపోతే అది తేవటం కష్టము అటానమీ అన్నది ఒక విశాలమైన విషయం అవుతుంది అది తాత్విక దృక్పధానికి సంబంధించిన విధానం అవుతుంది అది ప్రభుత్వం అంగీకరించినటువంటి విషయము. యూనివర్సిటీకి అటువంటి విధానం వున్నదని, ఆ యూనివర్సిటీని అటానమస్ సంస్థగా చూడాలని ప్రభుత్వం కోరుతున్నది ఆ అటానమీకి భంగం కలుగుతుందని మనం అనుకోవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను కేవలం నామినేషన్ద్వారా కొంతమంది ఉద్యోగస్తులను, అధికారులను పదవులలో పెట్టి, అటానమస్ బాడీస్ మనం క్రియేట్ చేసినప్పుడు ఆ సంస్థలతాలూకు కార్యకలాపాలు అసెంబ్లీ చర్చించటానికి ప్రయత్నం చేస్తే - అటువంటి అవకాశం లేదని చెప్పినప్పుడు, ఇది బాగా లేదని మనమే అన్నటువంటి పరిస్థితి నేను మనవిచేస్తున్నాను. కాబట్టి, ఒకరిని నామినేట్ చేసినంతమాత్రమున, ఎవరినైనా ఒక పదవిలో పెట్టినంతమాత్రమున ఆ సంస్థకు ఏ అటానమీ అయితే మనం యిచ్చామో, ఆ అటానమీ పోయిందని మనం ఏ రకంగా అంటాము? ఏ రకంగానూ అనటానికి వీల్లేని పరిస్థితి ఉన్నది అటానమీ విద్యాసంస్థలకు, యూనివర్సిటీకి ఉండాలని, విశ్వవిద్యాలయాలకు విధిగా యీ సూత్రము వర్తించాలని అందరూ కోరుతున్నదే. అందరూ అంగీకరించినదే.

అనుభవంలో యూనివర్సిటీలో ప్రవేశించిన తరువాత వివిధ స్థాయిల్లో మన అందరికి అనిపించింది ఏమిటంటే, ప్రభుత్వం ఇట్లాంటి పరిస్థితులలో జోక్యం చేసుకొంటే బాగుండేది, ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వ ప్రమేయం ఉండటం తప్పనిసరిగా అవసరము ఇది లేకపోతే అసలు వ్యవహారము చక్కబడటం కష్టము - అని యీ సభలోని ప్రతిపక్ష సభ్యులకు, ప్రభుత్వపక్ష సభ్యులకు చాలామందికి ఈ అభిప్రాయం ఉంటూ వచ్చింది. ఏదో ఒక గీతగీసి, ఒక హద్దుపెట్టి ఇది అటానమస్‌కు మంచి కలిగించేచర్య. ఇది అటానమస్‌కు భంగం కలిగించేచర్య, ఇది అటానమీని కాపాడే చర్య అని యీ విధంగా విభజించటం అన్నది సాధ్యమయ్యే పని కాదు. మన అనుభవం ద్వారా, ప్రతినిత్యం మనం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేస్తున్న ప్రయత్నాలలో వీటి ద్వారా మనం సాధించినటువంటి అనుభవాలు వీటిద్వారా మాత్రమే మనం కొన్ని పనులు చేయగలుగుతాము తప్ప, లేకపోతే సాధ్యం కాదని రుజువుఅయినది ప్రతిపక్షంలో ఉన్న పెద్దలు పదేపదే అనేక సందర్భాలలో యూనివర్శిటీ వ్యవహారాలలో ప్రభుత్వం ఇంతకు మించిన ప్రమేయం కల్పించుకోవాలని చెప్పినకారణంగా నేను చెబుతున్నటువంటి విషయం ఇది. అటానమస్ పనికిరాదని ఏ ఒక్కరూ అనటంలేదు అటానమస్ కావాలని అందరూ కోరుతున్నారు ఈ అటానమీని సంరక్షించటానికి ప్రతి ఒక్కరు పనిచేయాలని మాత్రమే చెబుతున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ — నిజానికి వైస్‌ఛాన్సలర్ ఎలక్ట్ అయి ఉంటే ప్రభుత్వాన్ని అడిగేపనిలేదు అది సెనేటు చూసుకొనేది కాని వైస్‌ఛాన్సలర్ ఛాన్సలర్ చేత ఎపాయింట్ కాబడినవాడు. ఛాన్సలర్ ఎపాయింట్ చేశాడంటే అందులో గవర్నమెంట్ హాండ్ ఉంది. అందుచేత గవర్నమెంట్ జోక్యం పుచ్చుకోవలసివచ్చింది కాబట్టి గవర్నమెంటు జోక్యం పుచ్చుకోవాలని అడిగాము

శ్రీ బి. శ్రీరామమూర్తి — వారు ఎలక్ట్‌అయిఉంటే, మీరు(ప్రతిపక్షం) ఏమిచేసి ఉండేవారు కాదో— అది చెబుతున్నారు. నేను మీరు ఏమి చేశారో దానిని గురించి మాట్లాడుతున్నాను మీరు ఏమిచేసి ఉండేవారు కాదో నేను ఊహించి దానిని గురించి మాట్లాడటానికి నేను ప్రయత్నించటంలేదు. ఊహించటంలో నాకన్నా ప్రతిపక్షనాయకులకు హెచ్చు సామర్థ్యం ఉంది అది నేను కాదనటానికి ప్రయత్నించటంలేదు కొన్ని ఫేక్ట్స్‌మీద ఆధారపడి ముందుకు పోవాలి. ఈరోజు అటానమీ కావాలని కోరుకున్నటువంటి సభ్యులతో కూడిన సభ ఇది. ఇందులో తేడా ఏమీలేదు వైస్‌ఛాన్సలర్ నామినేషన్ పద్ధతి వచ్చినంతమాత్రమున యూనివర్శిటీ అటానమీకి భంగం కలిగిందనికాని, ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణ్యంగా యూనివర్శిటీ కార్యకలాపాలు నిర్వహించబడవనికాని అనుమానపడవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను. రాజగోపాలనాయుడుగారు ఇప్పుడు యీ మార్పు ఎందుకు తీసుకువచ్చారని

అడిగారు అది సమంజసమైన ప్రశ్న. దీనిమీద ఆలోచన దేశంలో ఏరకంగా ప్రారంభమైనది? ఎంతకాలంగా దీనిమీద రణగొణధ్వని జరుగుతున్నది? దీనిపైన రకరకాల అభిప్రాయాలు అన్ని రంగాలనుండి, అన్ని కోణాలనుండి ఏరకంగా వస్తున్నాయి? అది అందరికీ తెలిసిన విషయమే అదీ చరిత్ర దీనిని గురించి పునరాలోచన జరపటానికి కారణం యీ రకంగా కలిగింది తప్ప, ప్రతినిత్యం యూనివర్శిటీలో ఉన్నటువంటి విధానాన్ని ప్రభుత్వం మార్పు చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నటువంటి మార్పు తప్ప ఇంకోటి కాదని, స్టెబిలిటీ అన్నది లేకుండా చేస్తున్నటువంటి పద్ధతికి ఇది తార్కాణమని అనుకోవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను మార్పు కావాలని కోరుకొంటున్నాము ఇటు స్టెబిలిటీ కావాలని కూడ కోరుకొంటున్నాము మార్పుకు అనుగుణ్యంగా, కాలానికి అనుగుణ్యంగా, ప్రజాభిప్రాయానికి అనుగుణ్యంగా మనం నిర్మించబోతున్నటువంటి సంస్థలు సమాజం తాలూకు స్వరూపమునకు అనుగుణ్యంగా మనం కొన్ని మార్పులు తీసుకురావాలి అదేరకంగా స్టెబిలిటీని కూడ మనం మెయిన్‌టెయిన్ చేయకపోతే దానితాలుకు ప్రయోజన ఫలితం మనకు పూర్తిగా దక్కకుండా పోతుంది. ఈ రిక్వయిర్‌మెంట్స్ ఆఫ్ చేంజ్, యీ నీడ్ ఫర్ స్టెబిలిటీ— యీ రెండింటినీ కంబైన్‌చేసుకొంటూ ప్రభుత్వం ముందుకు పోవలసిన అవసరం ఉంది. దానికి అనుగుణ్యమైన విధానం మాత్రమే ఇది అవుతుందని నేను అనుకుంటున్నాను ఇది ఐడియల్ పొజిషన్ ఎన్నికలు కాకుండా ఇంకోరకంగా చేసినటువంటి పని ఎన్నికలకంటే మించిన పని అవుతుందని నేను అనటానికి ప్రయత్నం చేయటంలేదు. ఇదివరకు ఉన్నటువంటి విధానంకన్నా డెఫినిట్‌గా ఇది మంచిది ఎవరో ఒకరి బాధ్యత ఉంటుంది. ఛాన్సలర్‌కు సంబంధించిన మేరకు ఇంకో విషయం కూడ మనం అనుకోవాలి ప్రస్తుత మన చట్టం ప్రకారం గవర్నర్ మాత్రమే ఛాన్సలర్ అవుతున్న పరిస్థితి ఉంది. అయితే శ్రీ కృష్ణగారు చెప్పినట్లు మనం ఊహించినట్లయితే— గవర్నరే కాకుండా ఇంకా ఎవరైనా ఛాన్సలర్ అయ్యే అవకాశం ఉంది. యూనివర్శిటీకి సంబంధించినటువంటి ఒక ఉన్నత అధికారి ఛాన్సలర్ అవుతారు ఇప్పుడు గవర్నమెంట్‌తో ఛాన్సలర్‌కు సంబంధం లేకపోవచ్చును ఆ రకంగా జరిగితే, అప్పుడు మనకు అభ్యంతరం లేదని అంటామా? ఛాన్సలర్ గవర్నర్ ఉంటారు కాబట్టి, (గవర్నర్ అనుకొన్నప్పుడు కొంతమంది మంత్రులు ఉన్నారు కాబట్టి) మంత్రులు మాటలుబట్టి గవర్నర్ వ్యవహరిస్తారనో, ఛాన్సలర్ చేసే నిర్ణయాలు మంత్రులు, గవర్నమెంట్ చేసే నిర్ణయాలనో చెప్పి, ఈక్వేషన్ చూపించి ఆ రకంగా చెప్పే ప్రయత్నం చేయవచ్చును. ఇది విశాలంగా ఉన్నటువంటి మన ప్రాంతానికి సంబంధించినదనో, రాష్ట్రానికి సంబంధించినదనో కాదు దేశం మొత్తానికి సంబంధించినటువంటి విషయం అన్ని యూనివర్శిటీలకు సంబంధించిన విషయం కేంద్ర ప్రభుత్వం ఒక model Act తయారుచేసి

ఏ పద్ధతిలో Vice-chancellor అధికారంలోకివస్తే బాగా ఉంటుందని, నిర్ణయం చేసి కొన్ని సూచనలు చేశారు. అందుచేత యిది మనకు మాత్రమే సంబంధించినదని అనుకోవద్దు. Vice chancellor చేస్తున్నటువంటి నిర్ణయం - కేవలం ప్రభుత్వంలో అధికారంలో ఉన్నటువంటి మంత్రులకు బాధ్యత వహిస్తున్నటువంటి మనిషిగా మాత్రమే తానుచేసే నిర్ణయం అవాలని, ఆ రకంగా ఆయన వ్యవహరిస్తారని మనం అనుకోవడం ఏ రకంగాను సబబు కాదని నేను అంటున్నాను. ఆ రకంగా చేయకూడదని, చేయరని ఆశించినందువల్ల ఈ మాట అనవలసి వస్తున్నది. Chancellor గా యూనివర్శిటీకి సంబంధించినటువంటి ఒక పెద్ద అధికారిగా మాత్రమే తాను నిర్ణయం చేయాలి తప్ప కేవలం మంత్రాంగంలో ఉన్నటువంటి పెద్దల వాలుకు మాటను ప్రాతిపదికగా తీసుకొని అతను చేయాలనేటటువంటి నిబంధన యిక్కడ లేదు కాబట్టి ఆ రకంగా స్వతంత్రంగా వ్యవహరించడానికి అవకాశం ఉన్నదని నేను యిప్పుడు మనవి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఎవరి వాలుకు అభిప్రాయం తీసుకోవాలి, ఎవరి వాలూకు opinion ను తాను సేకరించాలి అనే విషయాలు ఎప్పుడూ ఉండనే ఉంటాయి. అన్ని అభిప్రాయాలు తీసుకొని, ఒక విద్యావేత్తను, సమర్థుడిని, అనుభవజ్ఞుడిని పెద్దలను మాత్రమే appoint చేసినప్పుడు ఈ రకమైన యిబ్బంది ఉండదని, అపవాదు ఉండదని నేను ఈ సందర్భంలో మనవి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఒక్కమాటమాత్రం నేను మనవిచేయాలి. ఎన్నికల విధానం అనేటప్పటికి ఒక్కమాట శ్రీకృష్ణగారు చెప్పి ఉంటే బాగా ఉండేదేమోనని నాకు అనిపించింది. సెనేటుకు సంబంధించిన మేరకు, graduates నుంచి

యిప్పుడు జరుగుతున్న పద్ధతి ఏమిటి? Ballot papers post లో పంపిస్తారు. ఎవరైతే candidate ఎన్నికలలో పోటీచేయదలచుకుంటారో అతనికి ఒక కారు ఉండాలి. జేబులో పిక్కబలం ఉండాలి. డబ్బు ఉంటుంది. చుట్టూ తిరుగుతాడు. పదిమంది పెద్దలను పట్టుకుంటాడు. ఎవరిద్వారా ఎవరిదగ్గరకు పోతే బాగా ఉంటుందో తెలుసుకుంటాడు. మొత్తం అన్నీ సేకరించి ఒక్కమారు యూనివర్శిటీ ఆఫీసులో యిచ్చేటట్లయితే సరిపోతుంది. ఇంతే కాదు. ఇందులో కొన్ని బేరాలు, లాలూచీలు. రెండో vote ఫలానా వాడికి యిస్తే మొదటి vote ఫలానా వాడికి యివ్వాలనీ, వీటన్నిటికీ కలిసి ఒకగుత్త అధికారి మొత్తం అన్నీ చేతులలో పెట్టుకొని ప్రక్కవాడితో మాట్లాడుకొని నిర్ణయానికి రావడం జరుగుతోంది. ఇది ఎన్నిక కాదని అంటామా? ఇదీ ఎన్నికే. కాని దీనివల్ల జరుగుతున్నటువంటి ప్రయోజనాలు ఏమిటి? ఎన్నిక అని పేరుపెడితే సంతృప్తి ఉంటుంది అనుకునేటట్లయితే మనకు అభ్యంతరం లేదు. ఎన్నిక అనే పద్ధతి ఉన్నదని, ఈ రకమైన పద్ధతి జరిపించేదానికన్న ఎన్నిక అనే సూత్రం పాటించారా లేదా అనేదానితో నాకు నిమిత్తం లేదు, చేసే నిర్ణయం సరైనది అయితే బాగా ఉంటుంది. సరైనటువంటి ఫలితాన్ని ప్రజలకు అందిస్తే బాగా

ఉంటుంది మన యూనివర్శిటీ ఎటువంటి లక్ష్యంతో ఎటువంటి లక్షణాలతో విలసిల్లాలనీ, బాగుపడాలనీ అనుకొన్నామో ఆ రకమైన పద్ధతిలో అది ముందుకు వచ్చేటట్లు చేస్తే బాగా ఉంటుందని మాత్రమే ఈ సందర్భంలో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను ఇతర విషయాలు దీనికి సంబంధం లేదు కాబట్టి ఇంతకు మించి నేను చెప్పడానికి ప్రయత్నం చేయడం లేదు. శెలవు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ముఖ్య విషయాలు వచ్చినప్పుడు మంత్రులు లేకపోయినట్లయితే మేము చాల యిబ్బంది పడతాము. అది మీ notice కు తీసుకురావాలి. ఇప్పుడు మనం విద్యా విధానాన్ని గురించి administration కు సంబంధించిన మార్పులు తేవాలని ప్రయత్నిస్తున్నాము అసలు విద్యావిధానం ఏ స్థితిలో ఉన్నది. దానికి తగినటువంటి administrative machinery ఎలా ఉంటుంది అనేది ప్రధానం 16 లక్షల మంది విద్యార్థులను 3rd five year plan లో అక్షరాస్యులను చేయాలి అనుకొనీ 7 లక్షలకన్న చేయలేకపోయాము అనీ క్రింది విద్యావిధానంలో అనుకొన్నాము. University స్థాయికి వచ్చేటప్పటికి మనం వేసుకున్నటువంటి targets కు యిప్పుడు చేరలేము. Central Government ఉన్నత విద్యను తాము తీసుకుంటామని సప్రూ కమిటీని వేశారు. ముఖ్యమంత్రి, విద్యామంత్రిగా ఉన్నటువంటి బ్రహ్మానందరెడ్డిగారు తీసుకోడానికి ఒప్పుకోము అంటున్నారు. బాగానే ఉన్నది. Central Government ఒత్తిడి చేసి తీసుకుంటారు అంటే—అట్లాంటిది ఎప్పుడూ జరగదు అని చెప్పారు కాని నిన్న Council లో పెట్టిన papers ప్రకారంగా ఆంధ్రపత్రికలో వచ్చిన news వింటే—Higher Education Centre తీసుకోడానికి ఒప్పుకున్నాము అన్నారు. Wrong information అయితే, ఒప్పుకోలేదు అంటే చాల సంతోషిస్తాము. Central Government, వారు higher education మేము తీసుకుంటాము Concurrent Subjects లోకి అని చెపుతున్నారు. దానిమీద మన ప్రభుత్వంయొక్క అభిప్రాయం ఏమిటీ అని అడుగుతున్నాను Latest గా వచ్చినది ఆ issue అందువల్ల గవర్నమెంటు తీసుకుంటానన్నదా, తీసుకోనన్నదా ? అది తేలితే దానినిబట్టి దీనికి కావలసిన mental make-up చేసుకోడానికి వీలు అవుతుంది. ఇవ్వాళ ఆంధ్రపత్రికలో—మొన్న Council లో ఒక paper పెట్టారని, దానిలో సప్రూ కమిటీ రిపోర్టులో ఉన్న సూచనలు యిస్తూ, దానికి గవర్నమెంటుకూడ అంగీకరిస్తూ ఉన్నదని ఉన్నది. అది తప్పు అంటే నాకు అభ్యంతరం లేదు. ఇదివరకు మేము ఒప్పుకోము అని చెప్పారు Education లో concurrent subject చేయడానికి మేము ఒప్పుకోము అని యిక్కడ చెప్పారు అది జ్ఞాపకం ఉన్నది అనుకుంటాను. దానిమీద ప్రభుత్వానికి ఏమైన అభిప్రాయం ఉంటే చెప్పండి. వారు దానిమీద అట్లాంటి అభిప్రాయం లేదు అంటే నేను ఆవైపునుంచి argument ప్రారంభిస్తాను. లేకపోతే అనవసరంగా time waste చేయడం ఎందుకు ? Central Government

తీసుకోకూడదు అనే point నేను చెప్పవలసిన అవసరం లేదు Government is in agreement with me అది ఏమైన చెప్పగలరా ?

శ్రీ పి వి నరసింహారావు — ఇప్పుడే చెపుతాను It is said to be declared by the Chief Minister in the other House. Now I understand that we have not agreed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — విద్యావిధానంలో State level లో మనం చేసెది ఎంత ? Central level లో చేసేది ఎంత? అన్నీ కూడ తనే తయారు చేసుకుంటే బాగా ఉంటుందనే అభిప్రాయం Centre కు వస్తున్నది దానిని ఈ ప్రభుత్వం వ్యతిరేకించినందుకు అభినందిస్తున్నాను ఆ stand చివరివరకు ఉండా లని చెపుతున్నాను నేను ఆ మాట ఎందుకు చెపుతున్నాను అంటే—వాళ్ళు ఒక set up, ఒక pattern, ఒక Model Act తయారుచేసి అందరికీ పంపిస్తున్నారు. దానిని అవలంభిద్దాము అనే మనోతత్వం ఉండేటట్లయితే దాదాపు concurrent subject indirect గా మనం ఒప్పుకున్నట్లు అవుతుంది తప్పితే యింకోవిధం కాదు ఏ State కు కావలసిన పద్ధతిలో వాళ్ళు Act చేసుకొనే education autonomy వారికి ఉండాలి Universities ను తలచుకొన్నప్పుడు ప్రభుత్వానికి, opposition కు ఒక అభిప్రాయబేధం ఉన్నది ఆంధ్ర స్టేట్ లో మొట్టమొదట వేంకటేశ్వర యూనివర్శిటీ ఏర్పడ్డప్పుడు వీళ్ళందరూ ఒక అభిప్రాయం చెప్పారు గవర్నరును ఎందుకు పెడతారు, Chief Justice ను Chancellor గా పెట్టరాదా అని అప్పుడు వారికి బలం లేకపోయింది అప్పుడు ఉన్నటువంటి అస్తోహిస్తో సమస్యలో చివరకు High Court Judge ని వేంకటేశ్వర యూనివర్శిటీకి Vice-Chancellor గా అంగీకరించారు శాసనం అంగీకరించింది. వెంటనే వారికి బలం రాగానే తీసివేశారు గవర్నరు సమస్య వచ్చేటప్పటికల్లా ఏమి అంటున్నారు అంటే—ఎవరు ఉన్నా ఒకటే గదా! అందువల్ల గవర్నరును ఉంచుతున్నాము అంటున్నారు గవర్నరుకు అసలు స్వంత power అంటూ లేదు. Either he has to act according to the advice of the Ministers or he will have to act according to the directions of the Rashtrapathi ఈ రెండు కాకుండా ఆయనకు power లేదు ఇవి clear. కావాలంటే Central Government కు వ్రాసి కనుక్కోండి. గవర్నరుకు ఉండే power అంతే. ఇంకొకటికూడ తెలుసు. గవర్నరుకు, మినిస్ట్రీకి అభిప్రాయభేదం వచ్చేటట్లయితే—మినిస్ట్రీ ఈ గవర్నరు మాకు అక్కరలేదు అంటే immediate గా Block Development Officer ను తీసివేసినట్లు తీసివేయునప్పటికి—within short while he will be transferred No question about it. ఒకమారు జరిగిందికూడ. ఆ details లోకి పోను. 1930 వ సంవత్సరంలో వల్లభభాయ్ పటేల్ కు, Central Government కు వచ్చిన తగాదాలో వల్లభభాయ్ పటేల్ చెప్పాడు. మాకు absolute అధికారం ఉన్నదని ఒప్పుకుంటేనే మేము ఈ

provincial administration తీసుకుంటాము. లేకపోతే మేము చెప్పిన resignation కు stand అవుతాము అన్నారు అప్పుడు చివరకు రాజీపడి, చట్టం ప్రకారంగా రాష్ట్రమంత్రులకు సంపూర్ణ అధికారం ఉన్నది, గవర్నరు interfere కాడు, వీళ్ళ advice మీదనే జరుగుతుంది అని చెప్పారు. ఆ precedent, ఆ Act, ఆ పద్ధతే యిప్పటికీ కూడ నడుస్తున్నదనేది మరచిపోకూడదు. గవర్నరు వేరు గవర్నమెంటు వేరు అనేది లేదు. ఇవ్వాళ గవర్నరును మేము ఊరికే పెట్టాము అంటున్నారు. క్రిందటి తడవకూడ ఆంధ్ర యూనివర్శిటీ Vice chancellor ను appoint చేసినప్పుడు ఒక serious issue వచ్చినది గవర్నరు ఎవరినైనా advise అడిగాడా లేదా అని. ఈ advice Education Minister పట్టాభిరామారావుగారిది అని చెప్పారు. గవర్నరు ఎవరినైతే advise చేశాడో దానిని ఆయన చేయాల్సిన అవసరం ఉన్నది. There is no other alternative అయితే గవర్నరు ఎక్కడనుంచి వచ్చారు. Governor is appointed by the Rastrapathi రాష్ట్రపతికి యిచ్చినటువంటి అధికారం ఏమిటి? ఎప్పుడైతే యిక్కడ constitution break అవుతుందో అప్పుడు Rashtrapathi takesthe whole power ఆ రాష్ట్రపతి ప్రతినిధిగా గవర్నరు వస్తాడు గాని అతను గవర్నరుగా ఉండడు. కనుక రెండే పద్ధతులు. అందుకని దానిని re-emphasise చేస్తున్నాను. అతనికి power ఎక్కడనుంచి వస్తుంది అంటే—either by the advice of the elected. representatives or by the advice of the Rashtrapathi నడుంగా ఆయనకు function లేదు. ఆయన చేయవచ్చునని చెప్తున్నారు అది unconstitutional ఆయన చేయడు. ఆయనను అని లాభం లేదు. అదిమాత్రం clear position యూనివర్శిటీస్ గురించి యిప్పటికే ఎన్నో కమిటీలు వచ్చినాయి ఎన్నో అభిప్రాయాలు వచ్చినాయి ఆ అభిప్రాయాలు ఎంత మనం అమలుజరపడానికి ప్రయత్నించాము. Universities Act మార్పు చేసినప్పుడు, యూనిఫార్మిటీకోసం తీసుకు వస్తున్నాము అన్నారు మూడు యూనివర్శిటీలకు యూనిఫార్మిటీ ఏమిటి? దేనికి అది ఒక functioning ఉండకూడదా? అంటే— కాదు, అంతా uniformity గా ఉండాలి అన్నారు. ఆ Act తీసుకు వచ్చి నప్పుడు మూడు సంవత్సరాలది ౫ సంవత్సరములు చేస్తున్నాము అన్నారు. ఇంక, మూడు సంవత్సరాలను అయిదు సంవత్సరాలు అన్నారు. ఇక్కడ అసెంబ్లీకికూడా అయిదు సంవత్సరాలు చేశాము కాబట్టి, అక్కడకూడా అయిదు సంవత్సరాలుంటే బాగుంటుంది కనుక చేశాము అన్నారు. అది అట్లా అయినది. రెండవది, నామినేషన్ ఎవరు చేస్తారు? దానికి, మేము పానల్ ప్రకారం చేస్తాము. ఢిల్లీ యూనివర్శిటీలో అమోఘంగా జరిగింది అందువలన యిక్కడ కూడా చేస్తాం అన్నారు. దానిని అప్పుడు ఆపోజ్ చేస్తే, యిది పరమ పవిత్ర మైనది కాబట్టి చేశాము అన్నారు. సరే, ఆ తరువాత, ఆ విధంగా ఎపా

యింట్ చేయడంలో చాలా గొడవలు వచ్చాయి. మేము అప్పుడు అడిగాము, శాసనసభకు యింకా ఎక్కువ రిప్రజెంటేషన్ యివ్వాలి అని దానికి, అదేమిటి వారు అక్కడకుపోయి కూర్చుంటే యిక్కడ అడ్మినిస్ట్రేషన్ ఎలా జరుగుతుంది అంతేగాక, వీలయినంతవరకు ఆ పరిపాలనలో అసెంబ్లీ మెంబర్సు, పార్లమెంటు మెంబర్సు జోక్యం కలిగించుకోకుండా వుంటే బాగుంటుంది కాబట్టి ఆ విధంగా చేస్తున్నామన్నారు అది యివాళ మార్చుకున్నారు, సంతోషం. మార్చుకోవడం మంచిదే, అయితే అది మంచికొరకు జరిగిందా. చెడుకొరకు జరిగిందా అనేదే క్వొశ్చన్. ఇందాక ఒక మిత్రుడు చెప్పాడు ఇంకా ఈస్టిండియా కంపెనీ పద్ధతిలో ఆలోచిస్తున్నామని ఈస్టిండియా కంపెనీ పద్ధతిలో ఆలోచించడం కాదు, అమలు జరుపుతున్నాము. ఇవాళవున్న ఎడ్యుకేషనల్ పాటరన్ అంతా అప్పటి నుంచీ వచ్చిందేతప్ప కొత్తదేమీ రావడంలేదు. అందువలన, దురదృష్టమేమంటే, అన్ ఎంప్లాయ్‌మెంటు ఎక్కువ అయిపోతున్నది. దానిని గూర్చి మాత్రం ప్రభుత్వం ఆలోచించడంలేదు రోజుకు ఒక కమిటీ రిపోర్టు వస్తుంది. ఉదాహరణకు, ఇందాక, చలపతిరావుగారు ఒక రిపోర్టునుండి చదివారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ .—ఎవరో చెప్పడం కాదు, ఒక పానరబుల్ మెంబర్ చెప్పాడు అని చెప్పండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —పేరు జ్ఞాపకం లేకపోవడంవలన అలా చెప్పాను పోనీ, ఒక పానరబుల్ మెంబర్ ఆఫ్ దిస్ హౌస్ చెప్పాడు; అని అంటాను. అందువలన నేను చెప్పేది ఏమిటంటే—యిదివరకు అనేక కమిటీలు వచ్చాయి. వాటిని గూర్చి చూద్దాం ఇందాక ముఖ్యమంత్రిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. రామస్వామి కమిటీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి కొన్ని సూచనలు చేసింది అన్నారు వారు ఏమన్నారంటే ఈ విద్యావిధానమంతా గవర్నమెంటు ఉద్యోగులుగా చేయడానికి మాత్రం ఉపయోగ పడుతుంది, అన్నారు. యస్ యస్ యల్.సి పాసయి వచ్చినతరువాత రావలసిందే గాని, డైరెక్టుగా యింకొక వైపునుండి రాకూడదు అన్నారు సైన్సు వైపు ఎడ్యుకేషన్ ఎక్కువ డెవలప్ కావడంలేదు కబట్టి, సైన్సు డెవలప్ కావాలి అన్నారు. ఇది యిట్లా వుండగా, అమెరికా నుండి ఒకరు వచ్చి జనరల్ ఎడ్యుకేషన్ తగ్గి పోతున్నది అందువలన సైన్సు వుంటే దానికి ఆర్ట్సు కలపండి, ఆర్ట్సు వుంటే దానికి సైన్సు కలపండి అది జనరల్ ఎడ్యుకేషన్ అవుతుంది అన్నారు. ఇవన్నీ అయిపోయిన తరువాత, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సెస్ సంగతి ఏమిటీ అనే సమస్య వచ్చింది. కొటారి గారిని అపాయింట్ చేస్తే వారు ఒక సూచనచేశారు. ఇండియాలో యూనివర్శిటీస్ తక్కువగా వున్నవి కాబట్టి ఫెడరల్ యూనివర్శిటీ ఏర్పాటు చేయమన్నారాయన. ఫెడరల్ యూనివర్సిటీ అంటే ఏమిటి? వారికి ఇన్‌స్టిట్యూషన్ వుండదు; పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సెస్ వారు కండక్టు చేస్తారు.

గ్రాడ్యుయేట్ కోర్సులున్న యూనివర్సిటీలను ఎఫిలియేట్ చేసుకుని వెళుతూ వుంటారు. దానికి వారు యిచ్చిన మొదటి సలహా ఏమిటా? హైదరాబాద్‌లో ఫెడరల్ యూనివర్సిటీ చేయమన్నారు. మనం ఒప్పుకోలేదు బెంగుళూరులో వారు ఫెడరల్ యూనివర్సిటీ చేశారు. అదనంగా యూనివర్సిటీలను అక్కడక్కడా పెట్టండి ఆ విధంగా కొంత సర్దుబాటు చేయవచ్చు అన్నారు, ఆ రిపోర్టు రాకముందు. వచ్చిన తరువాత కూడా మనం ఆంధ్ర యూనివర్సిటీలో చూస్తున్నాం. ఆ తరువాత అదనంగా మరొక యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సెస్ కొరకు కావాలి అన్నారు, అగ్రికల్చర్ యూనివర్సిటీ కాక. దానికి, 'ఇప్పుడెందుకు లెండి మరొక యూనివర్సిటీలో ఫంక్షన్ చేస్తున్నాంగదా, తరువాత పెద్ద యూనివర్సిటీ ఒకటి పెట్టబోతున్నాం' అన్నారు. ఈ విధంగా మరొక యూనివర్సిటీ పెట్టండి అంటే యివ్వడెందుకు లెండి అంటున్నారు ఆ తరువాత ఛాగ్లాగారు వచ్చారు. ఛాగ్లాగారు వచ్చిన తరువాత, పూనాలో ఆలిండియా ఎడ్యుకేషనిస్టుల కాన్ఫరెన్స్ జరిగింది. ఎడ్యుకేషనిస్టులు అందరూ కలిసినప్పుడు ఏమన్నారు? కొత్తగా యూనివర్సిటీస్ అక్కర లేదు, వున్న యూనివర్సిటీస్‌లోనే ఉద్యోగాలకు పోయేవారు ఎక్కువ అయిపోతున్నారు. కాబట్టి అడ్మిషన్స్ రెస్ట్రిక్ట్ చేయండి, ఎక్కువగా సైన్స్‌కు అవకాశం యివ్వండి బాగుంటుంది అన్నారు. ఇంక పోస్టుగ్రాడ్యుయేట్స్ కోర్సులకు సంబంధించి ఏర్పాటు చేయండి అంటే యూనివర్సిటీ గవర్నమెంటు పర్మిషన్ రావాలి అంటుంది యునివర్సిటీ వారు పెట్టుకుంటే మాకు అభ్యంతరం లేదు అంటుంది గవర్నమెంటు ఇది ఎకడమిక్ కొశ్చెన్. గవర్నమెంటు ఇంటర్‌ఫియరెన్స్ ఎక్కడ వస్తున్నదనే విషయానికి సంబంధించి నేను దానికి ఒక బేస్‌గా యిదంతా చెబుతున్నాను ఇప్పుడు మనకు మూడు యూనివర్సిటీలున్నాయి. ఈ మూడు యూనివర్సిటీలు ఒక పద్ధతిలో నడుస్తున్నవి ఇక్కడ ఎకడమిక్ కౌన్సిల్, సెనేట్, సిండికేట్ ఉన్నాయి ఈ సిండికేట్‌లో ఎవరెవరు ఎపాయింట్ కావాలి అనే విషయంలో వైస్‌చాన్సలర్ చేసేవి కొన్ని వున్నవి తరువాత, సెనేట్‌లో యూనివర్సిటీలోవున్న ప్రొఫెసర్స్ అంతా-రీడర్స్ కాదు-ఎక్స్ అఫిషియో మెంబర్సు అవుతారు అన్నారు ఆ రకంగా విధిగా సెనేట్‌లో ప్రొఫెసర్ అంతా మెంబర్సుగా వున్నారు తరువాత, అట్లే వారందరినీ ఎట్లా పెడతాం, వీలు వుండదు, మేము తీసివేస్తాం అన్నారు. ఏంచేస్తాం, అప్పుడు కూడా మేము ఒప్పుకున్నాం. తరువాత, ఎవరిని ఎపాయింట్ చేస్తున్నారు? ఎడ్యుకేషనిస్టును ఎపాయింట్ చేస్తున్నాం అన్నారు. ఎవరిని ఎపాయింటు చేస్తున్నారు? రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్‌ను మాత్రం ఎపాయింట్ చేస్తున్నారు ఎడ్యుకేషనిస్టులు వీరేనా; యింకెవరూ లేరా? వాళ్లు ఫ్రీగా అడ్మినిస్ట్రేషన్ నడపగలరు గాని, ఎడ్యుకేషన్ రంగంలో ఎప్పుడైనా ఫంక్షన్ చేశారా అని అడుగుతున్నాను. ఇంక అడ్మినిస్ట్రేషన్ విషయాలకు సంబంధించి

ఏ విధంగా చేస్తున్నారని మా స్తే-అగ్రికల్చర్ యూనివర్శిటీలోకి యాక్చువల్‌గా తీసుకొచ్చి ఆ పద్ధతిని పెట్టారు ఇంక, వైస్ చాన్సలర్‌కు కావలసిన క్వాలిఫికేషన్స్ సమిటీ? దీనిని ఎవరు నిర్ణయించాలి అనే ప్రశ్న వచ్చినప్పుడు 'వారే ఎలెక్టు చేసుకుంటారు' అని అంటే 'అట్లే అట్లాఅయితే డెమొక్రసీలో చాలా ప్రమాదం జరిగిపోతుంది, ఆ పద్ధతి వుండడానికి వీల్లేదు మేము నామినేట్ చేస్తాం' అన్నారు నామినేషన్ ఎట్లా జరుపుతారు? అంటే, పానల్ సిస్టమ్ ప్రకారం చేస్తాం, దానిని ఢిల్లీ యూనివర్శిటీలో అమోఘంగా అమలు జరిపారు, దానిని అమలు జరుపుతాం యిక్కడ మీరూ ఒప్పుకోండి' అన్నారు సరే, ఒప్పుకున్నాం పానల్ పంపిన సందర్భంలో గవర్నరుగారికి వారికి అడ్జస్టు కాలేదు దానితో పెద్ద కాంట్రొవర్శీ వచ్చింది అదీ అయిపోయింది తరువాత, యూనివర్శిటీస్ అటానమస్ వచ్చింది అదీ అయిపోయింది తరువాత, యూనివర్శిటీస్‌. అటానమసా, వారికీ సర్వాధికారాలున్నాయా, అనే విషయాలు వచ్చాయి నేను అనేది ఒకటే ఇప్పుడు యీ మూడు యూనివర్శిటీలలోను కొంత అసంతృప్తి వున్నది యూనివర్శిటీ సెనేట్ మెంబర్సుం మేము పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సెస్ విషయంలో అక్కడికి ఉత్తరం వ్రాస్తే 'అది సిండికేట్‌కు రిఫర్ చేయబడింది' అని చెప్పారు ఇక్కడికి వ్రాస్తే దానికి రిజిస్ట్రార్ గారు ఏమి వ్రాస్తున్నారంటే— 'You write to the Vice Chancellor and he will write to you' ఈ రకంగా వున్నది. ఆయనకు అడ్మినిస్ట్రేషన్ తెలుసు గానీ, యూనివర్శిటీ ఫంక్షన్స్ తెలియవు ఉత్తరాలు వ్రాస్తే జవాబులు వుండవు వచ్చే జవాబులు యీ విధంగా వుంటాయి ఇంక, ఎడ్యుకేషనల్ స్టాండర్డ్సు పడిపోతున్నాయి అంటున్నారు నేను అందుకు కారణం చెబుతాను ఇవాళ యీ మూడు యూనివర్శిటీల ఏరియాలో గుంటూరు, కృష్ణా, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి రాయలసీమ-నెల్లూరు, తెలంగాణా. ఆయా ప్రాంతాలలో సెలెక్టు అయిన స్టూడెంట్సు ఏ కాలేజీలలోనైనా, యీ మూడు ప్రాంతాలలో, చేరవచ్చునన్నారు ఇక్కడ మార్కుల పద్ధతి పెట్టారు బాగానే వుంది. మార్కుల ప్రకారం చూసినట్లయితే యిక్కడ 60 మార్కులకు రీచ్ కావడం జరుగుతున్నది ఆ నాలుగు జిల్లాలలో చూస్తే 80 మార్కులు వచ్చిన వాడికి కూడా రావడంలేదు రాయలసీమకు వచ్చేటప్పటికి, 70 మార్కులు, ఆ ప్రాంతానికి వస్తున్నది ఈ విధంగా 60 మార్కులు, 70 మార్కులు, 80 మార్కులు వచ్చిన మూడు రకాలైన విద్యార్థులను ఒకచోట కూర్చోపెట్టి, మీ స్టాండర్డ్ పడిపోతున్నది అని అంటే అందులో అర్థమేమిటని అడుగుతున్నాను. ఇక్కడవున్న సమస్య-రీజనల్ బాలన్స్ మెయిన్‌టెయిన్ చేయడమా, ఎడ్యుకేషనల్ స్టాండర్డ్స్ మెయిన్‌టయిన్ చేయడమా? విద్యావిషయికమైన పాలసీవిషయం వచ్చేటప్పటికి గవర్నమెంటు, తక్కినవాటిలో యూనివర్శిటీస్ అటానమస్ అంటే ప్రొఫెషనల్ కాలేజెస్‌లో యింక స్టాండర్డ్సు ఎలా వస్తుంది? అసలు యీ పద్ధతులలోనే కొంత చిక్కు వున్నది పి.యు.సి ని

ఒకచోట ఒప్పుకున్నాం అడ్మిషన్‌కు అది యూనివర్శిటీ క్రింద వుంది. అక్కడ హాయ్యర్ సెకెండరీ గవర్నమెంటు క్రింద వుంది. మల్టీపర్పస్ టెక్నికల్ ఎడ్యుకేషన్ క్రింద వుంది ఈ మూడు విధానాలలోను ఎగ్జామినేషన్స్ జరిపి పాస్ అయి వచ్చిన వారిని తీసుకుంటాము అన్నారు దాని ప్రకారంగా స్టాండర్డ్స్ ఎలా వస్తాయి? అందువలన, యీ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని ఆలోచించి నప్పుడు మన విద్యా విధానాన్నే మార్చవలసిన అవసరమున్నదని చెప్పవలసి వస్తుంది

అది మార్చకుండా ఎడ్యుకేషనల్ సిస్టమ్ కాదు, అడ్మినిస్ట్రేటివ్ సిస్టములో వున్న యూనివర్సిటీ వరకే మారుస్తాము అంటే—డెమొక్రాటిక్‌గా ఎందుకు వుంచరు? భయం ఎందుకు? ఇదివరకు వున్నది బాగాలేదని ఒప్పుకుంటాము. ఇప్పుడు మన అడ్మినిస్ట్రేషను అంతా బాగావున్నదని మనమంతా అనుకుంటున్నామా; లేదు. డెమొక్రసీని ఎన్నుకుంటే—డెమొక్రసీలో వుండే లోపాలు, మంచి కూడా పార్ట్ అండ్ పార్శిల్‌గా అనుభవించవలసిందే. మంత్రులు చేసిన వాటి మీద [illegible] మేము చేసినదానిమీద వారికి అసంతృప్తి [illegible] [illegible] ఎన్నికలో [illegible] [illegible] తప్పులయితే అనుభవిస్తాము, మళ్లా సర్దుకుంటాము మనం [illegible] పెట్టుకున్న పద్ధతి యూనివర్శిటీకి వచ్చేటప్పటికి ఎందుకు వుంచకూడదు? అంతే డెమొక్రటిక్ సెటప్‌లో జనాన్ని ఎక్కువ చేర్చకూడదు—వీలయినంతవరకు ఎకడమిక్ ఇన్‌స్టిట్యూషన్‌లో వున్న ఎకడమిషియన్స్‌నే వేస్తే బాగుంటుందంటే అట్లాగే చేయవచ్చు క్వాలిఫికేషన్స్ వున్నవారినే యూనివర్శిటీకి ఎన్నుకునేటట్లు చేయాలి. ఇదివరకు వారు ఎలక్ట్ చేసుకుంటే చిక్కు వచ్చింది కనుక గవర్నరు చేత వారిని నేట్ చేయిస్తున్నాము. ఏ సెటప్‌ను ఒప్పుకుంటున్నారో ఆ సెటప్ నుంచి మళ్లా డీవియేట్ చేస్తున్నారు. అచ్చం చదువుకున్నవారు వస్తేనే ఇన్‌స్టిట్యూషన్స్ పవిత్రంగా వుంటాయనేది కాదు అడ్మినిస్ట్రేటివ్ సైడు పబ్లిక్ ఒపీనియన్‌కూడా రిప్రజెంట్ చేయవలసి వుంటుంది కనుక గ్రాడ్ సెక్షన్స్ కూడా రిప్రజెంట్ చేయాలన్నారు. క్రిందటిసారి ఎలక్షన్సులో కొంతవరకు రిప్రజెంటేటివ్‌గా వుండాలన్నారు ఇప్పుడు వచ్చిన బిల్లులో—మొట్టమొదట 5సం. లు వుండేవానిని 3 సం. లు చేశారు. వైస్-ఛాన్సలరు 5 సం. లకు ఎపాయింట్ చేశారు. ఎపాయింట్ అయినతరువాత మూడు సంవత్సరాలకు వారి పదవి అయిపోతుందా లేక 5 సం. లు అని వేసిన ఆర్డరు వుంది కాబట్టి కంటిన్యూ అవుతారా? ఏదైనా కారణంతో వైస్-ఛాన్సలరును తీసివేయవచ్చునని అధికారం తీసుకున్నారు. ఇన్ కెపాసిటీ అంటే ఎవరు చెబుతారో తెలియదు.

"Provided further that the Chancellor may remove the Vice-Chancellor

from office for incapacity or any misconduct after giving him opportunity " అది ఇదివరకు లేదు, ఇప్పుడు తెచ్చారు, అవసరం వచ్చింది అంటున్నారు ఎప్పుడో ఒకసారి అవసరం వచ్చిందని—ఆ పవర్ ప్రభుత్వం చేతుల్లో పెట్టుకుంటే ఎబ్యూజ్ అవ్వడానికి అవకాశం వుంది. దానికి రెమిడీ ఏమిటి? పర్మనెంటుగా, ఎప్పుడుపడితే అప్పుడు రిమూవ్ చేయడానికి అధికారం యివ్వడమా? అయితే, అటానమీ ఏమిటి? శాసనసభకు దీనికి సంబంధంలేదు, ప్రభుత్వానికి సంబంధంవుంది ఛాన్సలరు గవర్నరు వారికి కొన్ని అధికారాలిచ్చారు. ప్రభుత్వానికి కొన్ని అధికారాలిచ్చారు Chancellor means that he is a Governor When he is appointed ex officio as Governor, he has no alternative except to take the advice of the Ministers వారు మినిస్టర్స్ అడ్వయిజ్ తీసుకుంటూవుంటే అందులోకూడ యిబ్బంది వస్తుందో ఏమిటోగాని—ఆయనకు అధికారం లేదనేది క్లియర్—ఇంకా కొన్ని విషయాలు చెప్పగలనుగాని ఇప్పుడు అథారిటీలేదు, పైగా నేను ఎవరినో కోట్ చేసినట్లు అవుతుంది కాబట్టి చెప్పడంలేదు. వారు మంత్రుల సలహాలు పాటించాలని సెంటరుకూడ చెప్పింది ప్రభుత్వం ఎపాయింట్ చేయాలంటున్నారు గవర్నరు ద్వారా చేయించడానికి అభ్యంతరం లేనప్పుడు ప్రభుత్వం చేస్తే ఏమి వస్తుంది? ఛాన్సలరునుపెట్టి ఒక ప్రాసెస్ పెట్టి దానిని తీసేస్తున్నారు ఛాన్సలరు కాగితం అయినా చూస్తాడు, ఇప్పుడు ఎడ్యుకేషన్ సెక్రటరీ డెసిషను తీసుకుంటాడు. అంటే మినిస్ట్రీ, He has to follow the advice of the Ministers. యూనివర్శిటీలను గౌరవంతో చూస్తున్నామా? స్టూడెంట్స్ అడ్మిషన్స్‌లో ఇంటర్‌ఫియర్ అయినాము, అడ్మినిస్ట్రేషను ఇంటర్‌ఫియర్ అవుతున్నాము—ఎడ్యుకేషన్ సెక్రటరీ, ఫినాన్స్ సెక్రటరీ వీరంతాకూడ మెంబర్సుగా వున్నారు. ఆంధ్ర యూనివర్శిటీ వ్యవహారాలలో ఎడ్యుకేషన్ సెక్రటరీ అపాయింట్ చేశారాకమిటీ ఆ కమిటీ ఏమిచేసినదో తెలియదు. ఎడ్యుకేషన్ సెక్రటరీ ఇదివరకు డైరెక్టుగా వెళ్లాలి. ఇప్పుడు అతని నామినీ అన్నారు. నామినీ అంటే అతని స్టేటస్ వున్నవారినే పంపిస్తాము అన్నారు ఎల్. డి సి వలె ఇన్‌ఫర్మేషనుకోసంకాదు, కంట్రిబ్యూషనుకోసమే అన్నారు ఇక్కడ ఒక మంత్రికి బదులు యింకొక మంత్రి చెప్పేటప్పుడు కన్సరన్డ్ మంత్రికివున్న గ్రిప్ రెండవవారికి వుండటానికి అవకాశంలేదు.తమ సబ్జక్టు అయితే ధరాగా వుంటారు. ఎడ్యుకేషన్ సెక్రటరీగానీ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షనుగానీ, డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌గానీ వెడితే సీరియస్ సబ్జక్టు డిస్కస్ చేసేటప్పుడు థాట్ అంతా పెట్టగలుగుతారు. కాని అతని తరఫున ఎవరైనా వెడితే కష్టం అవుతుంది. హెడ్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూషన్ అంటే మొత్తమంతా సమన్వయం చేసుకొనే తరగల వారని అర్థం. అందువల్ల, వారికిబదులు వారి రిప్రజెంటేటివ్‌ను వెళ్లమంటే ఊరకే హాజరు అవుతారు. ఎవరూ వారి పని చేసుకోడానికి

వీలుండదు. ఆంధ్ర యూనివర్శిటీ కాంపస్ తగ్గించారు, తక్కినవాటికి వుంచారు. ఆంధ్ర యూనివర్శిటీ కాంపస్ — ఇదివరకు లిమిటేషను లేదు. ఆంధ్ర యూనివర్శిటీకి పది కిలోమీటర్స్ అన్నారు, ఉస్మానియా యూనివర్శిటీకి పది కిలోమీటర్స్ అన్నారు ఈ తేడా ఎందుకు వచ్చిందో తెలియదు.

The Headquarters of the University shall be located at Visakhapatnam and it may be within 10 K. M. around it.

The Headquarters of the University be located at Hyderabad and it may extend to any contiguous place, within an area of 20 miles.

శ్రీ పి. వి నరసింహారావు:—అది మనం చూచుకుందాము. ఎవైలబిలిటీ ఆఫ్ లాండ్ గురించి అట్లా చేశారేమో—అది నోట్ చేసుకుంటాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అది ఎవైలబిలిటీ ఆఫ్ లాండ్ గురించి చేసినది కాదు. కాంపస్ అంటే—మధ్య ఒక యిల్లు వుంటేకూడ ఆ తరువాత ఎక్స్‌టెండ్ కావడానికి అవకాశముంటుంది. అది కాంపస్ అంటే అసలు ఆ దృష్టి ఎట్లావుందో ఎంత డిఫరెన్షియేట్ చేస్తున్నారో చూపించాలని మనవిచేస్తున్నాను.

యూనివర్శిటీ వైస్-ఛాన్సలరుకు ఎలక్షను వుండవలసిందే తప్ప ఎవరిచేతా నామినేట్ చేయబడకూడదు. అది యాక్సెప్ట్ చేయకపోతే డెమొక్రసీని రెస్ట్రిక్టెడ్ డెమొక్రసీగానో, కంట్రోల్డు డెమొక్రసీగానో చేయాలని చూస్తున్నారని భావించవలసి వుంటుంది. టీచర్స్ విషయంకూడ చెప్పాలి. ప్రొఫెసర్సును 20 మందిని వేయడం ఏమిటి? అందరూ ఎందుకు వుండరు? వైస్-ఛాన్సలరుకు పేనల్ పోయింది ప్రొఫెసరుకు వస్తోంది ఒక జాబితా వ్రాసి—సినిమా టికెట్స్‌లా ముందు 20 మందిని పంపుతారు, మిగతావారు క్యూలో వుండాలి. ప్రొఫెసరులనందరినీ పెట్టితే కంట్రిబ్యూషను యివ్వగలుగుతారు. దీనిలో సెలక్టు చేస్తాం అంటారా—యూనివర్సిటీలో ఉన్న ప్రొఫెసర్లలో ఎవరు efficient గా contribute చేస్తారో వారిని సెలక్టు చేస్తారా? లేకపోతే 20 మంది అని ఎందుకు పెట్టారు? గ్రాడ్యుయేట్లను 15 నుంచి 20 కి పెంచారు. శాసనసభ్యులను 6 నుంచి 9 కి పెంచారు. ఇదివరకు అడిగితే, టాట్, శాసనసభ్యులే అందరూ occupy చేస్తారు అన్నారు. ఇపుడు occupy చేయరు అనుకున్న తరువాత re-thinking వచ్చినందుకు సంతోషం. Wisdom కొంతవరకైనా prevail అయితే సంతోషించవలసిందే, thanks చెప్పవలసిందే. పార్లమెంటు మెంబర్లనుకూడా తెచ్చారు, బాగానే ఉంది, టీచర్లకు రెండు, ఇందులో వైస్ ఛాన్సలరు నామినేట్ చేసేవి కొన్ని ఉన్నాయి, గవర్నమెంటు నామినేట్ చేసేవి కొన్ని ఉన్నాయి ఛాన్సలరు నామినేట్ చేసేవి కొన్ని ఉన్నాయి, ముగ్గురి నామినేషన్లు ఎందుకు? ఎవరో ఒకరు చేయరాదా? వైస్ ఛాన్సలరుకు ఇస్తారా ఇవ్వండి, గవర్నమెంటు

తీసుకుంటాము అంటారా. తీసుకోండి, ఛాన్సలరుకు ఇస్తారా ఇవ్వండి, ఛాన్సలరు మీద నమ్మకం లేదు, వైస్ ఛాన్సలరుమీద నమ్మకం లేదు. గవర్నమెంటు పూర్తిగా తీసుకోరు, ఎందుకు ఇదిఅంతా ! ఆంధ్ర యూనివర్సిటీలో కర్నాటకం ఎందుకు తీసిపారేశారో తెలియదు. ఒరియా ఉంచారు. Objects and reasons లో ఏ భాషలు ఉండాలనేదానిపై ఒరియా ఉంచారు. దానిపై concentration లేక పోయినా ఉంటుందని అభిప్రాయం. కర్నాటకం తొలగించాలని అమెండుమెంటు ఎందుకు పెట్టారు Bilingual areas ఉన్నాయని అక్కడ స్టూడెంట్సు చదువుకో డానికి వీలుగా ఒక ప్రొఫెసరును ఇస్తున్నారు, దానికి ఆ యూనివర్సిటీనుండే పెద్ద వారిని తెస్తున్నారు, బాగానే ఉంది Local languages పెట్టారా అట్లా అయితే Telugu is there ఉర్దూను second regional language గా declare చేశారు. ఒరియాను డిక్లేర్ చేయలేదు. Canarese ఎందుకు పెట్టరు, లేక వేంకటేశ్వర యూనివర్సిటీలో పెట్టారా ? నాకు కనిపించలేదు. ఆంధ్ర యూనివర్సిటీలో మాత్రం తొలగించారు, ఎందుకు చేసారో తెలియదు మహారాష్ట్ర ఈ యూనివర్సిటీని అనుకుని ఉన్నది. మైనార్టీ లాన్గ్వేజెస్ యూనివర్సిటీలలో ఏర్పాటు చేస్తే అదికూడా మనం ఉదహరించాలి. Main గా ఉన్న languages తెలుగు, ఉర్దూ అంటే బాగానే ఉంది. Nominations by Chancellor ఇద్దరండి, by గవర్నమెంటు ఇద్దరండి, ఇంకొక్కరు మూడవవారు—ఎవరో అర్థం కావటంలేదు, ఇదంతా ఎందుకు చేయవలసి వస్తోంది, యూనివర్సిటీ యాక్టును మార్పు చేయవలసిన అవసరం ఏమిటి ? యూనివర్సిటీలను ఎప్పుడైనా కంట్రోలు లోనికి తీసుకోడము మీ ఉద్దేశమా ? ఎప్పుడయినా అధికారము చేతిలోనికి తీసుకో వచ్చునంటున్నారు. అది న్యాయం కాదంటే ఎప్పుడూ తీసుకోము అన్నారు. ప్రతిదానికి సూపర్ సీడ్ చేయడం మనం చూస్తూనే ఉన్నాము. ఈ యూనివర్సిటీల వంటి పెద్ద institutions లో ఇట్లా చేస్తే ఏమి అవుతాయి ? ఏదైనా తప్పు ఉంటే కమిటీ వేయండి, ఆ issue మీద విచారణ చేయించండి. ఎందుకు మీరు powers తీసుకోడం ? మేము ఏదైనా ప్రశ్న అడిగితే యూనివర్సిటీలు ఆటోనమస్ అంటారు దానిపై administration మాత్రం మా చేతులలో కంట్రోలు ఉండాలంటారు. How is it possible ? వారి క్వాలిఫికేషన్సు అన్నీ నిర్ణయించేది మీరు. మాకు మాత్రం ఆటోనమస్ అని చెబుతారు. శాసనసభలో మేము ప్రశ్నలు అడిగితే ఆటోనమస్, అడ్మినిస్ట్రేషన్‌లో అసలు జరిగేటప్పుడు under control, ఇది ఏమి ఆటోనమస్ ? ఈ institutions నిలిచేది ఎట్లా ? మన యూనివర్సిటీలు కూడా రెసిడెన్షియల్ యూనివర్సిటీలు, రెసిడెన్షియల్ అనేపదం ఎందుకు వాడలేదో తెలియదు. వేంకటేశ్వర యూనివర్సిటీకి మాత్రమే వాడారు. రెసిడెన్షియల్ యూనివర్సిటీ అని పెట్టండి. ఇపుడున్న యూనివర్సిటీలన్నీ రెసిడెన్షియల్ యూనివర్సిటీలుగా చేసి ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ఒక ఫెడరల్ యూనివర్సిటీ పెట్టి, అన్నామలై యూనివర్సిటీలో

మా దగ్గర, యూనివర్శిటీ సెంటరులోని residential colleges ఆయా యూనివర్శిటీలు చూస్తూ తక్కినవన్నీ అక్కడ మద్రాసు యూనివర్శిటీ చూస్తున్నట్లు చేస్తే చేయవచ్చును. ఉత్తరప్రదేశ్ లో నాలుగైదు యూనివర్శిటీలున్నాయి అయితే అడ్మినిస్ట్రేషన్ మొత్తం ఆగ్రా యూనివర్శిటీ క్రింద నడుపుతున్నారు ఆ విధంగా నడపాలని మీకేమైనా ఉందా? యూనివర్శిటీ ఎడ్యుకేషన్ ఒకరొకరికి సంబంధం లేదు. మరొకమాట వ్రాసారు. Recognition of degrees and diplomas గురించి సెక్షన్ 33 (a) ఉన్నది. "The University shall recognise any degree or diploma conferred by any other University .... ." అన్నారు. I absolutely agree. చాలా అవసరం. ఇందులో practical difficulty ఏమిటంటే మరొక యూనివర్శిటీ డిగ్రీలను Academic Council, Syndicate declare చేస్తేనే కాని recognize అయినట్లు కాదు. ఏ clerical mistake వల్లనో declare కాకపోతే అంతవరకు disqualify అయిపోతాడు మనం యూనివర్శిటీలను కోఆర్డినేట్ చేసేటప్పుడు యాక్టులో నే మరొకమాట వ్రాస్తే సరిపోతుంది. It is deemed that the University has recognised every degree conferred and diploma granted by any other University in the State as extending to the University. It must be made clear that they are equal. అంటే ఏ చిక్కూ రాదు. లేకపోతే చిక్కు వస్తుంది. ఏదైనా క్రొత్త స్కీము పెడతాము. అది experimental scheme అవుతుంది. అది పూర్తి అయ్యేసరికి results వస్తాయి దానికి సంబంధించిన పోస్టులు అక్కడక్కడ తయారు అవుతాయి. మా యూనివర్సిటీ లెక్కలలో మీది recognise కాలేదనడంతో time అయిపోతుంది, మరొకడు వస్తాడు వారికి ఆ సంవత్సరం నిరుపయోగమైపోతుంది. మన రాష్ట్రంలోని యూనివర్సిటీ డిగ్రీలన్నీ equivalent, ఒప్పుకున్నాము. There is no quarrel with the Government. కాని implement చేసేటప్పుడు wording లో వచ్చే చిక్కు—further they have to declare that they are equal. నేను ప్రధానంగా చెప్పేది—మీరు తెచ్చే మార్పులు పెద్ద మార్పులు కావు. ఈ మార్పులకై బిల్లు తీసుకురావలసిన అవసరం లేదు. ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఏమైనా తెచ్చారా? Examinations లో అవకతవకలు సరిచేసారా? పుస్తకాలు రాకుండా ఉంటే ఏమైనా చేసారా? మూడు యూనివర్సిటీలకు మూడు రకాల పుస్తకాలు distribute చేసారు. యూనివర్సిటీద్వారా అచ్చువేసి అమ్మాలి. యూనివర్సిటీద్వారా పుస్తకం రాదు ఊరిలోకి, బజారులలో ఉన్న షాపులోనికి ముందు వస్తాయి. ప్రైవేటు ప్రెస్సువారికి ఇవ్వడంవల్ల వారొక వెయ్యి కాపీలు అమ్ముకొని తరువాత యూనివర్సిటీకి ఇస్తారు. యూనివర్సిటీవద్ద అమ్ముడుపోవు. ప్రతి యూనివర్సిటీ విధిగా తమ printing work తామే జరపాలనే నిర్ణయం లేకపోతే చాలా counter-feiting కు profit earning కు ఉపయోగపడుతుంది

Examinations papers leak అవుతున్నాయని అంటున్నారు. పెద్దలు చెబుతున్నారు స్వర్గీయ ఆలపాటి వేంకట్రామయ్యగారుకూడా అన్నారు-పి.యు.సి.లో ఎక్కువ మార్కులు వచ్చాయంటే అది పెద్ద qualification అవుతుందా అని. నేనుకూడా అట్లాగే feel అవుతున్నాను. కొంత యదార్థం ఉందికనుకనే out-spoken గా చెప్పి ఉండవచ్చును దానిని restrict చేయడానికి ఏమి చేసారు? ఏమిటి మీరు తెచ్చిన reform? అడ్మినిస్ట్రేషన్‌లో కొంతమంది మెంబర్లను అక్కడకు పంపడానికి, అక్కడ గవర్నరు అని ఉంటే గవర్నమెంటు అని వ్రాసుకోడానికి, వైస్-ఛాన్సలరు కాలం అయిదు సంవత్సరాలనుంచి మూడు సంవత్సరాలకు తగ్గించడానికి, రామస్వామి మొదలియారుగారు, గోపాలరెడ్డిగారు, రాజమన్నారుగారు అని ఒక పానెల్ బదులు అమాంతంగా ప్రభుత్వ సెక్రటరీగారి పేరు వ్రాసి అక్కడ ఎపాయింట్ చేయడానికి—ఇందునిమిత్తమే అయితే ఈ బిల్లు అవసరంలేదు, what is the result? పెద్దగా achieve చేస్తున్నామని, కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లున్నది, యూనివర్సిటీలకు ఆటోనమీ ఇస్తారా? Elected body గా చేస్తారా? మీరు దానిని elected body చేయనంతకాలం ఎడ్యుకేషన్ ఇంతకంటే అధ్వాన్నంగా అయిపోతుంది. ఆటోనమీ ఉన్నప్పుడు ఇంతకంటే బాగున్నదా అంటే ఇంతకంటే ఎక్కువగానే ఉందని ఒప్పుకుంటారు. మూడు యూనివర్సిటీలకు సంబంధించిన బిల్లును 1960 కాబోలు చేసుకున్నాము. అప్పుడు శ్రీకృష్ణగారు ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సెలరుగా ఉండేవారు. అప్పుడు చాలా గౌరవంగా ఉండేది. ఈ వేళ యూనివర్సిటీ దెబ్బ తిన్నది అనుకుంటున్నాము. అయినప్పటికి international scientists ఇండియాలో అన్ని యూనివర్సిటీలలోకంటె సైన్సు విషయంలో ఆంధ్ర యూనివర్సిటీ అగ్రగామిగా ఉందని అన్నారు. అనేక ఎకాడమీలు ఉస్మానియాలో పోషించుకుంటున్నాము, we are not lagging. వేంకటేశ్వర యూనివర్సిటీలో post-graduates ను పెట్టాలని అనుకుంటున్నాము వెనుకబడి పోతున్నాము అనుకోనక్కరలేదు. standards పడిపోతున్నాయంటే తక్కిన యూనివర్శిటీలలో కూడా పడిపోతున్నాయి. Standards తగ్గిపోవడానికి కారణాలు వేరే ఉన్నాయి. యూనివర్శిటీలు అభివృద్ధి కావాలంటే funds కావాలి. Funds ఇవ్వడంలో కొన్ని యూనివర్శిటీలకు starvation diet యిస్తున్నారు, కొన్నింటికి medical diet యిస్తున్నారు The Andhra University was kept under starvation diet for ten years. యూనివర్శిటీల day to day administration చూడడానికి ఉద్దేశించబడినది కాదంటారు. ఎప్పుడైనా ప్రమాదకరమైన పరిస్థితులు వస్తే ఉపయోగిస్తారంటారు. కాని యిది అధికారంలోకి వచ్చినవారికి ఇవ్వాళ మీరుండవచ్చు, రేపు నేనుగావచ్చు, (నేను రాననుకోండి)— ఎవరు వచ్చినా సరే వారికి hand-maid మాదిరిగా యిచ్చేసేయడానికి ఉపయోగపడుతుంది. అందువల్ల ఈ బిలు proceed కాకుండా ఉంచేసి విద్యా విధానంలో అభివృద్ధి చేసే

కార్యక్రమాలు చేపట్టాలి నాలుగవ యూనివర్శిటీ సంగతి ఎందువల్ల ఆలోచించకూడదు? ఎందుకు మరచి పోయాము? దాని గురించి సెంట్రల్ గవర్నమెంటుకి వ్రాశామంటారు ఏమవుతుంది? ఆంధ్రరాష్ట్రంలో గుంటూరులో కాలేజీలలో post-graduate courses పెడతామంటే గవర్నమెంటు అంగీకరించ లేదన్నారు గవర్నమెంటుతో పనిలేదు మీరు యూనివర్శిటీవారు చేయవచ్చును కదా అంటే, గవర్నమెంటు యిచ్చేది ఉందికదా అంటారు. Evening college పెట్టమంటే గుంటూరులో గవర్నమెంటు కాలేజి లేదంటారు. ఆంధ్రలో ఫెడరల్ యూనివర్శిటీ పెట్టడానికి గుంటూరు తప్ప ఇంకొక పట్టణం లేదు. అక్కడ 14 కాలేజీలున్నాయి గుంటూరు చుట్టుప్రక్కల. బెజవాడలో ఉన్నవి కలిపితే 18 కాలేజీలున్నాయి Post-graduate colleges ఎందుకంటున్నారు. Post-graduate college seats లేక ఆగ్రా, సాగర్ యూనివర్శిటీలకు తెలంగాణా, రాయలసీమ, సర్కారు ప్రాంతంవారుపోయి అవస్థపడుతున్నారు. ఎంతో ఖర్చు చేస్తున్నారు రామస్వామి మొదలియార్ గారు చెప్పినట్టు discourage the graduates అంటారు. ఒకప్రక్క standards లేవంటారు Doctorates తక్కువంటారు మరొక ప్రక్క graduates ను restrict చేసి కంట్రోలు చేస్తామనడంలో వైరుధ్యం ఉంది. మూడవ ప్లానులోనే మనకొక నాల్గవ యూనివర్శిటీ తీసుకొని రావలసింది. మదరాసులోను, బెంగుళూరు లోను యివ్వగలిగినవారు మనకెందుకివ్వలేక పోయారు. మనం ఎందుకు సాధించుకోలేక పోయాము. ఇప్పుడు ఈ బిల్లులో ఉన్నవన్నీ చాల చిన్న విషయాలు I request the Government to withdraw this Bill and to put something better. Tnank you, Sir

శ్రీ కె. రాజమల్లు — అధ్యక్షా, నేను కేవలం ఒక విషయంమీదే మాట్లాడ దలచుకున్నాను. ఒకటి నాకు పూర్తిగా అర్థంకాలేదు ఈ మూడు బిల్లులు వేరువేరుగా తేవడం ఎందుకు? ఈ మూడు బిల్లులలోను similarity తీసుకురావా లని ఉద్దేశించబడినప్పుడు ఒకటే బిల్లుక్రింద, The Andhra Pradesh Universities Act అని పెట్టి యిప్పుడున్న యూనివర్సిటీలు వచ్చే యూనివర్సిటీలు ఒకటే ఆక్టు క్రింద ఉంటే బాగుంటుంది వేరువేరుగా ప్రతి యూనివర్సిటీకి ఒక ఆక్టు ఉండే పద్ధతి వల్ల ఏమి లాభమో తెలియకుండా ఉంది. ఇంకొక విషయం. ఇదివరకు మాట్లాడిన గౌరవసభ్యులు ఎన్నిక పద్ధతి పెట్టాలి వైస్ చాన్సలర్ నామినేషను పద్ధతి సరిగా ఉండదని చెప్పినారు. ఈ విషయంలో మాకు పెద్ద అనుభవం లేక పోయినా practical గా చూస్తున్న విషయాలనుబట్టి ఉదాహరణకు మార్కెటింగు కమిటీలకు, పంచాయితీలకు యితరత్రా వాటికి అక్కడ నామినేషన్ను ఉండే పద్ధతిని అంతా అర్థంచేసుకోవచ్చు. కాని ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్లలో కూడా ఎలక్షన్లు పెట్టాలన్నది యిప్పుడున్న పరిస్థితులలో, యిప్పుడున్న వాతా వరణంలో సరియైనది కాదని అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటే ఎలక్షన్ల

పద్ధతి పెట్టినా పెట్టకపోయినా యిప్పుడున్న పరిస్థితులకంటే పరిస్థితులు మెరుగు పడతాయని నాకు విశ్వాసం లేదు ఇప్పుడున్న పరిస్థితులు ఎవరికీ అనుకూలంగా లేకపోవచ్చు అనుకున్నంత బాగా లేకపోవచ్చు అయినప్పటికీ ఏదో ఎన్నిక పద్ధతి పెడితే పరిస్థితులు చాలా మెరుగుపడతాయి యూనివర్సిటీ లో ఒక మంచి వాతావరణం ఏర్పడుతుందనే విశ్వాసం నాకు మాత్రం లేదు ఎందు. కంటే మనం చూస్తున్నాం ఎంత ఎకడేమిషియన్సు అయినప్పటికీ ఎంత educated people అయినప్పటికీ ఒక చిన్న వెకెన్సీ ఏదయినా యూనివర్సిటీలో వస్తే మినిస్టర్సు చుట్టూ M. L. As చుట్టూ వారియొక్క ప్రాకులాట చూస్తుంటే, నాకు అనిపిస్తున్నది ఇదంతా అనవసర కల్లోలం. గందరగోళం కంటే గవర్నమెంటు నామినేషన్సు పెట్టినప్పటికీ ఉన్నవారిలో సరియైనవ్యక్తిని పెడితే కాస్త ఈ అల్లరి తగ్గుతుందని నేను భావిస్తున్నాను ఎందుకంటే మామూలు ప్రజల కంటే నేను అర్థం చేసుకున్నంత మట్టుకు ఈ ఎకడమిషియన్సుగాని ఈ పెద్ద educated people గాని they have become the worst fighters. కాస్త భేదాభిప్రాయం వస్తే సామాన్య ప్రజలలో ఎలక్షన్లు పెట్టుకుంటే ఎలక్షను అయిపోయిన తరువాత మరచిపోతారు. Educationists యొక్క తగాదాలు ఎట్లా ఉంటాయంటే ఎప్పటికీ మరచిపోరు ఉదాహరణకు రామస్వామి మొదలియార్ కమిటీ అని కమిటీల పేర్లు చెప్పినారు. రామస్వామి మొదలియార్ గారు చైర్మనుగా ఉండి ఏ కమిటీ రిపోర్టు సబ్మిట్ చేసినారో he himself did not agree with his own report submitted to the Government. ఎలక్షన్లు పెట్టి అనవసరంగా అల్లకల్లోలం చెలరేగే political centres గా చేసేటందుకు గవర్నమెంటు తమకు తోచినవారిని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గా ఎన్నుకోనడానికి తగిన వ్యక్తులను చూసి పెట్టడమే ఈ కాలంలో యిప్పటి వాతావరణంలో సబబు అనుకుంటాను. ఎలక్షన్సు పెట్టినా పెట్టకపోయినా deserving person ఎప్పుడూ రారని యిదివరకునుంచి మనం చూస్తున్నాము. మునిసిపల్ కమిటీలో చూశాము. ఎలక్షన్ల లో సరియైనవారు ఎప్పుడూ రారు. ఎలక్షన్సులో గెలిచిన తరువాత వచ్చిన వైస్ చాన్సలర్ అయిదు సంవత్సరాలో ఎంతకాలమో అధికారంలో ఉంటారు. అతడెంత అల్లకల్లోలం చేసినా తీసి వేయడానికి వీలుండదు. ఆ విధంగా ఎలక్షన్ల వల్ల యూనివర్సిటీలలో రాజకీయాలు ప్రవేశించాయి. విద్యార్థులలో డిసిప్లిను చెడిపోవడానికి ఒక ప్రధాన కారణం ప్రొఫెసర్లు లెక్చరర్లు తమ సొంత లాభానికి పాలకొక్కులలో విద్యార్థులను ఉపయోగించడం. జరగడమే డెమోక్రసీ చాలమంచిదే కాని అన్ని రంగాలలో డెమోక్రసీ ప్రవేశ పెట్టాలంటే యిప్పుడున్న పరిస్థితులలో మార్కెటు సంఘాలకు మునిసిపల్ కమిటీలకు డెమోక్రసీ ఎందుకని బాధపడుతున్నాము. Opposition వ్యక్తులు కూడా ఎంతో మంచి మాట్లాడారు. ఎవరిని గురించి చెప్పాలో మనకు తెలుసును చెప్పవలసిన అవసరం లేదు. ఎన్నో ఉదాహరణలున్నాయి. అవన్నీ ఒకొక్కక్క విషయం

చెబితే మనకందరకు చాలా బాధాకరంగా ఉంటుంది. అందుచేత సభ్యులు ఏదో ఎన్నిక పద్ధతి పెట్టాలని చెప్పడం సరియైనది కాదు. ఇప్పుడున్న పరిస్థితులలో మంచిది కాదు. పది ఇరవై సంవత్సరాల తరువాత ప్రజలందరిలో ఒకవిధమైన political consciousness వచ్చినతరువాత, చైతన్యం వచ్చి బాధ్యత గుర్తించిన తరువాత, రానున్న కాలంలో పెడితే బాగుంటుంది. ఇప్పుడున్న పరిస్థితులలో దుర్వినియోగం చేస్తున్నారు పెద్దలు, విద్యావంతులుకూడా దీనిని ఎట్లా misuse చేయడం జరుగుతున్నదో తెలుసును Undeseving persons కి డాక్టరేటు బిరుదులు యిస్తున్నారు. పదివేలు యిస్తే బిరుదు దొరుకుతుంది. 50 లక్షల రూపాయలు యూనివర్సిటీకి యిస్తే నాకు డాక్టరేటు బిరుదు దొరుకుతుందనే అభిప్రాయం కలుగుతుంది అందువల్ల వాటిల్లోకూడ ఎన్నికపద్ధతి ప్రవేశపెట్టడం సరియైనది కాదు. ఈ బిల్లులో పేర్కొనబడిన అంశాలు మంచివి విద్యా విధానములో లేనిపోని అల్లకల్లోలము బయలుదేరకుండా వుండాలి, అన్నట్లయితే ఈ పద్ధతే మంచిది అని బలపరుస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ పి సుబ్బయ్య — అధ్యక్షా, ఇప్పుడున్న విద్యావిధానములో మార్పు లేకుండా, orientation లేకుండా చిన్న చిన్న అమెండుమెంట్సు తీసుకొనివస్తే దానివల్ల ఏమాత్రము లాభములేదని అందరికి తెలిసిన విషయమే. ఇప్పుడు తీసుకొనివచ్చిన అమెండుమెంట్సు కేవలము ప్రభుత్వము తన జోక్యముకూడ సెనేటులో, కౌన్సిల్‌లో, వైస్-ఛాన్సలర్‌ను నియమించేదానిలో జోక్యము చేసుకోడానికి ఉద్దేశించబడ్డట్లుగా వుందని చెప్పక తప్పదు. వైస్-ఛాన్సలర్‌ని nominate చేస్తున్నాము. Nominate చేసే వైస్-ఛాన్సలర్ ఎవరికి బాధ్యుడు అంటే ఛాన్సలర్ nominate చేస్తున్నాడు ఛాన్సలర్ ఎట్లా act అవుతున్నాడంటే కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్సు సలహానిబట్టి ఛాన్సలర్ act చేస్తున్నాడు Nominate చేయబడేవ్యక్తి తప్పకుండా రూలింగ్ పార్టీకి సానుభూతిపరుడో లేక రూలింగ్ పార్టీయొక్క అనుయాయుడుగానో వుండితీరాలి. అంటే ఇది ఒక political post గా తయారు కావడానికి వీలుంది. వైస్-ఛాన్సలర్‌షిప్ ఒక political appointment గా తయారయ్యే పరిస్థితి తీసుకొనివస్తే దానిలో జరిగే పరిస్థితి మనకు అర్థమవుతుంది. ఆటోనమస్ బాడీగా వుండాలంటే వైస్-ఛాన్సలర్‌కి తప్పక ఎన్నికలు జరిగితీరాలి. Direct elections అనేసరికి M. L. As ఎన్నుకోబడ్డట్లుగా వయోజన ఓటర్సునుంచి ఓటు తీసుకోవాలని కాదు. మునిసిపాలిటీలు వున్నవి. పంచాయతీ సమితులున్నవి. అది ఒక qualified voter గా పెట్టి వారిచేత వైస్-ఛాన్సలర్‌ను ఎన్నుకోబడ్డము జరిగితే ఫలితము వుంటుంది. అప్పుడు యూనివర్సిటీలు ఆటోనమస్‌గా function చేయడానికి వీలుంటుంది అందువల్ల ఎన్నిక పద్ధతి వుండితీరాలని మనవిచేస్తున్నాను ఎన్నికలు జరుగుతున్నవికదా. చాల గందరగోళాలు జరుగుతున్నవి. సరియైన వ్యక్తి ఎన్నుకోబడుతున్నారా

అంటే ఒక్కటే ప్రశ్న వేస్తున్నాను. రాష్ట్రములో వున్న ప్రజలు అంటే ఓటర్సు మనలను M L As గా ఎన్నుకొన్నారు మనమంతా కలసి చదువుకొన్న వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎన్నుకొన్నాముకదా. అందువల్ల ఒక ఎడ్యుకేషను బాడీకి సంబంధించిన దీన్ని ఎన్నుకొనే పరిస్థితులలో qualified voting యిచ్చినపుడు, qualified voters ఎన్నిక రంగములోనికి వచ్చినవారందరిని ఎవరు అర్హులు అని చక్కగా పరిశీలించి ఎన్నుకొనే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ఎన్నిక పద్ధతి మంచిది అని మనవి చేస్తున్నాను Nominate చేస్తున్నారు ఏదయినా incapacity గాని, ఇతరత్రా కారణాలుగాని వున్నపుడు అతన్ని తీసివేయవచ్చును అంటే ఆటోనమీ ఆఫ్ ది యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ముఖ్యమైన administrative officer అయినపుడు ఇష్టము వచ్చినట్లుగా తీసివేయడము, ఇష్టము వచ్చినట్లుగా వేయడము జరిగినపుడు దానిలో వున్న ఆటోనమీ ఎగిరిపోయిందని భావించాలి Elective body కి వున్నపుడు ఆ తీసివేసే ప్రసక్తి వుండదు. తీసివేసే ప్రసక్తి ఎప్పుడైతే వుండదో అప్పుడు ఆయన independent గా యే విధముగా విద్యా విధానము వుండాలి, యే విధముగా సిండికేట్ function చేయాలి, యే విధముగా సెనేటు function చేయాలి, యే విధముగా question paper set up చేయాలి అని ఆలోచన చేయడానికి ఒక అవకాశము చిక్కుతుంది. ఆ 5 సంవత్సరాలలో ఎంత యూనివర్శిటీకి పనిచేశాడు అని ఆలోచించడానికి వీలువుంటుంది అలా కాక సరిగా పనిచేయకపోతే తీసివేస్తామనే క్లాజు పెడితే రూలింగ్ పార్టీకి అనుకూలముగా పోవలసిన పరిస్థితి ఏర్పడతుంది. ఆంధ్ర యూనివర్శిటీ వ్యవహారాలు చూసిన తరువాత దీనిని ఏమైనా జతపరుస్తున్నారా అని నాకేకాదు చాలమందికి అనిపిస్తున్నది ఏదో ఒక ప్రత్యేక పరిస్థితివచ్చినది కాబట్టి మార్పుచేయాలని ప్రభుత్వం ప్రతి విషయములో జోక్యము చేసుకొని అటానమీ పోగొట్టాలి అన్నట్లయితే బాగుండదు అటానమీ నామినేషన్ అన్నప్పుడు అటానమీ ఎట్లావుంటుంది ఎప్పుడైతే ఆ post nominated post అయినదో అప్పుడు అటానమీ ఎగిరిపోయింది. తీసివేసేటపుడు కూడ ఆటానమీ ఏ మాత్రం లేకుండాపోయింది. వైస్‌ఛాన్సలర్ ను ఇష్టము వచ్చినట్లుగా తీసి వేయడానికి అవకాశం వున్నపుడు ఆటానమీ ఏ మాత్రం వుంటుందో అర్థము కావడంలేదు. వైస్-ఛాన్సలర్ పోష్టు రూలింగ్ పార్టీకి అనుకూలముగానే జరుగుతుంది. సిండికేట్‌లో రూలింగ్ పార్టీకి సంబంధించిన వారు అధికసంఖ్యలో వున్నారు. అధిక సంఖ్యలో వుండకూడదా అని ప్రశ్నకాదు ప్రతిపక్షాలనుంచి ఇతరత్రా ఏదైన ఎలక్షను రీత్యాకాని వచ్చే పరిస్థితి లేకుండాపోతే సిండికేట్‌లో రూలింగ్ పార్టీవారు అత్యధిక సంఖ్యలోవున్నారు. దానిని గురించి ఆలోచించి సవరించాలని మనవి చేస్తున్నాను సెనేటులో కొందరు వున్నారనుకోండి. అసెంబ్లీ నుంచి అయితేనేమి ఇతరత్రా అయితేనేమి వున్నారు అక్కడ మెజారిటీ రూలింగ్ పార్టీదే. రూలింగ్ పార్టీయొక్క interference-influence అన్ని స్టేజెస్‌లో చూడండి, వైస్-చాన్సలర

నామినేషన్, సిండికేటులో ఎకడమిక్ కౌన్సిల్‌లో వారిష్టమువచ్చిన వారిని వేసుకొనే పరిస్థితి, సెనేటులో అన్ని దొంతరలలోకూడ రూలింగ్‌పార్టీ యొక్క జోక్యము వున్నపుడు ఇది రూలింగ్ పార్టీకి ఉద్దేశించబడిన బిల్లు అని ఎందుకు భావించకూడదో అర్థము కావడములేదు. రాజగోపాలనాయుడు గారన్నట్లు ఏదో motivation వున్నట్లుగా స్పష్టబడుతున్నది రాధాకృష్ణన్ కమీషన్, కొఠారికమీషన్ రిపోర్ట్సులోని ప్రొవిజన్సును ఎందుకు అనుకరించలేదో అర్థము కావడములేదు రాధాకృష్ణన్‌గారయితేనేమి, కొఠారీగారయితేనేమి, ఛాగ్లాగారయితేనేమి చాల enlightened అని మనకు తెలుసు. వారిచ్చిన suggestions ని కుంచిస్తున్నాము వారిచ్చిన రికమెండేషన్సును చాలా విలువైనదిగా భావించాలి. కాని వారిచ్చిన రికమెండేషన్స్‌ను ఇక్కడ నమోదు చేయకుండా జరిగిన విషయాలను దృష్టిలో పెట్టుకొని చేసినట్లుగా కన్పిస్తున్నది

(Sri P V Siviah in the Chair)

సెట్టింగ్ ఆఫ్ పేపర్స్‌లో జరుగుతున్న తతంగం అంతా చూస్తున్నాము ప్రతి సంవత్సరం లీకేజ్ ఆఫ్ పేపర్స్ జరుగుతున్నది పోయిన సంవత్సరం హైదరాబాదులో ఎగ్జామినేషన్‌కు రెండు నెలల పూర్వమే ముఖ్యమైనవారికి ఎగ్జామినేషన్ పేపర్స్ తెలిసాయని కౌన్సిల్‌లో మగ్దుంగారు తెలిపారు. ఎక్కడ లోటుపాట్లు జరుగుతున్నాయో అర్థం కావటంలేదు. వాటిని సరిచేయటానికి మార్గాలు వున్నాయో లేదో ఆలోచించటం లేదు. పోయిన సంవత్సరం ఒక ధనవంతుని కుమారునికి పరీక్షలకు రెండు నెలల ముందే పేపర్లు తెలుస్తే అతను అతని సన్నిహితులకు చెప్పటం వల్ల వారికే ఎక్కువ పర్సంటేజ్ ఆఫ్ మార్క్సు వచ్చాయి వారే క్లాస్ తెచ్చుకోగల్గారు. వారికే ఎం బి,బి.ఎస్. ఇంజనీరింగ్‌లలో సీటు రావటానికి అనుకూలంగా వుంటుంది కష్టపడి చదివిన విద్యార్థి అంత పర్సంటేజ్ ఆఫ్ మార్క్సు తెచ్చుకోలేడు ఎందుకంటే కేవలం కొన్ని ప్రశ్నలకు సంబంధించే స్పెషలైజ్ చేయకుండా అన్ని సబ్జెక్ట్సును, అన్ని ప్రశ్నలను దృష్టిలో పెట్టుకొని చదువుతాడు కనుక అతనికి అన్యాయం తప్పనిసరిగా జరుగుతుంది. అన్యాయం జరగటమే గాక పేపర్లు తెలిసినవారి కంటే లెస్ నెంబర్ ఆఫ్ మార్క్సు వస్తే ప్రొఫెషనల్ కాలేజెస్‌లో సీటు దొరకని పరిస్థితులు వుంటాయి. అటువంటి వాటిని అరికట్టటానికి ఏమి ఆలోచిస్తున్నారో తెలియదు. ఇక, ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్స్ వస్తున్నారు వారిని ఏ ప్రాతిపదిక మీద తీసుకురావాలనేది ఆలోచనలో లేదు ఇంటర్ యూనివర్సిటీస్ యాక్టు వుంది. ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్స్‌ను ఎపాయింట్ చేసేటప్పుడు ఆ యాక్టు ప్రకారం చేస్తే బాగుంటుంది, ఆయా హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్ పంపించిన పేర్లను ఆ వైస్ ఛాన్సలర్స్ పంపటం వల్ల దానిలో ఫేవరిటిజమ్‌కు అవకాశం వుంది. అసలు ఎడ్యుకేషన్ సిస్టమ్ ఎలా వుండాలనేది ఆలోచించటం జరగటంలేదు.

ఏవో కొన్ని ఎమెండ్‌మెంట్స్ తీసుకువస్తున్నాము. వైస్ ఛాన్సలర్స్‌ను నామినేట్ చేస్తున్నాము, సెనేట్‌లో ఎసెంబ్లీ మెంబర్స్ 6 గురు వుంటే 9 మందిని చేస్తున్నాము ఇన్‌కెపాసిటీ, ఇనెఫిషియెన్సీ కాని, ఇతర కారణాలవల్ల వైస్ ఛాన్సలర్‌ను తీసివేయటానికి మీరు అధికారం తీసుకొన్నారు. ఇటువంటి మార్పులతో ఓరియంటేషన్ ఆఫ్ థింకింగ్ ఎక్కడ వస్తుంది? ఎటానమి ఎక్కడ చేకూరుతుంది? అసలు డిఫెక్ట్ సిస్టమ్ ఆఫ్ కరికులం, డిఫెక్ట్ సిస్టమ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనేవి బుర్రలోకి రాకుండాపోయే అవకాశం వుంది. అటువంటి మార్పులు తీసుకురావటానికి ఇటువంటి బిల్లు దోహదకారిగా వుండదు అందుకు రీ ఓరియంటేషన్ రావాలి దానికి అనుకూలంగా చట్టంలో మార్పులు తీసుకు రావాలి. (కోరమ్ బెల్)

ఈ యూనివర్శిటీ యాక్ట్స్ అన్నీ బ్రిటిష్‌వారి టైమ్‌లో తయారుచేసినవి. వాటికి కొద్ది మార్పులు తీసుకువస్తున్నాము ఎడ్యుకేషన్ ఓరియంటేషన్ అనేది మన మనస్సులో వున్నప్పుడు వాటికి అనుగుణంగా వాటిని తయారు చేయటానికి ఆలోచించాలి అలా కాకుండా ఇప్పుడు తీసుకువచ్చిన ఎమెండ్‌మెంట్ నామకార్థంగా వున్నాయి యూనివర్శిటీస్ ఎటానమస్‌గా వుండాలంటే వైస్ ఛాన్సలర్ ఎలెక్టెడ్ పోస్ట్‌గా 5 సంవత్సరాలు వుండాలి సిండికేట్‌లో కేవలం రూలింగ్ పార్టీకే ప్రాతినిధ్యం వుంచకుండా ఇతరులకు కూడా ప్రాతినిధ్యం వుండేటట్లు చూడాలి ఇందులో ఫైనాన్స్ చాలా ముఖ్యమైన పాత్ర వహించి యున్నది. దానిని ఎవరు చూస్తారో తెలియదు అప్పు తీసుకొన్నా దానిని రీపే చేసే కెపాసిటీ కూడా వుండాలి When we borrow, the borrowing capacity itself is included in the capacity of paying back When we borrow we must be capable of repaying it, How is the Government thinking that it is repaying the amount when we borrow? Therefore, the financial stability of the university has to be thought over before any thing. Or else, the capacity or the soundness of the university will not be quite correct. దానిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు—ఒక ఫైనాన్స్ కమిటీ వేశారు దానిలో వున్నవారు నలుగురు 1 The Vice Chancellor, 2. The Secretary to the State Government in the Finance Department, 3. Two members chosen by the Syndicatefrom among the members. ఇది కూడా దృష్టిలో పెట్టుకొంటే గవర్నమెంటు పార్టీకి సంబంధించినవారే వున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు — వైస్ ఛాన్సలర్ కాంగ్రెసు మనిషా?

శ్రీ పి. సుబ్బయ్య — రూలింగ్ పార్టీకి అనుకూలంగా వున్న మనిషని చెబుతున్నాను, కాంగ్రెసని చెప్పటం లేదు తప్పకుండా ప్రొపోర్షనల్ రిప్రజెంటేషన్ వుండాలి. మనం ఇక్కడ పాస్ చేస్తున్నాము అనుకే మనకు కూడా అన్నీ తెలియాలి అందువల్ల ఎమ్. ఎల్. ఎ లు; ఎమ్. ఎల్. సి. లు; వీటి పరిస్థితి

ఎలా వుందని ఆలోచించటానికి ప్రొవిజన్ కల్పించాలని మనవి చేస్తున్నాను. ఈ బిల్లును చూసినప్పుడు ఆంధ్రా యూనివర్శిటీ ఎఫైర్స్‌ను దృష్టిలో పెట్టుకొని చేసిన వ్యవహారంగా వుంది అందుచేత ఇవన్నీ పునరాలోచించి దీనిని సవరించవలసిన అవసరం వుంది. ఇవి మూడు భాగాలుగా లేకుండా ఒకే చట్టంగా రూల్స్ అన్నీ వర్తించే విధంగా రూపొందించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కె లక్ష్మీనరసింహారావు (జగత్యాల్) — అధ్యక్షా, సభ ముందు మూడు యూనివర్శిటీలకు సంబంధించిన ఎమెండ్ మెంట్ బిల్స్ వున్నాయి. కొద్ది కాలం క్రితమే యూనివర్శిటీ యాక్ట్సుకు కొన్ని ఎమెండ్ మెంట్స్ తీసుకు వచ్చాము ఆ పిదప ఇప్పుడు ఈ ఫార్ రీచింగ్ ఎమెండ్ మెంట్స్‌ను ఎందుకు తీసుకురావలసివచ్చిందో, ముఖ్యంగా యూనివర్శిటీస్ ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి తెలియటం లేదు. మనము యిలా frequent amendments తీసుకరావడానికి కారణమేమంటే మనము చేసే నిర్ణయాలు సరిగా ఆలోచించకుండా చేయడమే- మనము ఏ ఆశతో ఏ ఫలితాలు వస్తాయని ఒక నిర్ణయము తీసుకుని Act చేసుకోవడము, కొద్ది కాలానికి ఆశించిన ఫలితము రానందున మార్పులు చేసుకోవలసి వస్తున్నదని యిది నిరూపిస్తున్నది. ఇలా frequent amendment వల్ల ప్రజలకు Rule of law లో వున్న విశ్వాసము నశించిపోతుందని నేను భావిస్తున్నాను. ఏదైన సిద్ధాంతాన్ని అంగీకరించినప్పుడు కొంత కాలము కొనసాగించి దాని ఫలితము ఏమి వస్తుందో చూడవలసి వుంటుంది కాని రెండు మూడు సంవత్సరాలకొకసారి చేసినప్పుడు - Andhra university affairs, Sri Venkateswara university affairs ముందుంచుకున్నప్పుడు యీ amendments చూచిస్తే - మనము కోరుకున్న మనిషిని అక్కడికి తీసుకరావడానికి యిది చేయవలసి వస్తుందేమోనన్న భావన కలుగుతుంది. Difference of opinion వుండడము సహజము దానివల్ల ఒకరిని తొలగించి వేరే విధంగా చేసినట్లయితే అది న్యాయంగా వుంటుందా, లేదా అనేది ఆలోచించుకోవాలి ఈ రోజులలో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని అందరు అంటున్నారు. దానికి కారణము యూనివర్శిటీలలో, విద్యాసంస్థలలో politics ప్రవేశించడమే అవి ఎక్కడికి ప్రవేశించిన ఆయా సంస్థలలో వుండే standards పడిపోతాయనేది వాస్తవము వాటిని కాపాడడానికి మనము చర్యలు తీసుకుంటున్నట్లు కనబడదు యీ రోజు అభిప్రాయ భేదాలున్నాయి. All India policy అనేది education కు ఎందుకు వుండాలని కొందరు ప్రశ్నిస్తున్నారు Education ఒక subject. All India policy వుండాలి అది అందరు adopt చేయాలి మనము All India Education Policy ను అమలులో పెట్టినప్పుడు standard బాగుండేది Democracy అని మనము మార్చుకోడానికి ప్రయత్నించామో standards పడిపోతూవచ్చాయి. అవకతవకలు వచ్చాయి. అందువల్ల All India policy

వుండేదానిలో తప్పులేదని భావిస్తున్నాను Universities autonomous Bodies అంటూ వచ్చాము ఈ Act చూసినప్పుడు గవర్నమెంటు interference లేకుండా గవర్నమెంటు control లేకుండా నడిపే అవకాశమున్నట్లు కనబడడము లేదు ఇప్పుడు ఏవైతే అమెండ్‌మెంట్సు మనముందు సూచించబడ్డాయో వాటిని చూసినప్పుడు conditions of service— ఆంధ్ర యూనివర్శిటీ బిల్లును దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నాను Provisions లో గాని clause లో గాని కొంత బేధము వుంది దానిలో clause 8 'A' add చేశారు దానిలో ఏమన్నారంటే condition of teachers and other employees గవర్నమెంటు వారు నిర్ణయిస్తామన్నారు వీటిని State గవర్నమెంటే నిర్ణయిస్తే యిక Universities చేయవలసిన పని ఏమిటో నాకు అర్ధము కావడము లేదు Universities autonomous bodies అన్నప్పుడు వారే యీ conditions prescribe చేస్తే బాగుంటుంది గాని prescribe చేస్తుందనేది సమంజసంగా కనబడడములేదు అదే రీతిగా clause 10 చాలా ముఖ్యమైనది అది Vice-chancellor appointment కు సంబంధించినది. దానిలో ఇదివరకటి పద్ధతిని మారుస్తున్నాము ఛాన్సలర్ మూడు సంవత్సరాలకొరకు అతనిని appoint చేస్తారని యిప్పుడు పెట్టారు కాని ఎవరిని appoint చేస్తారు? ఇంతవరకు కొంత చర్చ జరిగింది. ఎలక్షన్సు వుండాలి కాని ఎలక్షన్సువల్ల వచ్చే దుష్ఫలితాలు చూస్తున్నాము political bodies లో Non-political bodies లో అన్నిటిలో ఎలక్షన్సు వుండాలంటున్నారు కాని వాటివల్ల చెడు మాత్రమే వస్తుంది. ఫలితము అదే వస్తుంది ఎంత ఎలక్షన్సు జరిపినా వచ్చే మనిషిలో భేదము వుండదు. ఎలక్షన్సువల్ల విద్యాసంస్థలలో చెడు తనము ప్రవేశిస్తుంది. వాటిలో ఎలక్షన్సు ప్రవేశించకుంటే దేశము బాగుపడుతుందనుకుంటున్నాను ఛాన్సలర్ కు అధికారము యిచ్చినప్పుడు eminent educationist with administrative capacity వున్న ఆయనను అతని appointment కు కనీసము మూడు సంవత్సరముల పూర్వము వరకు ఏ political party లో membership లేని అతనిని Vice Chancellor గా చేయవచ్చునని పెడితే మంచిగా వుంటుంది. Appointment కు కనీసము మూడు సంవత్సరాల పూర్వము వరకు అతనికి ఏ political partyతో సంబంధము ఉండకూడదు. Educationist అయివుండాలి Administrative capacity వుండాలి. ఈ మూడు qualifications యీ Act లో పొందుపరిస్తే Vice-Chancellor యొక్క nomination ఏ దుష్ఫలితాలకు దారి తీయదనుకుంటాను

( Mr Deputy Speaker in the Chair )

పంచాయతీలనుండి పార్లమెంటువరకు దేనికయినా అయిదు సంవత్సరాల వ్యవధి కావాలంటున్నాము. Vice-Chancellor కాలవ్యవధి మూడు సంవత్సరాలు

పెట్టారు. ఆయన achieve చేయ దలచుకున్న results ను ఆశించిన ఫలితాలను సాధించడానికి మనము అయిదు సంవత్సరాల కాల వ్యవధిని మూడు సంవత్సరాలకు తగ్గించడములో ఏమి సబబు వుందో నాకు అర్థముకావడములేదు. అయిదు సంవత్సరాల కాలపరిమితి వుండాలని సూచిస్తున్నాను. ఆదే రీతిగా remove, అని వుంది. ఇంతవరకు criticism చేయబడునట్లు autonomy ఆనే దానిని పూర్తిగా తీసివేసి remove చేసే అధికారము తీసుకున్నప్పుడు ఆయన భయానికి లోనై independent గా తీసుకోవలసిన decision ను తీసుకో లేకుండా పోతాడా ? Constitution లోని Article 124 'A' ననుసరించి High Court Judges ను Supreme Court Judges ను remove చేయడానికి ఏ విధానమైతే అవలంభించబడుతుందో, వైస్ - ఛాన్సలర్ ను తీసివేయ వలసివచ్చినప్పుడు ఆ విధానము ప్రకారమే తీసివేయవలసి వుంటుందనీ యిందులో పొందుపరిస్తే వారికి గ్యారంటి వుంటుందని, autonomy వుంటుందనీ మనవి చేస్తున్నాను-అలాగే clause 11 in 20 professors of the univercity colleges అన్నారు దానిలో మళ్లీ 10 teachers of the affiliated colleges and ten other teachers appointed by rotation by Chancellor అన్నారు ఇక్కడ ఒక clause లో ఒక చోట proffessors అన్నారు. మరి దాని క్రింది teachers అనే confusion అవుతుంది. ఆ 20 proffessors కాకుండా 10 teachers వేరేనా ? అది అర్థము అవడము లేదు దానిలో ambiguity వుంది 20 proffessors of the university, 10 teachers of the affiliated colleges and 10 other teachers appointed by rotation by Chancellor అంటే వీరు వేర్వేరా ? 20 లో పదిమంది వీరు పదిమంది కారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— వేర్వేరే.

శ్రీ కె. లక్ష్మీనరసింహారావు :—దీనిలో legislators కు representations వుండాలనేది సహజమైన కోరిక. కాని legislators ను as legislators గా యూనివర్సిటీ bodies లో పెడితే ఎంత ఉపయోగముంటుందో ఆలోచించాలి మనము వాటిలో politics చేరకూడదనుకున్నప్పటికీ మనము Law ను చేసుకున్నా ఎవరు ప్రశ్నించేవారు లేరుగనుక ఇక్కడ కూడా legislators కు representation ఉండాలనీ పంచాయితీ, మొదలుకొని అన్నిచోట్ల వుండాలని కోరుకుంటున్నాము. Political bodies లో మనకు ప్రాతినిధ్యము వుండాలి, అక్కడ మాట్లాడే హక్కు వుండాలి. Municipal bodies లో Corporations లో, పంచాయితి సమితి లలో జిల్లా పరిషత్తులలో మనము వుండాలనేది బాగానేవుంది Non-political bodies లో కూడా యీ legislators, proportional representation మీద మమ్ములను తీసుకోవాలని pass చేసుకొంటే ఏమి బాగుంటుంది ? Universities లో politics చూడకుండా ఉండేట్లు చూడాలి. Proportional representation

మీద అక్కడికి వెళ్ళినప్పుడు యీ political parties, Groups అన్నీ అక్కడ reflect అవుతాయి అక్కడకు పోయిన తరువాత Legislators కు preference వుండాలనీ-మీకంటే మేము అధికమనీ అక్కడక్కడ పోట్లాడుకునేది చూస్తున్నాము-యీ చెడుతనము అక్కడకూడా వస్తే Educational atmosphere వుండకుండా పోతుందని నేను భయపడుతున్నాను.

అదేరీతిగా యీ M. Ps Members గా ఉండాలనే arguement ను నేను oppose చేస్తున్నాను Clause II లో 10% 10 persons nominated by the State Government of whom three shall be from the Scheduled Castes and one from the Scheduled Tribes and two from among teachers, all being ordinary residents of the University area దీనిలో Schedule Castes, Schedule Tribes అనేది కాకుండా University కి పోతున్నారు కాబట్టి qualification, graduation అయినా వుండాలని వుంటే బాగుంటుంది. Qualification లేక విశ్వవిద్యాలయ సెనేట్‌లో కూర్చుని చర్చల్లో పాల్గొనలేడు. మీద చెప్పిన analogy ప్రకారంగానే Clause 14 లో M. L. As ఆర్గురు Syndicate కు రావచ్చును As M. L As కాకుండా వేరే రూపంగా వారు రావచ్చును. Political parties అక్కడ represent కావాలి అలా అయితే అక్కడకూడా politics వుంటాయి కాబట్టి అలా వెళ్ళడం బాగాలేదని నేను మనవిచేస్తున్నాను. ఈ యూనివర్సిటీల Acts చేసినపుడు, amendments తెచ్చినపుడు politics రాకుండా యూనివర్సిటీ standards ఎలా అభివృద్ధి కావాలో చూడాలి Aligarah University ని చూచి అయినా మనం అలాంటి దుష్ఫలితాలు రాకుండా కాపాడుకోవాలి ఏదైనా ఒక నిర్ణయం మనం చేసినపుడు అవి కొన్ని సంవత్సరాలవరకు అజమాయిషీలో వుండే విధంగా నిర్ణయం చేయాలని మనవిచేస్తూ, కొద్ది సూచనల తోటి ముగిస్తున్నాను.

శ్రీ పి. వి శివయ్య (వినుకొండ) — ఇంతకు ముందు రాజమల్లుగారు చెప్పినట్లు ఒక విశ్వవిద్యాలయం పెట్టడం, దానికి చట్టం చేయడం, దానిని మంచికో చెడుకో మార్చాలనుకోవడం దానికి మళ్లీ ఒక సవరణ చేయడం. ఏది చేసినా అన్నింటికీ వర్తించేటట్లు వుండాలి మునిసిపాలిటీ లన్నింటికి ఒక చట్టము పెట్టారు. పంచాయితీ లన్నింటికి ఒకటే చట్టము. అలాగే యూనివర్శిటీ అన్నింటికి ఒకే చట్టం వుండాలి. విశ్వవిద్యాలయ చట్టములో ప్రధానంగా అక్కడ చేరేటటువంటి విద్యార్థులకు ఎలాంటి చదువు చెప్పాలో అనే విషయం ముఖ్యంగా వుండాలి అక్కడ Vice-Chancellor, Pro-Chancellor వుండాలి ఎవరు పెత్తనంచెయ్యాలి లేకపోతే academic council, statute regulation యిది ప్రధానం కాదు బోధించే institutes ఎలా వుండాలి, విద్యయొక్క కట్టుబాట్లు యెలా వుండాలో అనే ప్రసక్తి యీ చట్టంలో యెక్కడా లేదు. అదికాకుండా యిదేదో matter of fact గా చట్టములో

మార్పులు చేయడం అనేది అంతకంటే పెద్దగా వుపయోగపడదు ఇందాక సోదరులన్నట్లు ప్రతి సంవత్సరం కమీషన్ వేస్తున్నారు కమిటీలు వేస్తున్నారు. ఆ కమిటీలు సెకండరీ, హైయ్యర్ సెకండరీ, ప్రైమరీ, బేసిక్, యూనివర్శిటీ విద్య అందులో 3 సంవత్సరాల డిగ్రీ కోర్సు లేక 4 సంవత్సరాలవి తదితరములైనటువంటి వాటితోటి పడుగు పేకగా పూరికే క్రిందికి, మీదికి కలిపి వేస్తున్నారు గాని, విద్యయొక్క ప్రమాణం, దాని యొక్క క్వాలిటీ మారడం లేదు. క్వాలిటీ అనేది మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత, విద్యార్థుల్లో దేశంమీద అభిమానం, దేశానికి సేవచేయాలనే కాంక్ష, దానికి అవసరమైన లక్షణాలను యేర్పాటు చేయాలనే పద్ధతిలో విద్య వుండాలి. Rational type of education, దానికి అవసరమైన policy వుండాలి. S.S L.C వరకు హైస్కూలులో చదివి, పై చదువుకు యూనివర్శిటీకి విద్యార్థులు పోతారు. కాని S S L C విద్యకు, యూనివర్శిటీ విద్యకు ఏ విధమైన సంబంధం కనబడ లేదు. ఆ S S L C పుస్తకాలు advice చేసిన committee లోని experts యెవరో తెలియదు కాని ఇంగ్లీషు పుస్తకం యేదో వుంది తెలుగుపుస్తకం చూసినపుడు యీ విషయ నిర్ణయం ఎందుకు చేశారా అనిపిస్తుంది. పిల్లలకు 4వ తరగతి నుంచి గాని, high school stage లో 'బాలా వ్యాకరణం' అనేది ఒకటుందని గాని చిన్నయసూరి' అనే ఆయన వున్నాడని చెప్పినటువంటి వాడిని 4, 5 సంవత్సరములుగా నేను చూడలేదు. 'సూరి లలితోక్తి' అని చెప్పి చిన్నయ సూరి, బాలవ్యాకరణం మీద ఒక critical article గా తీసుకుని చెప్పారు. రెండు మాటలతో పూరికే సంధి నిత్యము అంటారు. 'ఉత్' అంటే, 'సంధి' అంటే నిత్యమంటే యేమిటో హైస్కూలు స్టేజిలో ఎవరికైనా తెలుసా? రామాయణం, సంస్కృత రామాయణం పిల్లలకు చెప్పరు. కల్లూరి చంద్రమౌళి గారు వ్రాసిన రామాయణానికి భాష్యం అందులో రాక్షస సంహారం అని introduce చేశారు లేకపోతే కుప్పుస్వామి అయ్యంగారిదో, విశ్వనాథ సత్యనారాయణ గారిదో మరచిపోయాను ఇప్పుడున్నటువంటి వాళ్లలో పెద్ద మొనగాడు యీాయన మనుచరిత్ర గురించి మాట్లాడండి అంటే, నేను వ్రాశాను చదువుకోండి అంటాడు. అందుకని పిల్లకాయల ఖర్మకాలి మనుచరిత్ర వరూధినని ఆయన వ్రాసిందాన్ని పెట్టారు మనుచరిత్ర ఎవరికైనా తెలుసా. ఆయన వ్రాసింది పెట్టారు. కాబట్టి ఈరకంగా ఆంధ్రప్రదేశ్‌లో text books తయారు చేస్తున్నారు. అంటే ఏమిటి. పుస్తకం చదువు introduction తోటి ప్రోలోగ్ ఎపిలోగు చదివి నాకంతా తెలుసు నేను పెద్ద పండితుడని అనుకొనే టటువంటి అలవాటు నాకు వుంది. పుస్తకం చదివే అలవాటు తప్పిపోయేసరికి పుస్తకం తీసి ప్రోగులో ముందు పేజీ చూసేందుకున్న యపిలోగు చివరి పేజీ చూసేందుకున్న పుస్తకంలో యిది వుందని మాటకు మాట కలిపి lecture లు కొట్టే అలవాటు నాబోటివాళ్ళకు చాలామందికి వుంది. ఆ రకమైన చదువు పిల్లకాయలకు నేర్పేపద్ధతిలో ఈ కార్యక్రమం జరుగుతున్నది. పైగా universityకి

పోయేవాళ్ళకు క్రమేణా IV form నుంచి అక్కడనుంచి University కి పోయే దానికి యేర్పాటు అయ్యేట్టుగాను degree పై degree మళ్ళీచదువు క్రమేణా పెరిగేటటువంటి పద్ధతిలోను P U C. లో, B A లో చెప్పేదానికి సంబంధం ఎంత వుందో లేదో చదివిందే మళ్ళీ చదువుతున్నాడో, క్రొత్తగా చదువుతున్నాడో యిది అంతా ఏమిటి? యిప్పటికన్నా మేము చదువుకొనేరోజుల్లో నయం మేము చదువుకునే రోజుల్లో V form దగ్గరనుంచి physics, chemistry, mathematics చెప్పేవాళ్ళు ఈ రకంగా S. S. L C లో practical గా ఉపయోగపడేటటువంటి చదువు చెప్పేవారు, commercial subjects కూడావుండేవి S S L C లో ఇప్పుడు S S L C లో commercial subjects లేవు ఈరకంగా University లకు, క్రింద చదువుకొనే చదువుకు ఏ విధమైన integration లేకుండా వుంది అలాంటప్పుడు university లో యిదికూడా కలిపి ఏమో చేయాలని చెప్పి చదివే విద్యను ఏ విధంగా మలవాలి అని చెప్పి ఎందుకు ఆలోచన చేయకూడదు, రెండవది ఈ instruction అంటే ఏమిటి, ఎట్లు చెప్పాలి, దేనిలో చెప్పాలి, యే భాషలో చెప్పాలి గత 20 ఏళ్ళుగా యివి తర్జుమాగా జరుగుతున్నవి. 20 ఏళ్ళు అయ్యింది మన తెలుగును administration లో పెట్టుకోలేకుండా వున్నాం, 40. 50, ఏళ్ళ చరిత్రగల ఆంధ్ర university లో ఏ భాషలో బోధన చేయాలనేది ఒక పెద్ద చర్చ. తెలుగు పుస్తకాలు పెట్టేటప్పుడు గ్రంథకాలో పెట్టాలా లేక వ్యవహారిక భాషలో పెట్టాలా అనేది కూడా ఒక పెద్ద చర్చ జరుగుతున్నది. వ్యవహారం చేసే భాషలో బోలెడంత మార్పువస్తే, వ్రాసేటటువంటి కొన్ని పుస్తకాల్లోగాని news papers యావత్తుకూడాను మామూలు భాషలో అవి వ్రాయబడి అనేక విధాలుగా భాషాభివృద్ధి అవుతోంది. University చదువు పద్ధతిలో మాత్రం ఎక్కడా తెలుగు పనికిరాదు అనేటటువంటి ధోరణిలో వుంది. University Academic Council లో university purpose committee లోనో ఒక చోట ఒక clause వుంది అందులో తెలుగు, ఉరుదు, హిందీ భాషల్లో యివి promote చేసేదానికి ప్రయత్నం చేస్తుంది అని Andhra University area లో ఆంధ్ర ప్రదేశ్ area లో వున్నటువంటి అన్నింటిలో కూడాను ప్రాంతీయ భాష తెలుగులో బోధన చేయబడుతుంది అన్నమాటను ఎందుకు పెట్టకూడదు. ఎందుకంటే ఏదో ఒక విధంగా ఆ పేర్లు సవరణ చట్టంలో కూడా వచ్చినాయి కాబట్టి చెబుతున్నాను. Promote చేయడం ఒక function క్రింద చెప్పారు కదా. promote చేయడం అనేమాట బదులు యిదికూడా ఎందుకు పెట్టకూడదు కాబట్టి instruction up-to-date గా ఈ రోజు అవసరాలకు సరిపోయేటట్లు ఎలా దీన్ని import చేయాలో యిందుకోసం institution యొక్క పెట్టుబడి ఏవిధంగా వుండాలనేటటువంటి పద్ధతిలో మాత్రం చేయడం లేదు. అయితే మొత్తంమీద ఒకమాట మాత్రం యిందులో చెప్పారు. అది

ఏమిటి అంటే objects and reasons లో society చాలా fast గా move అవుతోందని చెప్పి fast moving times కు అనుకూలమైన మార్పులు University Act లో చేయాలని చెప్పి, enlightened public opinion కు అనుకూలంగా యిది అంతా మార్పు చేయాలని ఒకమాట చెప్పారు. న్యాయంగా మాట్లాడితే యీ fast moving times కు అవసరం అయినటువంటి enlightened public opinion కు అనుకూలమైన మార్పులు మాత్రం ఈ సవరణ చట్టంలో ఏమీలేవు. Enlightend public opinion ఈరోజున ఏమిటి. Over-whelming enlightened opinion మామూలు ప్రజాస్వామ్యం అందరియొక్క అభిలాష. 100 ఏళ్ళ చరిత్రగల కాంగ్రెసు తరఫునగాని మరో విధంగా గాని ప్రజలకు యిష్టం వచ్చినటువంటి హామీలు, వాగ్దానాలు, ఆశలు యివన్నీ ఏమిటి చదువులోను ఆర్థికవిషయాల్లోను, దేశంయొక్క అభివృద్ధి, పరిపాలనా విషయాల్లోను స్పష్టమైన ప్రజాస్వామికాన్ని నడిపిస్తున్నాం. ప్రజాస్వామికాన్ని ప్రవేశపెట్టాలనే గదా చెప్పింది అలాంటి ప్రజాస్వామికంఏమి యిందులో వుంది యిదివరకు వున్న కొంచెం కూడా తీసివేయడం జరుగుతున్నది. అందుకోసం యిప్పుడు Vice-Chancellor ను Chancellor గారు appoint చేస్తారు అని చెప్పారు. అసలు యిదివరకు ఏదో panel లోంచి ముగ్గురు, నలుగురు లేక అయిదుగురును Chancellor గారు appoint చేయడం అనే విషయమై చాలా పెద్ద రచ్చలోకి వచ్చింది. అలాంటిది Vice-Chancellor ను ఆయన ఎందుకు appoint చేస్తాడని చెప్పి ఎవరికీ ఏ విధంగా జోక్యం లేకుండా ఎందుకు చేశారు సరే దాన్ని వదలిపెట్టండి గవర్నరు అంటే Chancellor అంటే మంత్రివర్గం యొక్క సలహామీద నడువవలసిందే తప్ప గవర్నరుకు అస్థిత్వం ఏమివుందని చెప్పి అన్నారే ఆ constitutional position ఏమి అయినప్పటికి ఒక Chancellor గా వచ్చినటువంటి గవర్నరు appoint చేస్తాడనేమాట ఎందుకు పెట్టాల్సి వచ్చింది. కౌన్సిల్లో ఎక్కడో Law Minister గారు మాట్లాడుతూ పెద్దవాళ్ళ పేర్లు ఎత్తినట్టున్నాడు. అలాంటి పెద్దవాళ్ళు మనకులేరని పూర్వం కట్టమంచి రామలింగారెడ్డి, లేకపోతే రాధాకృష్ణగారు వుండేవారు అని చెప్పారు.

శ్రీ పి. వి. నరసింహారావు.—ఏమి అన్నాను నేను?

శ్రీ పి. వి. శివయ్య —అటువంటివారు లేరు కాబట్టి యిబ్బంది వస్తోందన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు:—అది అనలేదండి.

శ్రీ పి. వి. శివయ్య·—మొత్తంమీద వారుకాదేమో పేపర్లో కౌన్సిలు చర్చలు చదువుతూ అటువంటివారు లేరని అందువల్ల యిబ్బంది వస్తోందని చదివాను.

శ్రీ పి. వి. నరసింహారావు — నేను అన్నది ఏమిటంటే పద్ధతులు ఎట్లా వున్నా దానిమీద చర్చకన్నా ఆ మనిషి మంచివాడు కనుక వచ్చినట్లయితే ఏ పద్ధతిలో వచ్చినా మంచివాడై వుంటాడు. ఇప్పుడు గోవిందరాజులనాయుడు గారి విషయమే వచ్చింది. ఆయన ఒకసారి elect అయినారు ఒకసారి nominate అయినారు ఒకసారి panel ప్రకారం వచ్చారు కాబట్టి ఒక పద్ధతివల్ల వచ్చిన ఒక మనిషి అవుతాడు యింకో పద్ధతివల్ల వచ్చిన యింకోరకమైన మనిషి అవుతాడు అని మనం ఎట్లా అనుకొంటాం అందువల్ల ఆ వచ్చిన వారియొక్క caliber ఏమి అనేది ఆలోచించాలిగాని పద్ధతులను గురించి యింతగా చర్చించవలసిన అవసరంలేదనిచెప్పి మనవి చేశాను

శ్రీ పి వి. శివ్వయ్య — I am sorry, Sir నేను పేపర్లో చదివినటువంటిది నిజం. ఏమిటంటే University క్రొత్తగా వచ్చినటువంటి రోజుల్లోనుంచి దేశం మొత్తంమీద college education, higher education పెద్దగా విస్తరించిన రోజులుకావు. పెద్దగా college చదువులు చదువుకున్నవారు గానీ, high school చదువులు చదువుకున్నవారుగా, ఎక్కువమంది లేరు. తరువాత క్రొత్తగా University పెట్టినప్పుడు కట్టమంచి రామలింగారెడ్డిగారిని గాని, రాధాకృష్ణగారిని గాని తీసికొచ్చి పెట్టినప్పుడు అది ఒకవిధంగా ..బబు ఆ రోజుల్లో అటువంటి మనుష్యులను నేరుగా appoint చేయడంలోకూడా యిది ఏమీలేదు. ఒకరకమైన pioneers గా పనిచేశారు వాళ్లు వీళ్ళు వుండడంవల్ల University కి ఉపయోగంగానే వుంటుంది నిజమే అటువంటి మనుష్యులు ఈ రోజునలేరు. నెహ్రూగారు పోయినారు. మరి ఏమి చేయాలి అనేది పెద్ద సమస్య అయికూర్చుంది అందరికీ. నెహ్రూగారి తరువాత వారసుడు ఎవరు అనే విషయమై పెద్ద చర్చ జరిగింది. నెహ్రూను పుట్టించినదానికి కారకులు ఎవరు? నెహ్రూను పుట్టించినతల్లి ఎవరు? ప్రజలు. అందువల్ల ఎప్పుడయితే నెహ్రూలాంటి పెద్ద టవరింగు పర్సనాలిటీ లేకపోయినాడో సహజంగా ప్రజలయొక్క కలెక్టివ్ పర్సనాలిటీ, ప్రజల ఎలక్టివ్ బాడీస్ యొక్క కలెక్టివ్ పర్సనాలిటీ అనేది ఉంటుంది ఈ కలెక్టివ్ పర్సనాలిటీ అనేది ఎలక్షన్ ద్వారా వచ్చేది కాని మరొకటికాదు ఎలక్టెడ్ పర్సన్‌కు ప్రజల ఎలక్టొరల్ కాలేజీలో వుండేటటువంటి లోపాలన్నీ వుంటాయి వాళ్లలో వుండే బలం, మంచి అంతా వుంటుంది. వాళ్ళ బలహీనతకూడా వుంటుంది. ఏమైనా అది కలెక్టివ్ పర్సనాలిటీ, కాబట్టి ఈ విధంగా డెమొక్రటిక్ ప్రిన్సిపుల్సు ప్రకారం యూనివర్శిటీకి ప్రస్తుతం అలాంటి పెద్ద స్టాల్‌వర్ట్సు లేరని మనం అనుకున్నప్పుడు - you can supply to the Universities a collective personality which can guide the University as a collective body in a democratic way. That is possible only by means of creating elected institutions.

సరే elected institution ఏవో ఏర్పాటు చేశాం అన్నారు. సెనేట్ సైజు ఏదో ఒక మాదిరిగా నూరు, నూట యిరవై వున్నారు. పెద్ద నంబరుకు సంబంధించిన సమస్య ఏమీలేదు. కాని సాంప్రదాయకంగా అందులో వుండే బలహీనతలన్నీ ఆ సెనేట్‌లో అలాగే వున్నాయి. ఏదో నలుగురు లెజిస్లేటర్సును అందులో ఎక్కువ చేసినందవల్ల కాని దానిలోని బలహీనతలనేమీ తీసివేయలేరువారు. గవర్నమెంటు వేపునుంచి influence చేయడానికి వీలయ్యే పర్సనల్సు అందరినీ యిందులో చొప్పిస్తున్నారు రెండోవైపునుంచి డబ్బు రూపంగా influence చేయడానికి అవసరమైన వాళ్ళందరినీ అందులో include చేస్తున్నారు. డోనర్ మెంబరుషిప్ మీరేమీ తీసివేయలేరు 5వేలో 10 వేలో యిచ్చాడనుకోండి, ఏడాదో రెండేళ్లో, మూడేళ్లో సెనేట్ మెంబరుగా వుంటాడు లేకపోతే ఒక లక్షరూపాయలు యిచ్చాడనుకోండి లైఫ్ మెంబరు సెనేట్‌లో. ఆలాగే డబ్బు వున్నవాళ్లు, లేకపోతే వాళ్లనామినేషన్ ప్రకారం పర్యంగా వాళ్ల వైపునుంచి సెనేట్‌లో మెంబర్సు ఇక యితర విధాలైన నామినేషన్లుకూడా యిందులో వుంటాయి, అసలు ఎందుకిది? డబ్బు యిచ్చి సెనేట్ మెంబరుషిప్ తీసుకోవలసిన అవసరం ఏమొచ్చింది? మీకు ఎందుకు ఏర్పాటుచేయాలి? న్యాయంగా అనవసరం. అందువల్ల elected membership లో దాదాపు సగం ఈ రకమైన నామినేటెడ్ — $\frac{1}{3}$ కు మించి మెంబరుషిప్ వుంటున్నది ఇది సెనేటు పనిచేసేదానికి ప్రతిబంధకమైన విధానం. యూనివర్సిటీ ఏ విధంగా function చేస్తోంది, చదువు ఎట్లావుంది అని విచారించేదానికి బదులు లాంఛనంగా కాన్వొకేషను జరిగేటప్పుడుగాని, యింకా యితర పెద్ద important personalities ఎవరైనా అటెండు అయినప్పుడుగాని లాంఛనంగా ప్రొసెషన్‌లోకి వెళ్లడానికి పనికి వచ్చేవాళ్ళు అవుతారుగాని మరొక విధంగా, నేరుగా interest తీసుకునే వాళ్లు తక్కువ నాకుకూడా కొంచెం యూనివర్సిటీ experience వుంది. సెనేట్ కంప్లీట్‌గా ఎలెక్టెడ్ బాడీగా వుండడమే మంచిది. ఇక రెండవది ఈ ఎలెక్షన్సు ఏర్పాటుచేసే విషయంలో లేజిస్లేచరుకు ఏదో మామూలు పద్ధతి లోనే వుంటుందనుకోండి Lecturers, Professors వీళ్ళంతా వున్నారు వీళ్ళందర్నికూడా ఏరియాలవారిగా వేశాం, లేకపోతే అంతాకలిపి ఒక ఎలక్టరల్ (electoral) కాలేజీక్రింద వాళ్ళందరి లిస్టువ్రాశాం, ఏదో ఇంతమంది lecturers నుంచి ఎన్నుకోబడతారనీ, 20 మంది యూనివర్సిటీ ప్రొఫెసర్సు, affiliated colleges నుంచి 20 మంది lecturers, 10 మంది టీచర్సు యింకా 10 మంది ఏదో యితర టీచర్సు అనీ యింకా ఏదో చెప్పారు వీళ్ళందరికీకూడా electoral colleges ఏర్పాటుచేసి ఉద్యోగాలుచేసే వాళ్ళకు ఒక electoral college ఏర్పాటు చేసి వాళ్ళలోనుండే సెనేటుకు ఎలెక్షన్లు ఎందుకు ఎర్పాటు చేయకూడదు? ఓ ప్రిన్సిపాలు అయినంతమాత్రంచేత సెనేట్లో మెంబరుగా వుండాలన్నంత అవసరం ఏమీలేదు. ఓ ప్రిన్సిపాలుకు, అక్కడ పనిచేసే సీనియరు Lecturer కూ, బాగా

పేరుపడ్డ lecturerకూ భేదం ఏమిటి? Senior lecturer ప్రిన్సిపాలు కాబోతాడు. తప్పనిసరిగా ఆ రకమైన administration ఆయనకు తెలియకపోదు. యూనివర్సిటీ ఎలా వుండాలో ఆయన తెలుసుకోకపోడు లెక్చరర్‌కూ, ప్రిన్సిపాలుకు తేడా పెట్టవలసిన అవసరం ఏమిటి? 20 మంది Principals by rotation యిందులో పెట్టాలని అన్నారు నామినేషనుకాదని చెప్పారనుకోండి ఏదో ఒక సీరియల్ ఆర్డర్, ఏదో ఒక పద్ధతిలో ఒక లిస్టు తయారుచేసి, ఈ సంవత్సరం 20 మంది, వచ్చేసంవత్సరము 20మంది క్యూలో నిలబెట్టి, తడవకు ఏదో 20 మందిని ఇందులో చేరుస్తారు ఆ పద్ధతి ఎందుకు చేయాలి? వీళ్లను electoral college పెట్టి professors అనీ, principals అనీ భేదం ఏమీలేకుండా వీళ్ళందరినీ elective posts గా 20 మందో, 25 మందో, 30 మందో అనుకున్నారు, ఆ ప్రకారంగా election పద్ధతే న్యాయంగా మంచిది ఇప్పుడు అక్కడ బోలెడు సమస్యలు. చదువుచెప్పే పంతుళ్ళదొక సమస్య, చదువు చెప్పించుకునే పిల్లకాయల దొక సమస్య, పంతుళ్ళనూ, పిల్లకాయలనూ, ఈ సమస్యలను అక్కడ tackle చేసే టప్పుడు Head of the institution అనేవాడు అక్కడ ఒక vested interest తో పనిచేయడం తప్పదు. వాళ్ళంతా న్యాయం వినడంలేదు అనుకుంటారు. అందు వల్ల ఈ రకమైన పద్ధతిలో అసలు dispassionate గా వున్నటువంటి వ్యవహారాలను విచారించేబదులు ఒక తయారు vested interest work చేసే అవకాశంవుంది అందుచేత ఈ వున్న ఎలెక్టివ్ పోస్టులు చేయడం చాలా మంచిది. రెండవది, ఈ యూనివర్సిటీ బాడీల్లో సెకండరీ, హయ్యరు సెకండరీ స్కూల్సులో పనిచేసే టీచర్సుకు కూడా ప్రాతినిధ్యం- కనీసం IV form నుంచి teaching చేసే వాళ్లకు కూడా సెనేట్‌లో ప్రాతినిధ్యం యివ్వడం అవసరం అది S S L C కి, యూని వర్సిటీ ఎడ్యుకేషనుకు integrate చేసేదానికి ఉపయోగించే పద్ధతిలో వుంటుంది. అలాగే students కు University Bodies లో representation యివ్వడం చాలా అవసరం. ఎందుకంటే పూర్వం మాదిరి students కాదు. యిప్పుడు వాళ్లకు education గురించి కొన్ని ideas వున్నాయి. యిప్పుడున్న సమస్యలు అన్నీ యూనివర్సిటీలలో వచ్చే సమస్యలన్నీ వాళ్ళవి, మాస్టర్లకు జీతం ఏమి యివ్వాలి? వాళ్ళచేత ఏమి చదువుచెప్పించాలి అనేవి తప్ప మరొకటి ఏమీ లేదు. అలాంటప్పుడు వాళ్ళకు managing body లో ఒకటి రెండు సీట్లు-నూరు, నూట యిరవై మంది వున్నచోట ఒకటి రెండు representations యిస్తే తప్పేమిటి? వాళ్లయినా పొరపాటు కోర్కెలు ఏమీ కోరడంలేదు ఆ మధ్య, last year ఏమో, students' strike జరిగితే బ్రహ్మానందరెడ్డిగారు వాళ్ళ గురించి చెబుతూ వాళ్ల కోర్కెలు చాలా న్యాయమైనవి, సమంజసంగానే వున్నాయి అని public statement ఏదో యిచ్చినట్టున్నారు. I do not exactly remember the occasion on which it is given, it is in connection with the students' demonstration and strike.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ —కావలసివుంటే రేపు యింకొక 5 నిమిషాలు మాట్లాడండి.

## ANNOUNCEMENT

re Decisions on the Business Advisory Committee

*Mr. Deputy Speaker.*— "I have to announce to the House the following decisions of the Business Advisory Committee Meeting held today (9th August, 1965)regarding the Business to be transacted for the present meeting .—

| | | |
|---|---|---|
| 10-8-1965 | 1 The Osmania University (Amendment) Bill, 1965<br>2 The Andhra University (Amendment) Bill, 1965 | To be referred to a Joint Select Committee. |
| | 3. Sri Venkateswara University (Amendment) Bill, 1965.<br>4 The Andhra Pradesh (Andhra Area) Tenants and Ryots Protection (Amendment) Bill, 1965<br>5 The Andhra Pradesh Entertainment Tax (Amendment) Bill, 1965.<br>6. The Andhra Pradesh (Andhra Area) Prohibition (Amendment) Bill, 1965 | |
| | 7. The Andhra Pradesh Irrigation Construction and Maintenanace of Water Courses (Amendment) Bill, 1965 | To be referred to Regional Committee. |
| 11-8-1965<br>12-8-1965 | The Andhra Pradesh Endowments Bill, 1965- | To be referred to a Joint Select Committee |
| 13-8-1965 | Non-official Day. | |
| 14-8-1965 | 1 The Andhra Pradesh Sugarcane Crop Land Revenue Assessment Bill, 1965.<br>2 The Indian Registration (Andhra Pradesh Amendment) Bill, 1965.<br>3 The Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 1965 | |

*Government Motions*

1 Amendment to the Schedule to the Andhra Pradesh General Sales Tax Act, 1957.

2. Amendments to the Cotton Transport Rules

3 Election of four Members to serve on the State Library Committee.

| | | |
|---|---|---|
| 15-8-1965 | Holiday | |
| 16-8-1965 | Other Bills - Business elt over | |
| 17-8-1965<br>18-8-1965 | 1 The Osmania University (Amendment) Bill, 1965<br>2 The Andhra University (Amendment) Bill 1965<br>3 Sri Venkateswara University (Amendment) Bill 1965 | As passed by the Council |

GOVERNMENT BILLS

| | |
|---|---|
| 19-8-1965<br>20-8-1965 | 1. The Andhra Pradesh Housing Board Bill, 1965 |
| | 2 The Indian Soldiers (Litigation) Extension to Proceedings under the Estates and Jagir Laws Bill, 1965 |
| | 3 The Andhra Pradesh Societies Registration Bill, 1963 |
| | 4. The Andhra Pradesh (Andhra Area) Electricity Supply undertakings (Acquisition Extension Amendment) Bill, 1964 |
| | 5 The Andhra Pradesh Endowments and Escheats Regulation (Amendment) Bill, 1963 |
| | 6 The Andhra Pradesh Criminal Law (Amendment) Bill, 1963 |
| | 7. The Andhra Pradesh Objectionable Performanaes (Amendment) Bill, 1964 |
| | 8 The Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 1963 |
| | 9. The Andhra Pradesh (Andhra Area) Places of Public —Resort (Extension Amendment) Bill, 1964(to be Referred to regional committee |
| 21-8-1965 | Non-Official Day |

The Committee decided also that the Assembly may sit on two evenings to consider the following .—

1. Issue relating to Legislature Vs. Judiciary (Motion under Rule 95)

2. Drought conditions in Rayalaseema).

The House adjourned till 8-30 am. on Tuesday, the 10th August 1965.

(The House then adjourned till Half Past Eight of the clock on Tuesday, the 10th August 1965)